RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

LGTV

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి

www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,272 | పేజీలు -12 | మంగళవారం - 27 - అక్టోబర్ - 2026 | వెల రూ.2/-

## అవి ఏకగ్రీవాలు కాదు.. కూటమి పార్టీలు చేసిన బలాత్కారాలు: షర్మిల



### స్థానిక సంస్థల ఏకగ్రీవాలపై షర్మిల ఫైర్

### కూటమి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని విమర్శ

### ఈసీ, పోలీసు వ్యవస్థలను కూటమి నిర్వీర్యం చేసిందని వ్యాఖ్య

### ఏకగ్రీవ ఫలితాలను నిలిపివేసి, విచారణ జరపాలని డిమాండ్

అమరావతి,: రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో నమోదైన ఏకగ్రీవాలపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇవి ప్రజల ఆమోదంతో జరిగిన ఏకగ్రీవాలు కావని, అధికార మదంతో కూటమి పార్టీలు చేసిన బలాత్కారాలని ఆమె ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ఆమె సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. అధికార కూటమి అరాచకాలకు ఈ ఏకగ్రీవాలు నిదర్శనమని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని తీవ్రంగా విమర్శించారు.

# తుమ్మిడిహెట్టిపై గుడ్‌న్యూస్..

## తెలంగాణ ప్రతిపాదనకు ఫడ్నవీస్ సానుకూలం!

- తుమ్మిడిహెట్టి ఎత్తు పెంపుపై ఫడ్నవీస్ సానుకూలం
- 152 మీటర్లకు పెంచాలని తెలంగాణ ప్రతిపాదన
- అధ్యయనానికి అధికారుల కమిటీ ప్రతిపాదన
- రెండు లక్షల ఎకరాలకు సాగునీరు లక్ష్యం
- ముంపుభూములకు పరిహారం చెల్లిస్తామని హామీ



ఢిల్లీ: తెలంగాణకు అత్యంత కీలకమైన తుమ్మిడిహెట్టి నీటిపారుదల ప్రాజెక్టుకు సంబంధించి ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ప్రతినిధి బృందం మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దేవేంద్ర ఫడ్నవీస్ గారితో సమావేశమయ్యారు. ముంబైలోని సహ్యాద్రి ప్రభుత్వ అతిథి గృహంలో జరిగిన ఈ భేటీలో నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, తెలంగాణ, మహారాష్ట్రల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణ - మహారాష్ట్ర సరిహద్దుల్లో ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంపై ఈ సమావేశంలో కీలకమైన చర్చలు జరిగాయి. బ్యారేజీ ఎత్తు పెంపు, నీటి లభ్యత, ముంపు ప్రభావం, ఇతర సాంకేతిక అంశాలపై సమగ్రంగా చర్చించారు. సమావేశం ప్రారంభంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ప్రజెంటేషన్ ద్వారా తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చరిత్ర, సంస్కృతి, గిరిజనుల జీవన పరిస్థితులు, ఆర్థిక వెనుకబాటుతనాన్ని మహారాష్ట్ర ప్రతినిధి బృందం దృష్టికి తీసుకెళ్లారు. సుసంపన్నమైన చరిత్ర, సాంస్కృతిక వారసత్వం ఉన్నప్పటికీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిలో వెనుకబడి పోయిందని తెలిపారు. గిరిజనులు, ఆదివాసీలకు అభివృద్ధి ఫలాలు అందలేదన్నారు. ఆర్థిక అవకాశాలు లేకపోవడం, వెనుకబాటుతనం కారణంగా గతంలో నక్సలిజం వంటి సమస్యలు తలెత్తిన పరిస్థితులను వివరించారు.



## హైదరాబాద్‌లో అమిత్ షా పాదయాత్ర.. కాంగ్రెస్ ర్యాలీకి మరుసటి రోజే బీజేపీ కౌంటర్!

హైదరాబాద్: తెలంగాణలో ఓట్ల తొలగింపు అంశంపై బీజేపీ, కాంగ్రెస్ మధ్య రాజకీయ పోరు మరింత వేడెక్కుతోంది. నవంబర్ 1న ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించనున్న 'ఓట్ చోరీ' వ్యతిరేక ర్యాలీకి మరుసటి రోజే హైదరాబాద్‌లో బీజేపీ పాదయాత్ర చేపట్టనుంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా నవంబర్ 2న ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. 'లోక్‌తంత్ర బచావో - అరాజకతా హటావో' (ప్రజాస్వామ్యాన్ని కాపాడండి



## రాష్ట్రపతి, గవర్నర్‌లకు ఎంపీ గురుమూర్తి లేఖ

## ఎస్సై ప్రియాంకపై గుంటూరు ఎస్పీకి విడదల రజని ఫిర్యాదు



మహిళా ఎస్సై తనతో అనుచితంగా ప్రవర్తించి కిందకు తోసేశారని రజని ఆరోపణ

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని విమర్శ

ఎస్సైపై చర్యలు తీసుకోకపోతే కోర్టుకు వెళతామని హెచ్చరిక

## ప్రధానిపై ఖర్గే వ్యాఖ్యలు.. తీవ్రంగా స్పందించిన రాంచందర్ రావు

- ప్రధాని తండ్రిని ఉద్దేశించి ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు
- తీవ్రంగా ఖండించిన తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు
- అధికారానికి దూరమవడంతో కాంగ్రెస్‌లో అసహనం అని వ్యాఖ్య



హైదరాబాద్, : ప్రధాని మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంతటి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నేత ఇంత దిగజారుడు భాష మాట్లాడటం అత్యంత విచారకరమని అన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన



## ఇతర పార్టీల్లో చేరడం రాజకీయ ప్రక్రియలో భాగం : సుప్రీంకోర్టు

ఢిల్లీ : ఒక రాజకీయ నేత తన సొంత పార్టీని వదిలిపెట్టి, మరో పార్టీలో చేరడం అనేది రాజకీయ ప్రక్రియలో ఓ భాగమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. తమిళనాడు రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల తర్వాత అన్నాడీఎంకేకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి అధికార టీవీకేలో చేరారు. ఈ కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. వేరే పార్టీకి వెళ్లాలనుకున్న వారు రాజీనామా చేసే వెళ్తారని.. అది రాజకీయ ప్రక్రియలో భాగమని పేర్కొంది.

## చెస్ క్రీడాకారుడు గ్రాండ్‌మాస్టర్ లలిత్ బాబుకు వైఎస్ జగన్ అభినందనలు



తాడేపల్లి: చెస్ క్రీడాకారుడు, గ్రాండ్‌మాస్టర్ ఎం.ఆర్. లలిత్ బాబుకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. జర్మనీ వేదికగా జరిగిన 43వ మున్‌స్టర్‌లాండ్ ఓపెన్--2026 చెస్ టోర్నమెంట్‌లో అద్భుత విజయం సాధించి, ఛాంపియన్‌గా నిలవడంపై హర్షం వ్యక్తం చేశారు. విజయవాడకు చెందిన లలిత్ బాబు తన అసాధారణ ప్రతిభ, పట్టుదలతో అంతర్జాతీయ వేదికపై మరోసారి సత్తా చాటారని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశ చెస్ క్రీడకు ఆయన గర్వకారణంగా నిలిచారని, వర్ధమాన యువ క్రీడాకారులకు లలిత్ ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భవిష్యత్తులోనూ లలిత్ బాబు మరిన్ని గొప్ప విజయాలు సాధించి, రాష్ట్రానికి, దేశానికి మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మనసారా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.



## రేవంత్ సర్కార్‌కు నీళ్లు తీసుకునే తెలివి లేదు..

హైదరాబాద్, : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై గులాబీ పార్టీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. తెలంగాణలో సాగునీటి నిర్వహణపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తప్పుపడుతూ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ప్రస్తుత ప్రభుత్వానికి నదుల నుంచి నీటిని ఒడిసిపట్టే కనీస పరిజ్ఞానం లేదని మండిపడ్డారు. ఎల్నినో ప్రభావం, తాగు, సాగునీటి ఎద్దడిపై ప్రభుత్వానికి ఎలాంటి పట్టింపు లేదని ధ్వజమెత్తారు.

# ఎక్కడా కూడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకూడదు..

## అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు

- 'అర్ణబ్' తుపాను ముప్పు నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశం
- బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక
- గంటకు 140 కిలోమీటర్ల వేగంతో గాలులు, ఏపీ తీరానికి రెడ్ అలర్ట్ జారీ
- తీరప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్లకు సూచన



అమరావతి,: బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్ణబ్' తుపాను ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో అప్రమత్తం చేశారు. తుపాను కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో తుపానును ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. తుపాను గమనాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, దాని తీవ్రతకు అనుగుణంగా ప్రజలను అప్రమత్తం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. "తుపాను ప్రభావంతో కురిసే వర్షాలు, వీచే గాలులు, సంభవించే వరద ప్రవాహాల తీవ్రతను ముందుగానే అంచనా వేయాలి. గతంలో వచ్చిన తుపానుల సమాచారాన్ని విశ్లేషించి రైతులకు, ప్రజలకు నిరంతరం హెచ్చరికలు జారీ చేయాలి. ఎలాంటి నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది" అని చంద్రబాబు అన్నారు. తీరప్రాంతాల్లోని ప్రజలను వెంటనే గుర్తించి, సమీపంలోని తుపాను షెల్టర్లకు తరలించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఆర్టీజీఎస్, విపత్తు నిర్వహణ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు వర్చువల్ విధానంలో హాజరై తమ జిల్లాల్లోని పరిస్థితులను, తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రికి వివరించారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం, 'అర్ణబ్' తుపాను అక్టోబర్ 26 అర్ధరాత్రికి తీవ్ర తుపానుగా, 27న అతి తీవ్ర తుపానుగా బలపడనుంది. అక్టోబర్ 28వ తేదీ ఉదయం బాపట్ల--విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్లు, గరిష్ఠంగా 140 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 27, 28 తేదీల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని, అందువల్ల ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా తీరప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ శాఖ ప్రకటించింది.

## రాహుల్ గాంధీకి కోర్టులో భారీ ఊరట.. అమిత్ షా కేసులో కీలక తీర్పు!

- ★ అమిత్ షాపై వ్యాఖ్యల కేసులో రాహుల్ నిర్దోషిగా తీర్పు
- ★ రాహుల్ వ్యాఖ్యలు పరువునష్టం కాదని కోర్టు స్పష్టీకరణ
- ★ 2018 కర్ణాటక ఎన్నికల ప్రచారంలో ఈ వ్యాఖ్యలు
- ★ బీజేపీ నేత విజయ్ మిశ్రా ఫిర్యాదుతో విచారణ
- ★ 2023లో కోర్టుకు హాజరై బెయిల్ పొందిన రాహుల్



### రాహుల్ గాంధీకి బిగ్ రిలీఫ్..

ఢిల్లీ: లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి న్యాయస్థానంలో ఊరట లభించింది. బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై 2018లో చేసిన వ్యాఖ్యలకు సంబంధించి దాఖలైన క్రిమినల్ పరువు నష్టం కేసులో ఉత్తర ప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ ప్రత్యేక ఎంపీ/ఎమ్మెల్యే కోర్టు రాహుల్ గాంధీని నిర్దోషిగా ప్రకటించింది. రాహుల్ చేసిన వ్యాఖ్యలు పరువు నష్టం కలిగించే స్వభావం కలిగి లేవని కోర్టు పేర్కొంది.

## 'అర్ణబ్' తుపానుపై వదంతులు నమ్మొద్దు.. అప్రమత్తతో గండం నుంచి బయటపడదాం: అచ్చెన్నాయుడు



- బంగాళాఖాతంలో 'అర్ణబ్' తుపాను
- నేటికి అతి తీవ్ర తుపానుగా మారనున్న వైనం
- ఏపీ, దక్షిణ ఒడిశా తీరాలకు రెడ్ అలర్ట్ జారీ
- రైతులు, మత్స్యకారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచన
- అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలన్న మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి,: బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం నేడు తుపానుగా మారింది. ఈ తుపానుకు 'అర్ణబ్' అని నామకరణం చేశారు. 'అర్ణబ్' తుపాను ఏపీ దిశగా వస్తోందని వాతావరణ నివేదికలు చెబుతున్నాయి. ఈ క్రమంలో, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు,స్పందించారు. అనవసరమైన వదంతులను నమ్మవద్దని, కేవలం అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## 'అర్ణబ్' తీవ్రతను గుర్తించిన ఇస్రో శాటిలైట్..
# తీర ప్రాంతాల అప్రమత్తం

ఢిల్లీ: బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్ణబ్' తుపాను అత్యంత వేగంగా బలపడుతూ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తోంది. ఈ తుఫాను కదలికలను ఇస్రో శాటిలైట్లు స్పష్టంగా చిత్రీకరించాయి. తుపాను తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఆంధ్రప్రదేశ్, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ ఒడిశా తీర ప్రాంతాలకు రెడ్-లెవెల్ తుపాను హెచ్చరికను జారీ చేసింది. దీంతో తీర ప్రాంతాల్లో ఆందోళన మొదలైంది. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం, ఈ తుపాను సోమవారం (అక్టోబర్ 26) అర్ధరాత్రి నాటికి తీవ్ర తుపానుగా మారనుంది. అనంతరం మరింత బలపడి, అక్టోబర్ 27 నాటికి అతి తీవ్ర తుపానుగా పరిణామం చెందే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇస్రో పంపిన ఉపగ్రహ చిత్రాలలో దట్టమైన మేఘాలు, స్పష్టమైన కేంద్రకంతో ఈ తుపాను వ్యవస్థీకృతంగా బలపడుతున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ తుపాను తూర్పు-మధ్య, పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉంది. ఇది విశాఖపట్నానికి ఆగ్నేయంగా సుమారు 650 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. తొలుత పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి, ఆ తర్వాత వాయువ్య దిశగా తిరిగి ఏపీ తీరం వైపు ప్రయాణిస్తుందని తెలిపారు. అక్టోబర్ 28వ తేదీ ఉదయం సమయంలో ఈ తుపాను బాపట్ల, విశాఖపట్నం మధ్య, యానాం సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. తుపాను తీరం దాటే సమయంలో గాలి వేగం గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వరకు ఉండవచ్చని, కొన్ని సమయాల్లో గంటకు 140 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో తీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు అన్ని రకాల సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## రేవంత్ సర్కార్‌కు నీళ్లు తీసుకునే తెలివి లేదు..

మొదటి పేజి తరువాయి

ఎల్నినో ప్రభావం, తాగు, సాగునీటి ప్రభుత్వానికి ఎలాంటి పట్టింపు లేదని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టిసీమ ద్వారా ఎంతో చాకచక్యంగా నీటిని తరలించుకుపోతుంటే.. మన ప్రభుత్వం మాత్రం దేవాదుల నుంచి నీటిని ఎందుకు ఎత్తలేకపోయిందని నిలదీశారు.

కేసీఆర్‌కు పేరు వస్తుందనే మోటార్లు ఆన్ చేయలేదు

గత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా నీటిని తరలించడంలో ప్రస్తుత పాలకులు విఫలమయ్యారని హరీష్ రావు ఆరోపించారు. దేవాదుల ప్రాజెక్టును సక్రమంగా నడిపించి ఉంటే వరంగల్, కరీంనగర్ జిల్లాల రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తేది కాదని స్పష్టం చేశారు. కేవలం కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే దుర్బుద్ధితోనే కన్నెపల్లి మోటార్లను ఆన్ చేయలేదని ఆరోపించారు. కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యల కోసం, రాజకీయ లబ్ధి కోసమే గత మూడు సంవత్సరాలుగా నీళ్లు ఎత్తకుండా రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని విమర్శించారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును ఆనాడు కాంగ్రెస్ పార్టీనే సర్వనాశనం చేసిందని దుయ్యబట్టారు.

మహారాష్ట్ర ఒప్పందంపై ఎద్దేవా.. తుమ్మిడిహెట్టిపై సవాల్

అధికారంలోకి వచ్చిన 1054 రోజుల తర్వాత ప్రభుత్వం ఇప్పుడు మహారాష్ట్రతో చర్చలకు వెళ్లడాన్ని హరీష్ రావు ఎద్దేవా చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద తెలంగాణకు వాడుకునేందుకు నీళ్లు లేవని కేంద్ర వాటర్ కమిషన్ స్పష్టంగా చెప్పిందని గుర్తుచేశారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. అయితే, ఒక్క ఎకరాకు కూడా ఆయకట్టు లేని తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు కోసం ఏకంగా రూ.25 వేల కోట్లు ఖర్చు చేయడం దేనికని ప్రశ్నించారు. తుమ్మిడిహెట్టి నుంచి గ్రావిటీ ద్వారా నీటిని తరలించడం అసాధ్యమని, ఒకవేళ గ్రావిటీ ద్వారా నీళ్లు తెచ్చి చూపిస్తే తాను తన పదవికి రాజీనామా చేస్తానని హరీష్ రావు సవాల్ విసిరారు. గ్రావిటీ ద్వారా నీళ్లు ఎలా వస్తాయో నీటిపారుదల శాఖ మంత్రి నిరూపించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షం ఈ అంశంపై బహిరంగ చర్చకు సిద్ధపడి, నీళ్లు తెప్పించలేకపోతే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమా అంటూ ఆయన గట్టిగా సవాలు విసిరారు.

## ఇతర పార్టీల్లో చేరడం రాజకీయ ప్రక్రియలో భాగం : సుప్రీంకోర్టు



మొదటి పేజి తరువాయి

వేరే పార్టీకి వెళ్లాలనుకున్న వారు రాజీనామా చేసే వెళ్తారని.. అది రాజకీయ ప్రక్రియలో భాగమని పేర్కొంది. రాజీనామా, అనర్హత వేటు అనేవి వేర్వేరు రాజ్యాంగ ప్రక్రియలు అని.. వాటిపై పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నప్పటికీ రాజీనామాలను ఆమోదించే అధికారం స్పీకర్‌కు ఉంటుందని తెలిపింది. అనర్హత పిటిషన్ విచారణను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని స్పీకర్‌ను ఆదేశించింది. ఆరుగురు ఎమ్మెల్యేల రాజీనామాలు, పార్టీ మార్పుపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసింది. పార్టీ మారిన ఆరుగురు అన్నాడీఎంకే ఎమ్మెల్యేలను ఐదేళ్లపాటు అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ పార్టీ నేతలు ఇటీవల మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో, ఎన్నికల సంఘం, తమిళనాడు ప్రధాన ఎన్నికల అధికారికి ఒక ఆదేశం జారీ చేయాలని కోరారు. దీని ప్రకారం, స్వచ్ఛందంగా రాజీనామా చేసిన ఎమ్మెల్యే, ఆ రాజీనామా వల్ల ఏర్పడే ఉప ఎన్నికలో తిరిగి పోటీ చేయాలనుకుంటే.. దాని నిర్వహణకు అయ్యే ప్రభుత్వ వ్యయంతో సమానమైన మొత్తాన్ని ముందుగా డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. అయితే ఆ పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. ఎమ్మెల్యేల రాజీనామాలను ఆమోదించిన తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ నిర్ణయాన్ని సమర్థించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ.. పిటిషనర్ సుప్రీంను ఆశ్రయించారు.

## హైదరాబాద్‌లో అమిత్ షా పాదయాత్ర..
## కాంగ్రెస్ ర్యాలీకి మరుసటి రోజే బీజేపీ కౌంటర్!



మొదటి పేజి తరువాయి

'లోక్‌తంత్ర బచావో - అరాజకతా హటావో' (ప్రజాస్వామ్యాన్ని కాపాడండి - అరాచకాన్ని అడ్డుకోండి) నినాదంతో ఈ యాత్ర నిర్వహించనున్నట్లు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు వెల్లడించారు.ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని రామచందర్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలో, దేశంలో అశాంతి సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ఆరోపణలకు సమాధానంగా ప్రజల్లోకి వెళ్లాలని బీజేపీ నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారన్న ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రామచందర్‌రావు సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి స్వగ్రామం కొండారెడ్డిపల్లికి తనతో కలిసి రావాలని, అక్కడ ఓటర్ల జాబితా నుంచి ఎన్ని పేర్లు తొలగించారో పరిశీలిద్దామని అన్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించినట్లు ఆధారాలున్న కనీసం పది మంది ఓటర్ల వివరాలను చూపించాలని తెలంగాణ కాంగ్రెస్ మంత్రులను కోరారు. అర్హులైన ఓటర్లు తమ పేర్లను మళ్లీ చేర్చుకునేందుకు అవకాశం ఉందని చెప్పారు. ఎస్ఐఆర్‌లో 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించారన్న ప్రతిపక్ష వాదనలో వాస్తవాలను పరిశీలించాలని రామచందర్‌రావు అన్నారు. ఆ సంఖ్యలో మరణించినవారు, చిరునామా మారినవారు, అందుబాటులో లేనివారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు నమోదు చేసుకున్నవారు ఉన్నారని పేర్కొన్నారు. నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ 'ఓట్ చోరీ' ఆరోపణలపై భారీ ర్యాలీ నిర్వహించనుంది. ఓటర్ల జాబితాల సవరణపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండగా, బీజేపీ ఆ ఆరోపణలను ఖండిస్తోంది. ఈ నేపథ్యంలో రెండు పార్టీల కార్యక్రమాలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రామచందర్‌రావు తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు, నీటి కొరతను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ నేతలు ఢిల్లీ ర్యాలీకి వెళ్లడంపై కూడా విమర్శలు చేశారు. రాష్ట్రంలోని 600కు పైగా మండలాల్లో 300కుపైగా మండలాలు కరవు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని, హైదరాబాద్‌లో రోజుకు సుమారు 8,000 వాటర్ ట్యాంకర్లకు బుకింగ్‌లు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

## ప్రధానిపై ఖర్గే వ్యాఖ్యలు..
## తీవ్రంగా స్పందించిన రాంచందర్ రావు



మొదటి పేజి తరువాయి

హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన రాంచందర్ రావు... గత పన్నెండున్నర ఏళ్లుగా అధికారానికి దూరంగా ఉండటంతో కాంగ్రెస్ నేతల్లో తీవ్రమైన అసహనం కనిపిస్తోందని విమర్శించారు. ఆ నిరాశా నిస్పృహల నుంచే మోదీ తండ్రిని కూడా నిందిస్తూ ఖర్గే వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఖర్గే మాట్లాడిన సభలో వేదికపై ఉన్న నేతల కంటే కింద ఉన్న ప్రేక్షకులు చాలా తక్కువగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. బీహార్‌లోని పాట్నాలో నిన్న జరిగిన ఓ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే ప్రసంగిస్తుండగా... ఓ వ్యక్తి మోదీ ఓడిపోరంటూ నినాదాలు చేశారు. దీనికి స్పందించిన ఖర్గే.. 'మోదీ కా బాప్ భీ జాయేగా' (మోదీ అబ్బ కూడా దిగిపోవాల్సిందే) అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ నేతలు ఖర్గే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై పాట్నాలోని పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నేతలు ఫిర్యాదు కూడా చేశారు. దీంతో ఈ వివాదం మరింత ముదిరింది.

# తుమ్మిడిహెట్టిపై గుడ్‌న్యూస్.. తెలంగాణ ప్రతిపాదనకు ఫడ్నవీస్ సానుకూలం!

మొదటి పేజి తరువాయి



ఆర్థిక అవకాశాలు లేకపోవడం, వెనుకబాటుతనం కారణంగా గతంలో నక్సలిజం వంటి సమస్యలు తలెత్తిన పరిస్థితులను వివరించారు. ఆ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు 1975 అక్టోబర్ 6న అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, ఎస్ బీ చవాన్ గారి మధ్య కుదిరిన ఒప్పందం నుంచి.. వివిధ దశల్లో జరుగుతున్న ప్రయత్నాలను తెలిపారు. 5 దశాబ్దాలుగా అనేక ప్రతిపాదనలు, చర్చలు జరిగాయని గుర్తుచేశారు. అయినప్పటికీ ఆశించిన పురోగతి సాధించలేకపోయామన్నారు. 2016లో తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును 148 మీటర్లుగా నిర్ణయిస్తూ ఒప్పందం కుదిరిందని గుర్తుచేశారు. అయితే, ఈ ఎత్తుతో బ్యారేజీ నిర్మిస్తే తెలంగాణ ప్రాంత తాగు, సాగునీటి అవసరాలు పూర్తిస్థాయిలో తీరవని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు వివరించారు. ప్రస్తుత విద్యుత్ అవసరాలు, ఇంధన వ్యయం, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ప్రాజెక్టు నిర్వహణ వ్యయం కూడా ముఖ్యమైన అంశమన్నారు. అందుకే గ్రావిటీ ద్వారా నీటిని తరలించే అవకాశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ పరిస్థితుల్లో తుమ్మిడిహెట్టి బ్యారేజీని 152 మీటర్ల ఎత్తుతో నిర్మించడమే అత్యంత ప్రయోజనకరమైన ప్రత్యామ్నాయమని వివరించారు. సాంకేతిక, నిర్వహణ, ఆర్థిక అంశాల పరంగా ఈ ప్రతిపాదనకు ఉన్న ప్రాధాన్యాన్ని మంత్రి తన ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బ్యారేజీ నిర్మాణంతో మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే వ్యవసాయ భూములకు పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి గారు స్పష్టం చేశారు. మహారాష్ట్రలో అమల్లో ఉన్న భూసేకరణ నిబంధనలు, ఆ రాష్ట్ర పరిహార విధానం ప్రకారం రైతులకు పరిహారం చెల్లిస్తామని తెలిపారు.

రెండు రాష్ట్రాలకు వారధి

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ, తెలంగాణ - మహారాష్ట్ర మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక సంబంధాలను గుర్తుచేశారు. పూర్వ హైదరాబాద్ సంస్థానంతో రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలకు ఉన్న చారిత్రక అనుబంధాన్ని ప్రస్తావించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధానంగా వెనుకబడిన అటవీ ప్రాంతమని తెలిపారు. అక్కడి గిరిజనులు, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను మహారాష్ట్ర సీఎం గారి దృష్టికి తీసుకెళ్లారు. కొమురం భీమ్ సాగించిన జల్, జంగిల్, జమీన్ పోరాటాన్ని గుర్తుచేశారు. ఆ పోరాట కాలం నుంచి ఆదిలాబాద్ ప్రాంత ప్రజలు సాగు, తాగునీటి సదుపాయాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. దశాబ్దాలుగా వారి ఆకాంక్షలు నెరవేరలేదని, ఆదిలాబాద్ గిరిజనులు, ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన అవసరం ఉందన్నారు. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు రెండు రాష్ట్రాలు కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని కోరారు. దేశ రక్షణ, జాతీయ వ్యూహాత్మక ప్రయోజనాల పరంగా ఆదిలాబాద్ ప్రాంతానికి ఉన్న ప్రాధాన్యతను రేవంత్ రెడ్డి గారు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత రక్షణ, పౌర విమానాశ్రయ సదుపాయం అందుబాటులోకి వస్తే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ఊతమిస్తుందని తెలిపారు. మహారాష్ట్రలోని సరిహద్దు ప్రాంతాలకూ ప్రయోజనం కలుగుతుందని వివరించారు. విమానాశ్రయంతో రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో రవాణా సదుపాయాలతో పాటు ఆర్థిక కార్యకలాపాలు, అభివృద్ధి అవకాశాలు మెరుగుపడుతాయన్నారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ కేవలం సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కాదన్నారు. రెండు రాష్ట్రాలను భౌతికంగా అనుసంధానించే వారధిగా కూడా నిలుస్తుందన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, గిరిజనుల సంక్షేమానికి రెండు రాష్ట్రాల సహకారం అవసరమన్నారు. పరస్పర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సహకరించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేశారు.

సానుకూలంగా స్పందించిన మహారాష్ట్ర సీఎం గారు

తెలంగాణ ప్రతిపాదనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించారు. తెలంగాణతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని గుర్తుచేశారు. సరిహద్దులోని ఆదిలాబాద్ ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. తన అమ్మమ్మ తెలుగు మాట్లాడతారని ఈ సందర్భంగా ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును పెంచాలన్న తెలంగాణ అభ్యర్థనను మరోసారి పరిశీలించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అయితే, తుది నిర్ణయానికి వచ్చే ముందు పలు అంశాలపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక, పర్యావరణ, పరిపాలనాపరమైన అంశాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. మహారాష్ట్రకు, తమ ప్రజలకు ఎలాంటి ప్రతికూల ప్రభావం లేకపోతే 148 మీటర్ల ఎత్తు ఒప్పందాన్ని పున: పరిశీలించేందుకు అభ్యంతరం లేదన్నారు. తెలంగాణ నీటి అవసరాలకు సహకరించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఫడ్నవీస్ స్పష్టం చేశారు. జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. స్నేహభావం, సోదరభావంతో మంచి పొరుగు రాష్ట్రాలుగా ముందుకు వెళ్లాలని అభిప్రాయపడ్డారు. గతంలో ఇతర రాష్ట్రాలతో మహారాష్ట్ర పలు అంతర్రాష్ట్ర సమస్యలను పరిష్కరించుకుందని గుర్తుచేశారు. పరస్పర చర్చలు, సహకారంతో ఆయా సమస్యలకు పరిష్కారం కనుగొన్నామని వివరించారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు విషయంలో కేంద్ర జల సంఘం (జకౌజ) తన పరిధిలో అవసరమైన అధ్యయనాలు చేపడుతుందని తెలిపారు. సాంకేతిక పరిశీలనలు కొనసాగిస్తుందన్నారు. ఈలోపు రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శుల నేతృత్వంలో అధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని ఫడ్నవీస్ గారు ప్రతిపాదించారు. బ్యారేజీ ఎత్తు, నీటి లభ్యతపై కమిటీ సమగ్రంగా అధ్యయనం చేయాలని సూచించారు. మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములు, ప్రభావిత ప్రాంతాలను పరిశీలించాలన్నారు. పరిహారం, ఇతర సాంకేతిక అంశాలను కూడా అధ్యయనం చేయాలని చెప్పారు. ముంపు ప్రభావం, ప్రభావిత భూముల విస్తీర్ణంపై రెండు రాష్ట్రాల అంచనాలను పరిశీలించాలని సూచించారు. ఇరు రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అవసరమైతే ప్రత్యామ్నాయాలను కూడా అధ్యయనం చేయాలన్నారు. రెండు రాష్ట్రాల అధికారులు, సాంకేతిక నిపుణులు సంప్రదింపులు జరపాలని సూచించారు. తదుపరి సమావేశాల నిర్వహణ, కాలపరిమితులను నిర్ణయించాలన్నారు. ప్రాజెక్టుపై ముందుకు వెళ్లేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఇరువురు ముఖ్యమంత్రులు పునరుద్ఘాటించారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. గిరిజనులు, ఆదివాసీలు, అభివృద్ధి అవకాశాలు అందని వర్గాల సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు.

# రాహుల్ గాంధీకి కోర్టులో భారీ ఊరట.. అమిత్ షా కేసులో కీలక తీర్పు!

మొదటి పేజి తరువాయి

రాహుల్ చేసిన వ్యాఖ్యలు పరువు నష్టం కలిగించే స్వభావం కలిగి లేవని కోర్టు పేర్కొంది. కాగా, తీర్పు వెలువడే సమయంలో రాహుల్ గాంధీ స్వయంగా కోర్టుకు హాజరయ్యారు. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో ఈ వివాదం తలెత్తింది. అప్పట్లో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న అమిత్ షాపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని ఆరోపిస్తూ స్థానిక బీజేపీ నేత విజయ్ మిశ్రా పరువు నష్టం ఫిర్యాదు చేశారు. 2018 ఆగస్టు 4న ఆయన ఈ ఫిర్యాదును దాఖలు చేశారు. బెంగళూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ అమిత్ షాను హత్య కేసులో నిందితుడిగా పేర్కొన్నారని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఈ వ్యాఖ్యల వల్ల అమిత్ షా ప్రతిష్ఠకు భంగం కలిగిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై భారత శిక్షాస్మృతిలోని సెక్షన్లు 499, 500 కింద క్రిమినల్ పరువు నష్టం కేసు నమోదైంది.

సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ కేసు ప్రస్తావన

రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ కేసుకు సంబంధించినవిగా వార్తా నివేదికలు పేర్కొన్నాయి. ఈ కేసులో అమిత్ షాను 2014లో ముంబైలోని ప్రత్యేక సీబీఐ కోర్టు



అభియోగాల నుంచి విముక్తి చేసింది. అయితే, 2018లో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు పరువు నష్టం కలిగించేవిగా ఉన్నాయని ఫిర్యాదుదారు వాదించారు. మరోవైపు, తన వ్యాఖ్యలను సందర్భం నుంచి వేరు చేసి చూపించారని రాహుల్ గాంధీ ఆరోపణలను ఖండించారు. ఈ నేపథ్యంలో ఇరుపక్షాల వాదనలు, సాక్ష్యాల ఆధారంగా కోర్టులో విచారణ కొనసాగింది.

ఐదేళ్లకు పైగా కొనసాగిన న్యాయపోరాటం

ఈ కేసులో విచారణకు హాజరు కావాలని కోర్టు 2023లో రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేసింది. అనంతరం ఆయన కోర్టుకు హాజరై బెయిల్ పొందారు. కేసు విచారణలో భాగంగా ఫిర్యాదుదారు రాహుల్ గాంధీ ప్రసంగానికి సంబంధించిన వాయిస్ రికార్డుతో ఆయన స్వర నమూనాను పోల్చాలని కోరారు. అయితే, ట్రయల్ కోర్టు ఆ అభ్యర్థనను తిరస్కరించింది. దీనిపై దాఖలైన విచారణ పిటిషన్‌ను సెషన్స్ కోర్టు కూడా కొట్టివేసింది. అనంతరం అలహాబాద్ హైకోర్టులోనూ ఈ నిర్ణయాలను సవాలు చేయగా, అక్కడ కూడా ఫిర్యాదుదారుకు అనుకూలంగా తీర్పు రాలేదు. ఇరుపక్షాల వాదనలు పూర్తయిన తర్వాత కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. తొలుత అక్టోబర్ 13న తీర్పు వెలువరించాలని నిర్ణయించినప్పటికీ, అనంతరం అక్టోబర్ 26కు వాయిదా వేసింది.

కోర్టుకు హాజరైన రాహుల్ గాంధీ..

తీర్పు వెలువడనున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ సోమవారం ఉదయం లక్నోకు చేరుకుని అక్కడి నుంచి సుల్తాన్‌పూర్‌కు వెళ్లారు. ఆయన రాక నేపథ్యంలో కోర్టు పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ శుభమ్ వర్మ తీర్పు వెలువరించారు. తాజా తీర్పుతో 2018లో నమోదైన ఈ క్రిమినల్ పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీపై విచారణ ముగిసింది. అమిత్ షాపై వ్యాఖ్యలకు సంబంధించిన ఈ కేసులో రాహుల్ గాంధీ నిర్దోషిగా విడుదల కావడం న్యాయపరమైన ఊరట లభించింది.

## రాష్ట్రపతి, గవర్నర్‌లకు ఎంపీ గురుమూర్తి లేఖ

ఢిల్లీ : ఏపీ రాష్ట్ర ఎన్నికల సంఘం వైఫల్యాలపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ అబ్దుల్ నజీర్‌లకు వైఎస్సార్‌సీపీ ఎంపీ గురుమూర్తి లేఖ రాశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అక్రమాలపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని లేఖలో పేర్కొన్నారు. ఏపీ స్థానిక ఎన్నికల్లో అక్రమలు, హింస, నామినేషన్ అడ్డగింతలపై లేఖ ద్వారా వివరించారు. 'అన్నమయ్య, కడప, చిత్తూరు, తిరుపతి తదితర జిల్లాల్లో ప్రతిపక్ష అభ్యర్థులపై దాడులు, బెదిరింపులకు దిగారు. పుంగనూరులో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిపై దాడి.. వాహనాలు ధ్వంసం, నిప్పంటించడం వంటివి జరిగాయి. 222 వార్డుల్లో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. కడపలో 66 వార్డులకు 11, మైదుకూరులో 32కు 4, రాజంపేటలో 32కు 7 నామినేషన్లు మాత్రమే పడ్డాయి. 1,345 మంది అభ్యర్థులు నామినేషన్ సమయంలో అడ్డంకులు ఎదుర్కొన్నారు. పోలీసుల పక్షపాతం, ఎన్నికల సంఘం వైఖరిపై నిష్పక్షపాత విచారణ చేపట్టాలి. కేంద్ర బలగాలు, విశ్రాంత న్యాయమూర్తి పర్యవేక్షణతో స్వేచ్ఛాయుత ఎన్నికలు జరిగాలి' అని ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తి చేశారు.

## ఎస్సై ప్రియాంకపై గుంటూరు ఎస్పీకి విడదల రజని ఫిర్యాదు



అమరావతి,: మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు విడదల రజని చిలకలూరిపేటలో జరిగిన పరిణామాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనతో అనుచితంగా ప్రవర్తించి, కిందకు తోసివేసిన ఎస్సై ప్రియాంకపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె గుంటూరు జిల్లా ఎస్పీ జగదీశ్‌కు అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఎస్ఐపై సరైన చర్యలు తీసుకోకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ఎస్పీని కలిసిన అనంతరం విడదల రజని మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధమైన పాలన జరగడం లేదని, కేవలం రెడ్ బుక్ రాజ్యాంగం మాత్రమే అమలవుతోందని ఆరోపించారు. పోలీసులు చట్టాన్ని కాపాడాల్సింది పోయి, అధికార పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారని విమర్శించారు. చిలకలూరిపేటలో తమ పార్టీ అభ్యర్థులను బెదిరింపులకు గురిచేస్తూ, కిడ్నాప్‌లు చేసి నామినేషన్లు ఉపసంహరించుకునేలా ఒత్తిడి చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఇలాంటి బెదిరింపులకు భయపడబోమని, ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలు సరికాదని అన్నారు.

## అవి ఏకగ్రీవాలు కాదు..
## కూటమి పార్టీలు చేసిన బలాత్కారాలు: షర్మిల



మొదటి పేజి తరువాయి

అధికార కూటమి అరాచకాలకు ఈ ఏకగ్రీవాలు నిదర్శనమని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని తీవ్రంగా విమర్శించారు. షర్మిల తన ప్రకటనలో, "రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను 'కూటమి కమిషన్'గా మార్చారు. నడిరోడ్డుపై రాజ్యాంగాన్ని ఖూనీ చేసి, పోలీసు వ్యవస్థను బానిసగా మార్చి, ప్రతిపక్ష అభ్యర్థుల పత్రాలు చించివేసి, వారిని భయభ్రాంతులకు గురిచేశారు. రక్తపాతంతో ప్రజాస్వామ్యాన్ని కాలరాసిన ఘనత కూటమి పార్టీలది" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 16 మున్సిపాలిటీలు, 639 వార్డులు, 4 జెడ్పీటీసీలు, 32 ఎంపీటీసీ స్థానాల్లో జరిగినవి ఏకగ్రీవాలు కాదని, కూటమి సృష్టించిన భయోత్పాతానికి నిదర్శనాలని ఆమె అన్నారు. ఇది ప్రభంజనం కాదని, కూటమి రాజకీయ నిస్తేజమని అభివర్ణించారు. గత వైసీపీ ప్రభుత్వంతో పోలుస్తూ షర్మిల, కూటమి ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. "ఆనాడు వైసీపీ చేసిందని నేడు మీరు చేస్తారా? వాళ్లు గడ్డి తిన్నారని, మీరు అదే తింటారా? కూటమి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం లేదా? బలవంతపు ఏకగ్రీవాల పేరుతో ఈ విచక్షణా రాహిత్యం ఎందుకు?" అని ఆమె ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ బలవంతపు ఏకగ్రీవాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన షర్మిల డిమాండ్ చేశారు. ఏకగ్రీవాల ఫలితాలను నిలిపివేసి, పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరారు. ఈ విషయంలో ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రజల హక్కులను కాపాడాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## 'అర్ణబ్' తుపానుపై వదంతులు నమ్మొద్దు..
## అప్రమత్తతో గండం నుంచి బయటపడదాం: అచ్చెన్నాయుడు

మొదటి పేజి తరువాయి



అనవసరమైన వదంతులను నమ్మవద్దని, కేవలం అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారత వాతావరణ శాఖ , విపత్తు నిర్వహణ శాఖ, జిల్లా యంత్రాంగం ఇచ్చే సూచనలను మాత్రమే పాటించాలని సోమవారం స్పష్టం చేశారు. ఈ విపత్కర సమయంలో ప్రజలందరూ సమన్వయంతో, ముందస్తు అప్రమత్తతతో వ్యవహరించి తుపాను గండం నుంచి సురక్షితంగా బయటపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు మంత్రి సోషల్ మీడియా ద్వారా ప్రజలకు సూచనలు జారీ చేశారు.

### తీరం దాటేది అప్పుడే.. రెడ్ అలర్ట్ జారీ

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం 'అర్ణబ్' తుపానుగా మారి వేగంగా బలపడుతోందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇది అక్టోబర్ 26, సోమవారం అర్ధరాత్రికి తీవ్ర తుపానుగా, మరుసటి రోజు అక్టోబర్ 27న అతి తీవ్ర తుపానుగా మారనుందని తెలిపారు. అక్టోబర్ 28, బుధవారం ఉదయం బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్లు, గరిష్ఠంగా 140 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు వీచే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 27, 28 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, ఈ కారణంగా ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా తీరప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు.

### ప్రాణరక్షణకే తొలి ప్రాధాన్యం

ఈ విపత్తు సమయంలో ప్రజల ప్రాణరక్షణకే తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తుందని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. తీర, లోతట్టు ప్రాంతాల ప్రజలు తక్షణమే అధికారులు సూచించిన సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని కోరారు. ప్రతి ఒక్కరూ అత్యవసర మందులు, తాగునీరు, ఆహార పొట్లాలు, టార్చ్‌లైట్లు, బ్యాటరీలు, ముఖ్యమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. బలహీనమైన భవనాలు, చెట్లు, విద్యుత్ స్తంభాలు, హోర్డింగులకు దూరంగా ఉండాలని, వర్షాలు, పిడుగుల సమయంలో బయటకు రావద్దని హెచ్చరించారు. మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని, ఇప్పటికే వెళ్లినవారు వెంటనే తీరానికి చేరుకోవాలని ఆదేశించారు.

### రైతన్నలకు ప్రత్యేక సూచనలు

రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. కోతకు సిద్ధంగా ఉన్న వరి, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ వంటి పంటలను వాతావరణం అనుకూలించగానే కోసి, సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ధాన్యం రాశులు, ఇతర ఉత్పత్తులను టార్పాలిన్లతో కప్పి భద్రపరచుకోవాలన్నారు. అరటి, బొప్పాయి వంటి ఉద్యాన పంటలకు ఊతంగా కర్రలు ఏర్పాటు చేసుకోవాలని, పొలాల్లో నీరు నిలిచిపోకుండా మురుగు కాలువలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. విత్తనాలు, ఎరువులు, యంత్ర పరికరాలను ఎత్తైన, సురక్షిత ప్రదేశాల్లో ఉంచాలన్నారు. అయితే, పంటలను కాపాడే ప్రయత్నంలో రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ తమ ప్రాణాలను పణంగా పెట్టవద్దని ఆయన గట్టిగా కోరారు. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖ అధికారుల సలహాలను పాటిస్తూ ఈ విపత్తును ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## కాటారం మాజీ సర్పంచ్ కొర్ర మనోహర్ నాయక్ మృతికి ఉపాధి హామీ కూలీల సంతాపం



**కాటారం, లోకల్ గైడ్, :** భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కొర్ర మనోహర్ నాయక్ ఇటీవల అకాల మరణం చెందడం పట్ల కాటారం గ్రామ ఉపాధి హామీ కూలీలు తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం ఉపాధి హామీ పనుల ప్రదేశంలో ఉపాధి కూలీలందరూ ఒకచోట చేరి ఆయన మృతికి సంతాపంగా ఒక నిమిషం పాటు మౌనం పాటించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా కొట్టే శ్రీహరి మాట్లాడుతూ.. మనోహర్ నాయక్ తన సర్పంచ్ పదవీ కాలంలో గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారన్నారు. ముఖ్యంగా పేద ప్రజల సంక్షేమం కోసం, గ్రామంలో మౌలిక వసతుల కల్పన కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఆయన అందరితో కలుపుగోలుగా, ఆప్యాయంగా ఉండేవారని, అందరికీ అందుబాటులో ఉండే నాయకుడని గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం గ్రామానికి, కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంతాప కార్యక్రమంలో కొట్టే శ్రీహరి, చీమల సత్యం, తోట కిట్టయ్య, పల్నాటి మల్లేష్, కొట్టే జనార్ధన్, ఆడవాళ్ళ రాజయ్య, దేవేందర్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ తో పాటు సుమారు 150 మంది ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు,

## అంతర్జాతీయ రెజ్లింగ్ పోటీల్లో విజేతగా అడేపు కార్తీక్

**65 కేజీల విభాగంలో ప్రతిభ చాటిన యువ రెజ్లర్..**
**గ్రామానికి గర్వకారణంగా నిలిచిన క్రీడాకారుడు**







**కుత్బుల్లాపూర్ అత్తాపూర్ 26 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** అంతర్జాతీయ రెజ్లింగ్ క్రీడల్లో అడేపు కార్తీక్ విజేతగా నిలిచి తన క్రీడా ప్రతిభను చాటుకున్నాడు. 65 కేజీల విభాగంలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించడంతో తన గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. కఠోర శ్రమ, పట్టుదల, నిరంతర సాధనతో అంతర్జాతీయ వేదికపై తన సత్తా చాటిన కార్తీక్‌ను గ్రామస్తులు,బంధువులు,స్నేహితులుఅభినందించారు.చిన్ననాటి నుంచి రెజ్లింగ్‌పై ఆసక్తి పెంచుకున్న కార్తీక్, క్రమశిక్షణతో సాధన చేస్తూ ఈ విజయాన్ని అందుకున్నాడు. కోచ్ అందించిన శిక్షణ, ప్రోత్సాహం, స్నేహితుల సహకారం తన విజయానికి తోడ్పడ్డాయని కార్తీక్ పేర్కొన్నాడు. అంతర్జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపాడు.కోచ్‌కు, స్నేహితులకు కృతజ్ఞతలు ఈ సందర్భంగా అడేపు కార్తీక్ మాట్లాడుతూ.. "నన్ను ఎంతో ప్రోత్సహించిన కోచ్ సారుకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రతి పరిస్థితిలోనూ నాకు అండగా నిలిచిన స్నేహితులందరికీ ధన్యవాదాలు. వారి ప్రోత్సాహం, సహకారం నా విజయానికి ఎంతో తోడ్పడ్డాయి" అని తెలిపాడు.కార్తీక్ సాధించిన విజయంతో గిర్నెపూర్ గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. గ్రామానికి చెందిన యువకుడు అంతర్జాతీయ రెజ్లింగ్ పోటీల్లో విజయం సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. బంధువులు, మిత్రులు కార్తీక్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించి దేశానికి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్తీక్ విజయంతో యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతుందని, పట్టుదలతో కృషి చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వైకుంఠం కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తదితరులు కార్తీక్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోక్సో చట్టం పై ప్రతి ఒక్కరికి అవగాహన

జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్




**పెద్దపెల్లి జిల్లా అక్టోబర్ 26 (లోకల్ గైడ్) :** పోక్సో చట్టం పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. సోమవారం పాన్ ఇండియా సురక్షిత్ బచపాన్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని జడ్పీ హైస్కూల్ (బాలికల) లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 26 నుండి 31 వరకు పోక్సో చట్టం పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. 18 సం.ల లోపు బాల బాలికలకు పోక్సో చట్టం వర్తిస్తుందని, చట్టంలో పొందుపరిచిన అంశాల ఆధారంగా బాల బాలికలకు రక్షణ ఉంటుందని తెలిపారు. సోషల్ మీడియా పట్ల అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల వలలో పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాలికలకు ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే మండల న్యాయ సేవాధికార సంస్థ సంప్రదించినట్లయితే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, న్యాయవాదులు ఆకారపు సరోత్తం రెడ్డి, బొయిని భూమయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, వేముల స్నేహ, స్కూల్ ప్రిన్సిపాల్ దివాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వెట్టి చాకిరీ నిర్మూలనకు ప్రత్యేక ప్రచార వాహనం జెండా ఊపి ప్రారంభించిన

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా:** సోమవారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాండెడ్ లేబర్ (వెట్టి చాకిరీ) నిర్మూలన అవగాహన ప్రత్యేక వాహనాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ దీపక్ తివారి జెండా ఊపి ప్రారంభించారు. వెట్టి చాకిరీ నిర్మూలనపై ప్రతిజ్ఞ ఈ సందర్భంగా వెట్టి చాకిరీ నిర్మూలనకు కృషి చేస్తామని, చట్టాల అమలులో నిష్పక్షపాతంగా వ్యవహరించి బాధితులకు న్యాయం అందేలా చర్యలు చేపడతామని కలెక్టర్ ప్రతిజ్ఞ చేశారు. వెట్టి చాకిరీ నిర్మూలన ద్వారా సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కల్పించేలా నిబద్ధతతో పనిచేస్తామని స్పష్టం చేశారు. బాధితులకు విముక్తి, పునరావాసమే లక్ష్యం అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో వెట్టి చాకిరీ వంటి అమానుష విధానాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. బాండెడ్ లేబర్‌కు గురైన బాధితులను గుర్తించి, వారికి విముక్తి కల్పించడంతో పాటు పునరావాసం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా తగిన సహాయం అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రచార వాహనం ద్వారా విస్తృత అవగాహన ఈ ప్రత్యేక వాహనం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో బాండెడ్ లేబర్ నిర్మూలనపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. వెట్టి చాకిరీకి సంబంధించిన సమస్యలు ఎదురైనప్పుడు బాధితులు, ప్రజలు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.వెట్టి చాకిరీ రహిత సమాజానికి పిలుపు బాండెడ్ లేబర్ నిర్మూలనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో ప్రజలు భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ మానవ హక్కులను గౌరవిస్తూ వెట్టి చాకిరీ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుటూరు, కార్మిక శాఖ అధికారి వాల్యా నాయక్, బీసీ, ఎస్సీ సంక్షేమ శాఖల అధికారులు మాధవ రెడ్డి, జయపాల్ రెడ్డి, హైదరాబాద్ నుండి వచ్చిన కళాకారులు,సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమద్రామాయణం మానవాళికి దిశానిర్దేశం: వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**- వికారాబాద్ కలెక్టరేట్‌లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు**
**- సమాజంలో నైతిక విలువలు, సత్యం, ధర్మం వర్ధిల్లడానికి మహర్షి వాల్మీకి అందించిన శ్రీమద్రామాయణం**
**వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**






**లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి :** వికారాబాద్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను అధికారికంగా, అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్‌తో కలిసి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనం చేసి భావపూర్వక నివాళు లర్పించారు. మానవీయ విలువల మార్గం -- రామాయణం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రసంగిస్తూ... భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు ఉత్కృష్ట నైతిక విలువలకు వాల్మీకి రామాయణం ప్రతీకగా నిలిచిందని అన్నారు. రామాయణంలోని ప్రతి ఘట్టం, పాత్ర సమాజానికి గొప్ప సందేశాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. ఆదికవి వాల్మీకి బోధనలు సమాజంలో సత్యం, ధర్మం, న్యాయం మరియు మానవీయ విలువలను నిలబెట్టడానికి ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని తెలిపారు. వాల్మీకి మహర్షి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, సమాజంలో సమానత్వం, సామాజిక సామరస్యం, సోదరభావాన్ని పెంపొందించేందుకు నిరంతరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పాల్గొన్న జిల్లా ఉన్నతాధికారులు మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుటూరు జెడ్పీ ఎఈఓ సుధీర్‌డిఆర్‌డిఓ శ్రీనివాస్ డిపిఓ జయసుధ బీసీ వెల్ఫేర్ అధికారి మాధవరెడ్డి జయపాల్ రెడ్డి వీరితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల సిబ్బంది హాజరై మహర్షి వాల్మీకికి నివాళు లర్పించారు.

## రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు నాణ్యత ప్రమాణాలతో దానాన్ని

కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** ఈ ఖరీఫ్ లో దాన్యం పండించిన రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ కోరారు. ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లాలని , డిమాండ్ ఉన్న పంటలు సాగు చేస్తే గిట్టుబాటు ధర పొందడమే కాకుండా, అధిక లాభాలను అర్జించవచ్చని అన్నారు. సోమవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాల బావిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2026 ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు .రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ లో గ్రేడ్ -ఏ ధాన్యానికి 2461 /- రూపాయలు,కామన్ వెరైటీకి 2441/- రూపాయలు మద్దతు ధర ప్రకటించిందని, సన్న ధాన్యం పండించిన రైతులకు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నదని ,రైతులు ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు తాలు,తరుగు, చెత్త,మట్టిపెళ్ళలు,దుమ్ము వంటివి లేకుండా, 17 శాతం లోపు తేమ తో నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు .ఈ ఖరీఫ్ లో జిల్లాలో సన్న ,దొడ్డు రకాలు కలిపి 6 లక్షల 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్ కు వచ్చేందుకు అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు.ఖరీఫ్ ధాన్యం సేకరణకు జిల్లాలో 399 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేశామని , సన్న ధాన్యం పండించిన రైతులు మద్దతు ధరతో పాటు, బోనస్ పొందేందుకు ప్రతి కొనుగోలు కేంద్రంలో వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించి రైతులు తెచ్చే సన్నధాన్యం వెరైటీలను విశ్లేషించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. మార్కెట్లో సన్న రకం ధాన్యానికి డిమాండ్ ఎక్కువగా ఉన్నందున సన్నాలు పండించిన రైతుల పొలాల వద్దనే మిల్లర్లు వెళ్లి కొనుగోలు చేస్తున్నారని, ఈ విసయం పై రైతులు ఆలోచించాలని, దొడ్డు ధాన్యానికి డిమాండ్ తక్కువగా ఉండడం, ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుండి డిమాండ్ తక్కువగా ఉండడం, సన్నాలకు ఎక్కువ డిమాండ్ ఉన్నందువల్ల వాటికి ధర ఎక్కువగా వస్తున్నదని తెలిపారు.రైతులు ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలు వైపు వెళ్లాలని , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల రైతులు సమిష్టి వ్యవసాయం చేసి వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలైన కూరగాయలు, ఉద్యాన పంటలు,ఆరుతడి పంటలు సాగు చేయాలని, డిమాండ్ ఉన్న పంటలు సాగు చేస్తే లాభాలు అధికంగా వస్తాయన్నారు. రైతులకు వీటన్నింటిపై అవగాహన కల్పించేందుకు ప్రతి మంగళ, శుక్రవారాలు రైతు వేదికలలో రైతు నేస్తం ద్వారా తెలియజేయడం జరుగుతుందని, ఈ సమావేశాలకు హాజరుకావాలని, సమిష్టి వ్యవసాయం చేసే రైతులకు, అలాగే ప్రత్యామ్నాయ పంటలు పండించే రైతులకు ప్రభుత్వం ద్వారా అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఎల్ నినో దృష్ట్యా ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని, వరిసాగుకు వెళ్లకుండా తక్కువ నీరు అవసరమయ్యే పంటలు పండించాలని అన్నారు.నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ఖరీఫ్ మాదిరిగానే ఈ ఖరీఫ్ లో రాష్ట్రప్రభుత్వం రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తుందని, ప్రభుత్వం సన్నధాన్యాలలో 7 వెరైటీలను సూచించిందని ,ఇందుకు బొనస్ గా 500/- రూపాయలు ఇస్తున్నదని,ఎల్ నినో ప్రభావం నీటిపై ఎక్కువగా ఉన్నందున రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు పండించాలని కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ నాగరత్నం రాజు, ఆదర్శ రైతు రామిరెడ్డి,ఇతర రైతులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్,

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు..

**పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .**





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి భారతీయ సంస్కృతి, సాహిత్య చరిత్రలో విశిష్టమైన స్థానం కలిగిన మహనీయుడని పేర్కొన్నారు.రామాయణ మహాకావ్యాన్ని రచించి ప్రపంచానికి ధర్మం, సత్యం, న్యాయం, మానవతా విలువలను చాటిచెప్పిన ఆదికవి వాల్మీకి అని కొనియాడారు. ఆయన రచించిన రామాయణం తరతరాలకు స్ఫూర్తినిస్తూ, సమాజానికి నైతిక విలువలను బోధిస్తోందని అన్నారు.మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, మనిషి తన జీవితంలో మంచి మార్పును స్వీకరించి ఉన్నతమైన లక్ష్యాలను సాధించవచ్చనే సందేశాన్ని ఆయన జీవితం అందిస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సత్యం, ధర్మం, క్రమశిక్షణ, నైతిక విలువలను పాటిస్తూ సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.మహర్షి వాల్మీకి ఆశయాలను, బోధనలను నేటి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,ఏ.ఓ శివ ప్రసాద్,ఏ. ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు,ఎస్బి సీఐ నాగరాజు, ఆర్.ఐలు సంతోష్, శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ హెచ్82 యూనియన్ ఇబ్రహీంపట్నం డివిజన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా ఎన్. నరేష్, కార్యదర్శిగా ఎం. ప్రవీణ్ ఎంపిక



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 26( లోకల్ గైడ్) :**తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ హెచ్82 యూనియన్ సరూర్‌నగర్-3 సర్కిల్ పరిధిలోని ఇబ్రహీంపట్నం డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో యూనియన్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొని నూతన బాధ్యులను ఎంపిక చేశారు....కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు మాట్లాడుతూ.. సంస్థాగతంగా యూనియన్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటూ పోరాడతామని స్పష్టం చేశారు. కార్మికుల న్యాయమైన హక్కుల సాధనలో యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.నూతన కార్యవర్గ సభ్యుల వివరాలు.అధ్యక్షుడు ఎన్. నరేష్ కార్యదర్శి ఎం. ప్రవీణ్ వర్కింగ్ ప్రెసిడెంట్: టి. కిరణ్ కుమార్ ఉపాధ్యక్షులు కె. రమేష్, ఎండి. జాకీర్ పాషా, పి. పాండు (జేఎల్ఎం) జాయింట్ సెక్రటరీ: ఎం. సుకన్య ఆర్గనైజింగ్ సెక్రటరీలు,వై. లింగయ్య, పి. రాము.కోశాధికారి డి. దేవేందర్, సోషల్ నెట్‌వర్కింగ్ సెక్రటరీ: జి. నాగరాజు,హెల్త్ సెక్రటరీ ఎన్. రాజు,పాల్గొన్న సర్కిల్ ఢ సంస్థాగత ముఖ్య నాయకులు.ఈ ఎన్నికల ప్రక్రియలో టీజీఎస్పీడీసీఎల్ వైస్ ప్రెసిడెంట్ ఎన్. పెద్దలు, సరూర్నగర్ సర్కిల్ ప్రెసిడెంట్ కే శివారెడ్డి,సరూర్‌నగర్ సర్కిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, వైస్ ప్రెసిడెంట్ పి. రాజు తదితరులు పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరించిన నూతన కార్యవర్గ సభ్యులకు యూనియన్ నాయకులు, తోటి విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## గోడకొండ్లను ఫ్యూచర్ సిటీ పరిధిలోకి చేర్చాలి

**- రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత**
**- గతంలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని ప్రజల విజ్ఞప్తి**





**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 26 ( లోకల్ గైడ్) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ' పరిధిలోకి నల్గొండ జిల్లా చింతపల్లి మండలానికి చెందిన గోడకొండ్ల (మాల్ టౌన్) గ్రామాన్ని చేర్చి అధికారిక మాస్టర్ ప్లాన్‌లో స్థానం కల్పించాలని గ్రామస్థులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు....ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ సందుపట్ల లక్ష్మణ్ సాగర్, మండల సాధన సమితి నాయకులు మాట్లాడుతూ.. హైదరాబాద్--సాగర్ హైవేపై రంగారెడ్డి జిల్లా సరిహద్దుకు అతి సమీపంలో, హైదరాబాద్‌కు కేవలం 50 కి.మీ. దూరంలో గోడకొండ్ల ఉందని పేర్కొన్నారు. చుట్టుపక్కల సుమారు 120 గ్రామాలకు వాణిజ్య కేంద్రంగా, పది వేలకు పైగా జనాభాతో మాల్ మార్కెట్ నిత్యం రద్దీగా ఉంటుందని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో భాగమైన మీర్జాగూడ, లేమూరు, మీర్‌ఖాన్‌పేట్, కందుకూరు గ్రామాలకు ఇది ఆనుకుని ఉన్నప్పటికీ, అధికారిక జీవోలో పేరు లేకపోవడంతో అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు... 2016 జిల్లాల పునర్విభజన సమయంలో తమ భౌగోళిక, ఆర్థిక పరిస్థితులను బట్టి రంగారెడ్డి జిల్లాలో కలపాలని కోరినా నల్గొండలోనే ఉంచడంతో తీవ్రంగా నష్టపోయామని గుర్తుచేశారు. ఇప్పుడు ఫ్యూచర్ సిటీ పరిధిని 56 నుంచి 71 గ్రామాలకు విస్తరించిన ప్రభుత్వం, భౌగోళికంగా సరిహద్దుగా ఉన్న గోడకొండ్లతో పాటు పరిసర ప్రాంతాలైన వెంకటేశ్వర నగర్, పోలేపల్లి, రాంనగర్, మదనాపురం గ్రామాలనూ ఇందులో చేర్చాలని డిమాండ్ చేశారు..ఈ విషయమై ఇప్పటికే గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేసిందని తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ, బంజరు భూములు ఫ్యూచర్ సిటీ ల్యాండ్ బ్యాంక్‌కు ఉపకరిస్తాయని, తద్వారా యువతకు ఉపాధి లభించి ప్రాంతీయఅసమానతలుతొలగిపోతాయని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి గోడకొండ్లను ఎఫ్‌సీడీఏ పరిధిలో చేర్చి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఇబ్రహీంపట్నంలో ఘనంగా కామ్రేడ్స్ పాషా, నరహరి 37వ వర్ధంతి



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 26 ( లోకల్ గైడ్ ) :** పేద ప్రజల హక్కులు, భూమి కోసం అసువులు బాసిన అమరులు మహబూబ్ పాషా, నరహరిల ఆశయాలను సాధించడమే వారికిచ్చే నిజమైన నివాళి అని సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామెల్ పిలుపునిచ్చారు. సోమవారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పాషా, నరహరిల 37వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సామెల్ మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లాలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచి, వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిన యోధులు పాషా, నరహరి అని కొనియాడారు. వారి ప్రజాదరణను ఓర్వలేకే ప్రత్యర్థులు వారిని కిరాతకంగా హతమార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. 37 ఏళ్లు గడిచినా ప్రజల గుండెల్లో వారి స్థానం పదిలంగా ఉందన్నారు. నాడు ఎర్రజెండా ఆధ్వర్యంలో పేదలకు దక్కిన భూములను నేడు ప్రభుత్వాలు పరిశ్రమల పేరుతో కార్పొరేట్లకు కట్టబెడుతున్నాయని మండిపడ్డారు. వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని, వెంటనే రంగారెడ్డి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్, మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, జగన్, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, నాయకులు ప్రకాష్ కారత్, ముసిలయ్య, స్వప్న, పురుషోత్తం, శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాటేదాన్ టిఎన్జీఓస్ కాలనీలో నిరుపయోగంగా జీహెచ్ఎంసి మోడల్ మార్కెట్.

**అపరిశుభ్రత, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన మోడల్ మార్కెట్.**

**మోడల్ మార్కెట్ ను అందుబాటులోకి తేవాలని జోనల్ కమిషనర్‌కు కామన్ ప్లాట్‌ఫామ్ వినతి.**





రాజేంద్రనగర్: మైలార్‌దేవ్‌పల్లి టి ఎన్ జీ ఓస్ కాలనీలో నిర్మించిన వాణిజ్య సముదాయం నిరుపయోగంగా ఉండటంతో పాటు, అక్కడ పారిశుధ్యం, భద్రతాపరమైన సమస్యలు నెలకొన్నాయని కామన్ ప్లాట్‌ఫామ్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సముదాయం పరిసరాల్లో ఖాళీ మద్యం సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడం, పిచ్చిమొక్కలు పెరగడం, నీరు నిల్వ ఉండటం వంటి పరిస్థితులు కనిపించాయని సంస్థ ప్రతినిధులు జోనల్ కమీషనర్ కు విన్నవించారు. దోమలు, ఇతర కీటకాల వ్యాప్తికి అవకాశం ఏర్పడి ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాత్రివేళల్లో భద్రతా పర్యవేక్షణ లేకపోవడం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరారు. సముదాయంలోని దుకాణాలు, కార్యాలయ గదులు మూసివేసి ఉండటంతో వాటిని ప్రజావసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని ప్రాంతాలు వ్యక్తిగత అవసరాలకు లేదా నిల్వ కోసం వినియోగిస్తున్నట్లు కనిపిస్తున్న నేపథ్యంలో, వాటి వినియోగానికి అధికారిక అనుమతులు ఉన్నాయా లేదా అన్న అంశంపై విచారణ జరపాలని కోరారు. అలాగే సముదాయ ప్రాంగణంలో పార్క్ చేస్తున్న వాహనాలకు అనుమతులు ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించాలని సూచించారు. ప్రజాధనంతో నిర్మించిన ఈ సముదాయానికి సంబంధించిన నిర్మాణ వ్యయం, మంజూరైన నిధులు, కాంట్రాక్టర్ వివరాలు, నిర్మాణం పూర్తయిన తేదీ, భవన అప్పగింత, నిర్వహణ బాధ్యతలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని సంస్థ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంబంధిత ఇంజినీరింగ్, పారిశుధ్య విభాగాల అధికారులు తక్షణమే క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి, పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, నిల్వ నీటిని నివారించడంతో పాటు భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. సముదాయం నిరుపయోగంగా ఉండటానికి గల కారణాలను గుర్తించి, బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కామన్ ప్లాట్‌ఫామ్ సామాజిక కార్యకర్త క్రాంతి వర్మ ఈ సమస్యలపై అధికారులు వెంటనే చర్యలపై లిఖితపూర్వక నివేదిక అందించాలని కోరారు. సమస్యలు పరిష్కారం కాకపోతే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## పట్టభద్రుల ఓటరు నమోదుకు కృషి చేద్దాం

**మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్26(లోకల్ గైడ్ న్యూస్) :** వడ్డేపల్లి : పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరూ భాగస్వాములై అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు అయ్యేలా కృషి చేద్దామని మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 60వ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీలో సోమవారం



రోజున పట్టభద్రులను కలిసి ఓటరు నమోదు కోసం అవసరమైన ఫారం-18ను అందజేశారు. అర్హులైన పట్టభద్రులందరూ ఫారం-18 ద్వారా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని ఆయన సూచించారు. పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన వారందరూ నమోదు చేసుకునేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు ఇప్పటికే సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల డివిజన్ ఇంచార్జ్ రఘు, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ బాధ్యులు జనార్ధన్, డివిజన్ సీనియర్ నాయకులు తోట నవీన్, విజయపాల్ కాలనీ బీఎల్ఏ విష్ణు, టీచర్స్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## భక్త మార్కండేయ పద్మ శాలీయ నిత్యన్న సత్రం ధర్మకర్తగా: బడుగు బాలరాజు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ అక్టోబర్ 26 (లోకల్ గైడ్ ): :** అయోధ్య లోని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలీయ నిత్యన్న సత్రం ధర్మకర్తగా చౌటుప్పల్ కి చెందిన బడుగు బాలరాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా హిందూ సనాతన, ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక వికాసానికి చేస్తున్న సేవలను గుర్తించి ధర్మకర్తగా నియమించిన అయోధ్యలోని అన్న సత్రం కమిటీ అధ్యక్షుడు బూరం శంకర్ ,కార్యదర్శి గజం గురునాథం, నిత్య అన్న సత్రాల మార్గదర్శకులు చిలువేరు కాశీనాధు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.

# సౌదీలో చిక్కుకున్న తెలుగు ఉమ్రా యాత్రికులను తక్షణమే స్వదేశానికి రప్పించాలి

**ముఖ్యమంత్రి, మైనారిటీ శాఖ మంత్రి,**

**కల్వకుర్తి ఎమ్మెల్యేకు మెకానిక్ బాబా విజ్ఞప్తి**

**ఆమనగల్లు, లోకల్ గైడ్ అక్టోబర్27:** సౌదీ అరేబియాలో చిక్కుకుపోయిన తెలుగు రాష్ట్రాల ఉమ్రా యాత్రికులను తక్షణమే సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కె ఎన్ ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజహరుద్దీన్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పందించి బాధితులను ఆదుకోవాలని కోరారు. వేలాది మంది యాత్రికులు అవస్థలు ఈ సందర్భంగా మెకానిక్ బాబా మాట్లాడుతూ.. విమానాల రద్దు, సాంకేతిక అంతరాయాలు, వాతావరణ పరిస్థితుల కారణంగా సుమారు నాలుగు వేల మంది భారతీయ ఉమ్రా యాత్రికులు జెడ్డా, మదీనా విమానాశ్రయాల పరిసరాల్లో చిక్కుకుపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. వీరిలో తెలంగాణకు చెందిన వారు అధికంగా ఉన్నారని, హైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, కల్వకుర్తి ప్రాంతాలకు చెందిన యాత్రికులు కూడా ఉన్నారని తెలిపారు. వీసా గడువు ముగుస్తుండటంతో ఆందోళనవిమానాల రాకపోకలు నిలిచిపోవడం, ప్రయాణాలు ఆలస్యం కావడంతో యాత్రికులు హోటళ్లలోనే ఉండిపోవాల్సి వస్తోందన్నారు. చేతిలో ఉన్న డబ్బులు ఖర్చవడంతో



హోటల్ అద్దెలు చెల్లించలేక, వీసా గడువు ముగుస్తుందనే ఆందోళనతో వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. స్వదేశంలో ఉన్న వారి కుటుంబ సభ్యులు కూడా ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాలి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజహరుద్దీన్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ అంశంపై తక్షణమే స్పందించాలని మెకానిక్ బాబా కోరారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బాధితుల సమస్యను ముఖ్యమంత్రి, మైనారిటీ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి యాత్రికులను ఆదుకునేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయం ద్వారా బాధితులకు తక్షణ సహాయం అందించాలని, కేంద్ర విదేశాంగ శాఖతో సమన్వయం చేసుకొని అవసరమైన ప్రత్యేక విమానాలను ఏర్పాటు చేసి యాత్రికులను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని కోరారు. అలాగే వీసా గడువు పొడిగించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, తెలంగాణ భవన్, హజ్ హౌస్‌లో ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసి బాధిత కుటుంబాలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. పవిత్ర ఉమ్రా యాత్రకు వెళ్లి విదేశాల్లో ఇబ్బందుల్లో చిక్కుకున్న మన సోదరులను ఆదుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి, బాధిత కుటుంబాలకు భరోసా కల్పిస్తుందని ఆశిస్తున్నట్లు మెకానిక్ బాబా పేర్కొన్నారు.

## సర్పంచ్ జరుపుల గోపాల్ నాయక్‌కు జాతీయ పురస్కారం

**ఉత్తమ సర్పంచ్ అవార్డుకు ఎంపికైన అయోధ్యపూర్ తాండ సర్పంచ్ గోపాల్ నాయక్.**

**నవంబర్ 15న న్యూఢిల్లీలోని కరాల్ బాగ్‌లో ప్రత్యేక సత్కార కార్యక్రమం.**



**ఫరూక్ నగర్, అక్టోబర్ 27, (లోకల్ గైడ్ ):** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం అయోధ్యపూర్ తాండ సర్పంచ్ జరుపుల గోపాల్ నాయక్ జాతీయ స్థాయిలో ఉత్తమ సర్పంచ్ పురస్కారానికి ఎంపికయ్యారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కమిటీ అందించే ఈ పురస్కారానికి ఆయన ఎంపిక కావడంతో అయోధ్యపూర్ తాండ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామాభివృద్ధి పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న గోపాల్ నాయక్‌కు ఈ గుర్తింపు లభించనుండటం గ్రామ ప్రజల్లో సంతోషాన్ని నింపింది. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కమిటీ నుంచి తనకు అధికారిక ఎంపిక పత్రం అందినట్లు జరుపుల గోపాల్ నాయక్ మీడియాకు వెల్లడించారు. అకాడమీ నిర్వహించనున్న 20వ జాతీయ మహాసభల సందర్భంగా నవంబర్ 15న న్యూఢిల్లీలోని కరాల్ బాగ్‌లో ఏర్పాటు చేయనున్న ప్రత్యేక సత్కార కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. దేశ రాజధానిలో జరిగే జాతీయ స్థాయి కార్యక్రమంలో అవార్డు అందుకోనుండటం తనకు ఎంతో ఆనందంగా ఉందని గోపాల్ నాయక్ పేర్కొన్నారు. ప్రజాప్రతినిధిగా పదవిని కేవలం హోదాగా కాకుండా బాధ్యతగా భావిస్తూ ప్రజల మధ్య ఉంటూ సేవ చేయడమే లక్ష్యంగా గోపాల్ నాయక్ ముందుకు సాగుతున్నారని ఆయన అభిమానులు పేర్కొంటున్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించడం, వారి సమస్యలను తెలుసుకోవడం, సాధ్యమైనంత మేరకు తన వంతు సహకారం అందించడం వంటి అంశాలకు ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ప్రజాసేవ అంటే కేవలం ప్రభుత్వ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకే పరిమితం కాకుండా, అవసరమైన సమయంలో ప్రజలకు అండగా నిలవడం, సామాజిక బాధ్యతతో వ్యవహరించడం కూడా ముఖ్యమని భావిస్తూ ఆయన పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని సన్నిహితులు చెబుతున్నారు. కొన్ని సామాజిక సేవా కార్యక్రమాలను సొంత ఖర్చులతో నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందడం ఆయన ప్రత్యేకతగా పేర్కొంటున్నారు.

గ్రామానికి ప్రాతినిధ్యం వహించే నాయకుడిగా ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ, వారి విశ్వాసాన్ని నిలబెట్టుకోవడానికి కృషి చేయడం స్థానిక నాయకత్వానికి ముఖ్యమైన అంశం. ఈ నేపథ్యంలో గోపాల్ నాయక్ జాతీయ పురస్కారానికి ఎంపిక కావడం గ్రామస్థాయి ప్రజాప్రతినిధుల సేవలకు లభించే గుర్తింపునకు ఉదాహరణగా నిలుస్తోందని ఆయన అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

బహుజన సాహిత్య అకాడమీ నిర్వహించే 20వ జాతీయ మహాసభల్లో భాగంగా నవంబర్ 15న న్యూఢిల్లీలోని కరాల్ బాగ్‌లో జరగనున్న కార్యక్రమంలో జరుపుల గోపాల్ నాయక్‌కు పురస్కారం అందజేయనున్నారు. అకాడమీ జాతీయ కమిటీ నుంచి అందిన ఎంపిక పత్రంలో ఈ వివరాలు పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

పురస్కార కార్యక్రమానికి సంబంధించి డెలిగేట్ ఫైల్, మెమొంటో, ప్రశంసాపత్రంతో పాటు వసతి సౌకర్యం కల్పించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించినట్లు సమాచారం. అకాడమీ రికార్డుల కోసం అంగీకార పత్రం, బయోడేటా, తాజా ఫోటో పంపించాలని సూచించినట్లు తెలిపారు.

ఒక గ్రామ సర్పంచ్‌గా ప్రారంభమైన తన ప్రజా ప్రస్థానానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించనుండటం తనకే కాకుండా అయోధ్యపూర్ తాండ గ్రామానికి కూడా గౌరవంగా భావిస్తున్నానని గోపాల్ నాయక్ పేర్కొన్నట్లు తెలిసింది.

జరుపుల గోపాల్ నాయక్ జాతీయ పురస్కారానికి ఎంపికైన విషయం తెలుసుకున్న పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, గ్రామ ప్రజలు ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు. గ్రామ ప్రజలు తనపై నమ్మకంతో సర్పంచ్‌గా ఎన్నుకోవడం ఎంతో విలువైన విషయమని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాభివృద్ధికి కృషి చేయడమే తన బాధ్యత అని ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు.

స్థానిక స్థాయిలో ప్రజల కోసం చేసే సేవా కార్యక్రమాలు విస్తృత గుర్తింపునకు దారితీయగలవని ఈ పురస్కార ఎంపిక తెలియజేస్తోందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం, సామాజిక బాధ్యత వంటి అంశాల్లో ప్రజాప్రతినిధులు చూపే చొరవ ఇతరులకు స్ఫూర్తినిస్తుందని పేర్కొంటున్నారు. ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుంటూ, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న గోపాల్ నాయక్‌కు ఈ గుర్తింపు మరింత బాధ్యతను పెంచుతుందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులోనూ గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ, అయోధ్యపూర్ తాండను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నారు. గ్రామస్థాయి ప్రజాప్రతినిధిగా సేవలందిస్తున్న జరుపుల గోపాల్ నాయక్ జాతీయ పురస్కారానికి ఎంపిక కావడం అయోధ్యపూర్ తాండకు గర్వకారణంగా నిలుస్తోంది. నవంబర్ 15న న్యూఢిల్లీలో జరిగే ప్రత్యేక సత్కార కార్యక్రమంలో ఆయన పురస్కారాన్ని అందుకోనుండటంతో గ్రామ ప్రజలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ గుర్తింపు గ్రామాభివృద్ధికి, ప్రజాసేవకు మరింత ప్రోత్సాహాన్ని అందించాలని వారు ఆకాంక్షిస్తున్నారు.

## రజకుల సంక్షేమ భవనం అంగరంగ వైభవంగా ప్రారంభించుకొని వాడుక లో కి తీసుకొచ్చేందుకు కృషి చేస్తా.

మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి.

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** నల్లగొండ రజక సంక్షేమ భవన నూతన కమిటీ ఆధ్వర్యంలో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ని వారి నివాసం లో కలవడం జరిగింది ఈ సందర్బంగా వారు నూతన కమిటీని సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్బంగా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మంత్రి వర్యులు నల్లగొండ శాసనసభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రజకులకు వారు కేటాయించిన ప్రభుత్వం స్థలం లో అందరూ కలిసి మంచి భవనాన్ని నిర్మాణం చేసుకోవడం సంతోషం భవనానికి ఇంకా అవసరం ఉన్నా నిధులు విషయం మంత్రి దృష్టికి తీసుకొనివెళ్తాను, వారి తో మాట్లాడి అతి తొందరగా మంత్రి , జిల్లా అధికారులు, రజక సంఘాల నాయకులు మరియు కులసభ్యుల అందరి సమక్షంలో భవన ప్రారంభం తేది ని నిర్ణయం చేసి అంగరంగ వైభవంగా ప్రారంభం చేసుకుని రజకుల అవసరం కోసం



వాడుకలోకి వచ్చేవిధంగా కృషి చేస్తానాని తెలుపరు. ఈ సందర్బంగా నూతన కమిటీ అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు, కమిటీ సభ్యులు మాట్లాడుతూ మంత్రి సహకారంతో త్వరలో ప్రారంభం చేయిస్తాఅని హామీ ఇచ్చిన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్ కి, గుమ్మల మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది, రజక భవనానికి ఆర్థికంగా సహకరించిన అందరి సమక్షంలో ఘనంగా ప్రారంభం చేస్తామని సహకరించిన అందరికి ధన్యవాదములు తెలుపుతూన్నము రజకులకు త్వరలో ప్రారంభం తేదిని ప్రకటించి తెలియచేస్తామని అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనేల సిద్ధంగా ఉండాలిఅని అన్నారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు చిలకరాజు చెన్నయ్య , గౌరావ అధ్యక్షులు చిక్కుల్ల రాములు కార్యనిర్వాహక అధ్యక్షులు సట్టు సత్తయ్య , రెడ్డిపల్లి సాగర్ , ఉపాధ్యక్షులు లకడాపురం వెంకన్న , ప్రధాన కార్యదర్శి చిలకరాజు సతీష్ కుమార్ , కోశాధికారి జంజిరాల శేఖర్ , కార్యవర్గ సభ్యులు ఊళ్లేందుల అంజయ్య , ఎల్లుట్ల సైదులు , పగిళ్ల వెంకన్న ,గడ్డం మారయ్య, ఎల్లుట్ల రవి మారయ్య, దమానూరి శ్రీను, చిక్కుల శ్రీను, జంగిరాల పుల్లయ్య భీమనపల్లి శంకర్ , నాగిళ్ళ యాదయ్య తదితరులు పాల్గొన్నారు .

# గీతం విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

**-మూడు ప్రత్యేక విభాగాలతో కెరీర్ మద్దతు బలోపేతం**

పఠాన్ చేరు, అక్టోబర్ 26 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మారుతున్న సాంకేతికత, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. గీతం వృత్తి సలహా కేంద్రం (జీసీజీసీ)లోని శిక్షణ, మార్గదర్శకత్వం, వృత్తి సలహాల (టీఎంసీజీ) విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు సమగ్ర కెరీర్ మద్దతును అందిస్తోంది. టీఎంసీజీ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ మాట్లాడుతూ..మూడు ప్రత్యేక విభాగాల ద్వారా విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ, సామర్థ్య అభివృద్ధి (టీసీడీ) విభాగం కంపెనీ-నిర్దిష్ట శిక్షణ, గ్లోబల్ సర్టిఫికేషన్లు, ఏఐ ఆధారిత ప్రాక్టీస్ ప్లాట్‌ఫారాలు, క్రెడిట్ కోర్సులు, హ్యాకథాన్లు, నైపుణ్యాభివృద్ధి సెషన్ల ద్వారా పరిశ్రమకు సిద్ధం చేస్తుందన్నారు. కెరీర్ కౌన్సెలింగ్, మెంటరింగ్ (సీసీఎం) విభాగం విద్యార్థుల బలాలు, ఆసక్తులను గుర్తించి వ్యక్తిగతీకరించిన కెరీర్ ప్రణాళిక, అధ్యాపకులు, నిపుణుల మార్గదర్శకత్వాన్ని అందిస్తుందని తెలిపారు. ప్రత్యామ్నాయ కెరీర్ సేవలు (ఏసీఎస్) విభాగం విదేశీ విద్యతో పాటు క్యాట్, గేట్, ఐఐటీ జామ్, జీప్యాట్, సీఎస్ఐఆర్-నెట్, యూపీఎస్సీ, ప్రభుత్వ, రక్షణ రంగ ఉద్యోగాల వైపు విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తుందని వివరించారు. కేంద్ర సమన్వయకర్తలుగా ఆర్.సంపత్ కుమార్, ఎ.ఎస్.పద్మజ, జి. విష్ణుప్రియలు, కెరీర్ కౌన్సెలింగ్ విభాగంలో ప్రొఫెసర్ పి.సరిత, రంజనా ఫెర్నాండో, ప్రత్యామ్నాయ కెరీర్ సేవల విభాగానికి డాక్టర్ బి.రవికాంత్ బాధ్యతలు నిర్వహిస్తున్నారని డాక్టర్ రోజీనా మాథ్యూ తెలిపారు. మూడు ప్రాంగణాలలో క్యాంపస్ స్థాయి సంప్రదింపు వ్యక్తులను కూడా నియమించినట్లు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి అందుబాటు లో ఉండే వ్యక్తిగతీకరించిన, సమగ్ర కెరీర్ మద్దతు అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని డాక్టర్ రోజీనా మాథ్యూ స్పష్టం చేశారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక




## ప్రతి దరఖాస్తును పరిశీలించి చర్యలు తీసుకోవాలి...

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్





**ఖమ్మం, అక్టోబర్- 26: లోకల్ గైడ్ :** ప్రతి ఫిర్యాదు దరఖాస్తును పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రజల అర్జీలను స్వీకరించారు. వేంసూరు మండలానికి చెందిన డి.అపర్ణ తనకు దివ్యాంగుల పెన్షన్ వస్తుందని, తనకు బ్రతకడం చాలా కష్టంగా ఉందని మాల ఎస్సీ కులానికి చెందిన తాను ఇంటర్ ఉత్తీర్ణత సాధించానని, ఏదైనా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ కరీం తాను టీ హబ్ డయాగ్నస్టిక్ సెంటర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు ఔట్ సోర్సింగ్ లో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహించానని, జనవరి 2024 లో టర్మినేట్ చేశారని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరానికి చెందిన ఎస్.కే. నస్రీన్ తాను ట్రాన్స్ జెండర్ మహిళగా తనకు ఔట్సోర్సింగ్ ఉద్యోగం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ వైద కళాశాల ప్రిన్సిపాల్ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం వైయస్సార్ కాలనీ కు చెందిన ఎం. రోజా తన భర్త తాగుతూ తనను హింసకు గురి చేస్తున్నారని తనకు రక్షణ కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి బౌద్ధ స్తూపానికి పూర్వ వైభవం...

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

గొప్ప బౌద్ధ క్షేత్రంగా తీర్చిదిద్దుతాం

నేలకొండపల్లి బౌద్ధ స్తూప అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి





**నేలకొండపల్లి, అక్టోబర్-26: లోకల్ గైడ్ :** పాలేరు నియోజకవర్గ పరిధిలోని నేలకొండపల్లిలో ఉన్న 3వ శతాబ్దానికి చెందిన చారిత్రక బౌద్ధ స్తూపాన్ని, పరిసర ప్రాంతాలను అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం నేలకొండపల్లిలో పర్యాటక సదుపాయాల కల్పన, బౌద్ధ స్థల సంరక్షణ/పునరుద్ధరణ పనులకు మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 3 వ శతాబ్దానికి చెందిన బౌద్ధ స్థూపాన్ని సుమారు 50-55 సంవత్సరాల క్రితం నేలకొండపల్లి గ్రామంలో గుర్తించారని, దేశంలోనే అత్యంత పెద్ద బౌద్ధ స్తూపాల్లో ఒకటిగా నిలిచిందని తెలిపారు. గత ప్రభుత్వాలు ఈ ప్రాంత అభివృద్ధిని ప్రారంభించినప్పటికీ పనులు పూర్తి చేయలేకపోయాయని అన్నారు. స్తూపం చుట్టూ ఉన్న ఒకటిన్నర కిలోమీటరు పరిధిలో పురావస్తు శాఖ అధికారులు గతంలో జరిపిన తవ్వకాల్లో ఎన్నో పురాతన వస్తువులు లభ్యమయ్యాయని, వాటిని భద్రపరిచేందుకు స్థానికంగా వసతులు లేకపోవడంతో హైదరాబాద్ మ్యూజియంలో ఉంచారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వచ్చిన బౌద్ధ మతస్థులు, స్థానికుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుని, రాబోయే రోజుల్లో బౌద్ధ కట్టడాలపై అవగాహన ఉన్న ప్రముఖ నిపుణులను, అధికారులను ఇక్కడికి ఆహ్వానించి విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తామని అన్నారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రదేశాన్ని అభివృద్ధి చేయడానికి ఎంత ఖర్చయినా వెనుకాడబోమని, బౌద్ధులకు ప్రత్యేకాకర్షణగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో ఇట్టి ప్రదేశాన్ని గొప్ప పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెరిటేజ్ శాఖ డైరెక్టర్ కుతాడి అర్జున్ రావు, హెరిటేజ్ శాఖ ఉప సంచాలకులు నాగరాజు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, తహశీల్దార్ రాంప్రసాద్, కన్సల్టెంట్ శ్రీనివాస్, టూరిజం డీఈ రామకృష్ణ, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, స్థానిక సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గీతా కార్మికుల సొసైటీలు , టిఎఫ్టి లపై ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం వీడాలి

గీతా పని వారిలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పబ్బు వీరస్వామి

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** నల్లగొండ జిల్లాలో గీతా కార్మికుల కొత్తగా దరఖాస్తు చేసుకున్నసొసైటీలు , టిఎఫ్టి లైసెన్సుల పై ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గీతా పని వరాల సంఘం ఉపాధ్యక్షుడు పబ్బు వీరస్వామి అన్నారు. సోమవారం కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ కార్యాలయంలో కొత్త దరఖాస్తులు ఫైల్ మాయమైపోతున్నాయని తక్షణమే ఎక్సైజ్ అధికారులు శ్రద్ధ వహించి కొత్త దరఖాస్తులను టిఎఫ్టిలకు మంజూరు చేయాలని అన్నారు. ప్రజాపాలను దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ తక్షణమే పింఛన్ మంజూరు చేయాలని, వన సంరక్షణ కార్యక్రమం ద్వారా తాటి ఈత చెట్లను




పెంచి కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలి అని కోరారు. గీతా పనివాళ్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు మాట్లాడుతూ చనిపోయిన గీతా కార్మికుల భార్యలకు వితంతు పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని అన్నారు.చెట్టు పట్టాలి ఇచ్చి కార్మికులకు భూ యజమానులకు తగాదాలురాకుండా చూడ లని కోరారు. గీతా కార్మికులకు మోపెడు బైకులు ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు జిల్లా సహకార దర్శి పల్లె శంకర్ చింతపల్లి పుల్లయ్య వనం వెంకన్న జయ రాములు అక్కలయ్య పాల్గొన్నారు.

## గోపాలస్వామి గుడి భూములను పరిరక్షించాలి



**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 26 (లోకల్ గైడ్) :** సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలోని అతి పురాతన శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయ భూములను పరిరక్షించాలని మాజీ ఎంపీపీ సమిండ్ల శ్రీనివాసరావు , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల రవీందర్ గౌడ్, సోమవారం తహసీల్దార్ బషీరొద్దీన్ ను కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్యాక్రాంతమైన, కొందరు అక్రమంగా అమ్ముకున్న వేణుగోపాలస్వామి గుడి భూములను గుర్తించి స్వాధీనం పరచాలని కోరారు. ఆలయ భూములకు హద్దులు నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల రవీందర్ గౌడ్, కన్న రమేశ్ గౌడ్, మాదాసు అంజన్న పటేల్ తదితరులున్నారు.

# అంతర్రాష్ట్ర సైబర్ నేరగాడి అరెస్ట్

వాట్సాప్ లింకుల ద్వారా అకౌంట్స్, క్రెడిట్ కార్డుల నుంచి రూ.4.20 లక్షలు కాజేసిన నిందితుడు

సాంకేతిక ఆధారాలతో గుజరాత్‌లో నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసిన బేల పోలీసులు

అమ్మాయిల వలపు సేవల పేరుతో నకిలీ లింకులు పంపుతూ దేశవ్యాప్తంగా సైబర్ మోసాలు

దేశవ్యాప్తంగా 220 ఫిర్యాదులు, తెలంగాణ లో 20 ఫిర్యాదులు.

మోసపోయిన డబ్బులలో కోర్టు ద్వారా బాధితులకి తిరిగి 2 లక్షల రూపాయలు అందజేత.

మూడు మొబైల్ ఫోన్స్, లాప్టాప్, ఐపాడ్ స్వాధీనం.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి -- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్




**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 26 :** ఆదిలాబాద్ జిల్లా బేల పోలీస్ స్టేషన్ పరిధిలోని సాంగిడి గ్రామానికి చెందిన ఒక బాధితుడిని వాట్సాప్ ద్వారా నకిలీ లింక్ పంపించి, అతని బ్యాంకు ఖాతాలు, క్రెడిట్ కార్డుల నుంచి మొత్తం రూ.4,20,210 కాజేసిన అంతర్రాష్ట్ర సైబర్ నేరగాడిని సాంకేతిక ఆధారాలతో గుర్తించి అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ వెల్లడించారు. సోమవారం పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...

బేల పోలీస్ స్టేషన్ పరిధిలోని సాంగిడి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వాట్సాప్‌కు గుర్తుతెలియని నంబర్ నుంచి తీశీఖ్రశ్రీవంఎశీతీ.ఎశీఎ అనే లింక్ వచ్చింది. ఆ లింక్‌ను ఓపెన్ చేయగా ఫోన్‌పే ద్వారా రూ.2,200 చెల్లించాలనే విధంగా స్క్రీన్ కనిపించడంతో, అది నిజమని నమ్మిన బాధితుడు డబ్బులు చెల్లించాడు. అనంతరం అతని అనుమతి లేకుండానే అతని క్రెడిట్ కార్డులకు సంబంధించిన ఖాతాల నుంచి మొత్తం 16 లావాదేవీల ద్వారా రూ.4,20,210 డెబిట్ అయ్యాయి.

సైబర్ క్రైమ్ ఫిర్యాదు నమోదైన వెంటనే జిల్లా పోలీస్ శాఖ కార్యచరణ ప్రారంభించి రెండు లక్షల రూపాయలను ఖాతాలలో నిర్బంధించి తిరిగి బాధితునికి అందజేసి ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు.దీనిపై బాధితుడు ఫిర్యాదు చేయడంతో బేల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, సాంకేతిక ఆధారాలు, మొబైల్ నంబర్లు, ఆన్‌లైన్ లావాదేవీల వివరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన దినేష్ పటేల్ (23) అనే నిందితుడిని గుర్తించి గుజరాత్‌లో అదుపులోకి తీసుకున్నారు. నిందితునిపై దేశవ్యాప్తంగా 220 ఫిర్యాదులు నమోదు అయినట్లు తెలంగాణలో 20 ఫిర్యాదులు నమోదు అయినట్లు తెలిపారు.

నిందితుడి వివరాలు:

దినేష్ పటేల్ (23), ం/శీ గంగారం పటేల్, పటేల్ మొహల్లా, దగర్ గ్రామం, ఉదయ్‌పూర్ జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం.నిందితుడు మోసాలకు పాల్పడిన విధానం:నిందితుడు ఇతరుల గుర్తింపు పత్రాలను ఉపయోగించి సిమ్ కార్డులు సేకరించి, నకిలీ కాల్ గర్ల్ లేదా అమ్మాయిల వలపు సేవలు సర్వీసుల వెబ్‌సైట్ లింకులను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రచారం చేసేవాడు. ఆ లింకులను నమ్మి సంప్రదించిన బాధితులతో టెలిగ్రామ్, వాట్సాప్ ద్వారా మాట్లాడి, వివిధ రకాల సేవలు అందిస్తామని నమ్మించేవాడు.బాధితులు పంపిన డబ్బులను మ్యూల్ బ్యాంకు ఖాతాల ద్వారా మళ్లించడం, క్రెడిట్ కార్డుల ద్వారా డబ్బులు చెల్లించిన సందర్భాల్లో అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ వేదికల నుంచి గిఫ్ట్ కార్డులు కొనుగోలు చేసి వాటి ద్వారా వస్తువులు పొందడం చేసేవాడు. అయితే బాధితులకు ఎలాంటి సేవలు అందించకుండా మోసాలకు పాల్పడేవాడు.ఈ విధంగా దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురిని మోసం చేసినట్లు విచారణలో వెల్లడైంది. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ, వనస్థలిపురం, నార్సింగి పోలీస్ స్టేషన్ల పరిధుల్లోనూ ఇలాంటి మోసాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుడి నుంచి సైబర్ నేరాలకు ఉపయోగించిన మూడు మొబైల్ ఫోన్లు, ఒక మినీ ఐప్యాడ్, ఒక హెచ్‌పీ ల్యాప్‌టాప్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిని బాధితుల నుంచి కాజేసిన డబ్బులతో కొనుగోలు చేసినట్లు నిందితుడు తెలిపాడు. స్వాధీనం చేసుకున్న పరికరాల ఆధారంగా మరిన్ని సైబర్ నేరాలకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తున్నారు.

ప్రజలకు జిల్లా ఎస్పీ సూచనలు:

గుర్తుతెలియని వ్యక్తులు పంపే వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ లింకులను ఓపెన్ చేయవద్దు.

ఎస్కార్ట్ సర్వీసులు,కాల్ గర్ల్స్, అమ్మాయిల వలపు సేవలు అంటూ ఆన్‌లైన్ సేవల పేరుతో ముందస్తు చెల్లింపులు కోరేవారిని నమ్మవద్దు.

బ్యాంకు ఖాతాలు, క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డుల వివరాలు, ఓటీపీలు ఎవరికీ తెలియజేయవద్దు.

అనుమానాస్పద లావాదేవీలు జరిగిన వెంటనే బ్యాంకును సంప్రదించి, సైబర్ ఆర్థిక మోసాల హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలి. అలాగే ఞఞఞ.ఎఎవతీఎతీఱవ.స్త్రశీఙ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలి. సైబర్ నేరగాళ్లు ఉపయోగించే కొత్త పద్ధతుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యాశకు గురికాకుండా ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సైబర్ నేరాల నియంత్రణకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, జైనథ్ సీఐ జి. శ్రావణ్ కుమార్, బేల ఎస్ఐ మధుకృష్ణ, సైబర్ క్రైమ్ ఆర్ఎస్ఐ గోపికృష్ణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇళ్ల కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం...

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు వెంటనే చేపట్టాలి

నేలకొండపల్లి మండలం ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ చేసిన మంత్రి



**నేలకొండపల్లి, అక్టోబర్-26: లోకల్ గైడ్ :** పేదల స్వంత ఇంటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం నేలకొండపల్లి రైతు వేదికలో నేలకొండపల్లి మండల లబ్ధిదారులకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను మంత్రి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తున్నదని అన్నారు. గతంలో పేదలు ఏ ప్రభుత్వ హయాంలోనైనా ఇల్లు కట్టుకోగలమా అని అర్హులైన ప్రతి పేదవాడికి కులం, మతం, పార్టీ చూడకుండా ఇందిరమ్మ ఇళ్లు అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లు ఇవ్వగా, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లు ఇస్తున్నామని, అలాగే హైదరాబాద్ పట్టణానికి అదనంగా ఒక లక్ష ఇళ్లను మంజూరు చేసి, మొత్తం 8 లక్షల ఇళ్లను పేదలకు అందిస్తున్నామని అన్నారు. నేలకొండపల్లి మండలంలో మొదటి విడత కింద మంజూరైన 648 ఇళ్లలో సుమారు 620 ఇళ్లు పూర్తయ్యాయని, వివిధ కారణాల వల్ల మిగిలిన ఇళ్లను కూడా త్వరలోనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫైనల్ బిల్లులన్నింటినీ రాబోయే 10 రోజుల్లోగా లబ్ధిదారుల ఖాతాల్లో ఎలాంటి లంచాలకు తావు లేకుండా జమ చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని మంత్రి తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపకుండా, అభివృద్ధిని కూడా జోడెడ్ల వలె సమానంగా ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. రైతాంగానికి పూర్తి భద్రత కల్పిస్తూ, మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 72 వేల కోట్ల రూపాయల సున్నా వడ్డీ రుణాలు డ్వాక్రా మహిళలకు అందించామని, నిరుద్యోగ యువతకు 75 వేల ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు మరో 14,000 పైచిలుకు ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, కరెంటు, నీటి సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో రైతన్నలు నష్టపోకూడదనే ఉద్దేశంతో రెండో పంట వేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నట్లు మంత్రి అన్నారు. అంతకుముందు మంత్రి నేలకొండపల్లి మండలం అనాసాగరం నుండి పమ్మి వరకు 2.5 కిలోమీటర్ల మేర 2.80 కోట్ల అంచనా వ్యయంతో బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల ఎంపీడీవో ఎర్రయ్య, తహశీల్దార్ రాంప్రసాద్, స్థానిక సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# పాలమూరు ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి తెలంగాణను ఎండబెడుతున్న రేవంత్ సర్కార్..రవి యాదవ్

చంద్రబాబు మెప్పు కోసం తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెడుతున్నారు

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మారబోయిన రవి యాదవ్

**హైదరాబాద్, అక్టోబర్ 26 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఫలితంగా తెలంగాణ రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఆరోపించారు. ఎల్ నినో ప్రభావంతో కరువు పరిస్థితులు నెలకొన్న సమయంలోనూ కృష్ణా నదిలో భారీగా వరద నీరు వచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా వినియోగించుకోలేకపోయిందని ఆయన విమర్శించారు. శ్రీశైలానికి సమీపంలో ఉన్న పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నీటిని ఎత్తిపోసి ఉమ్మడి మహబూబ్‌నగర్‌తో పాటు తెలంగాణలోని అనేక ప్రాంతాలకు సాగునీరు అందించే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రవి యాదవ్ ఆరోపించారు. మరోవైపు సుమారు 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పం ప్రాంతానికి నీటిని తరలించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన విమర్శించారు. తీవ్రమైన కరువు పరిస్థితులలోను కృష్ణా నదిలో సుమారు 250 టీఎంసీల వరద నీరు వచ్చినట్లు పేర్కొన్న రవి యాదవ్.. అందులో రాష్ట్ర ప్రభుత్వం కేవలం 23 టీఎంసీల నీటిని మాత్రమే ఎత్తిపోసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించిన తర్వాతే నీటిని ఎత్తిపోసే పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో డెడ్ స్టోరేజీ స్థాయిలో నీరు ఉన్న సమయంలోనూ నీటిని ఎత్తిపోసే విధంగా బాహుబలి పంపులతో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిందని రవి యాదవ్ తెలిపారు. శ్రీశైలం నీటిని నార్లాపూర్ పంపుల ద్వారా ఎత్తిపోసి, అక్కడి నుంచి ఏదుల, వట్టెం, కరివెన, ఉద్దండాపూర్ వంటి రిజర్వాయర్లను నింపే అవకాశం ఉందన్నారు. అయితే నార్లాపూర్ నుంచి ఏదుల




రిజర్వాయర్‌కు నీరు చేరే కాలువ పనులలో సుమారు రెండున్నర కిలోమీటర్ల పనులు పెండింగ్‌లో ఉండటంతో నీటి తరలింపునకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ పనులను పూర్తి చేయడంలో ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయాల కారణంగా ఏదుల, వట్టెం రిజర్వాయర్లు ఎండిపోతున్నాయని, కరివెన, ఉద్దండాపూర్ పరిస్థితి కూడా ఆందోళనకరంగా మారిందని రవి యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలను పక్కనపెట్టి ఇతర ప్రాంతాల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్నారన్న ఆరోపణలను ప్రభుత్వం ఖండించి వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించాలని కోరారు. తెలంగాణ రైతుల సాగునీటి హక్కులను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైతే బీఆర్ఎస్ ప్రజల తరఫున మరింత బలంగా ప్రశ్నిస్తుందని రవి యాదవ్ హెచ్చరించారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే నిర్ణయాలను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని ఆయన పేర్కొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


## సైబరాబాద్‌లో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్..

# 329 మందిపై కేసులు

**-మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు**

**-సైబరాబాద్ ఏడిసిపి ట్రాఫిక్ అడ్మిన్..జి నరేందర్**



**సైబరాబాద్, అక్టోబర్ 26 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 329 మందిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసినట్లు సైబరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ (అడ్మిన్) జి.నరేందర్ తెలిపారు. నమోదైన కేసుల్లో 270 ద్విచక్ర వాహనదారులు, 12 ఆటో డ్రైవర్లు, 47 కార్ల డ్రైవర్లు ఉన్నారు. హెవీ వాహనదారులపై ఎలాంటి కేసులు నమోదు కాలేదు. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్‌ట్రేషన్ (బిఎసి) ఆధారంగా పరిశీలించగా.. 255 మందిలో 36 ఎంజీ/100 ఎంఎల్ నుంచి 200 ఎంజీ/100 ఎంఎల్ మధ్య, 53 మందిలో 201 ఎంజీ/100 ఎంఎల్ నుంచి 300 ఎంజీ/100 ఎంఎల్ మధ్య, 21 మందిలో 301 ఎంజీ/100 ఎంఎల్ నుంచి 550 ఎంజీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ ఉన్నట్లు గుర్తించారు. పట్టుబడిన వారందరినీ చట్టపరమైన చర్యల్లో భాగంగా కోర్టు ముందు హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత- 2023లోని సెక్షన్ 105 కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్టంగా 10 ఏళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా 2026 అక్టోబర్ 19 నుంచి 2026 అక్టోబర్ 24 వరకు గత వారంలో మొత్తం 146 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీటిలో 146 మందికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు.

## పేదల పక్షాన పోరాడిన మహా నాయకుడు కామ్రేడ్ ఎర్రయ్య.

**35వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** రైతులు వ్యవసాయ కార్మికులు పేదల పక్షాన పోరాడిన నాయకుడు కామ్రేడ్ రుద్రాక్ష ఎర్రయ్య అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. సిపిఎం నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని మూడవ డివిజన్లో ఉమ్మడి తానేదారిపల్లి సర్పంచ్ సిపిఎం నల్గొండ డివిజన్ నాయకులు కామ్రేడ్ రుద్రాక్ష ఎర్రయ్య 35వ వర్ధంతి సందర్భంగా కాజీరామారం స్టేజి దగ్గర గల ఆయన స్థూపం దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సర్పంచిగా ఇళ్ల స్థలాలు పెంచడంలో ప్రజా సమస్యల పై పోరాటంలో వారు ఎంతో కృషి చేశారని కొనియాడారు.వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం రైతాంగం గిట్టుబాటు ధర కోసం పోరాటాల నిర్వహించే వాళ్ళని కొనియాడారు నిరుపేద గిరిజన కుటుంబంలో పుట్టిన ఆయన డివిజన్ స్థాయి నాయకుడిగా నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించి ప్రజల మనసుల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు గ్రామంలో పార్టీ పెంపుదల కోసం వారు చేస్తున్న కృషిని ఓరవలేని నరహంతక ముఠా హత్య చేశారని అన్నారు. భౌతికంగా లేకుండా చేయగలిగారే తప్ప వారి ఆశయాలను లేకుండా చేయలేరని అన్నారు వారు కోరుకున్న దోపిడీ లేని సమ సమాజాన్ని నిర్మించడమే ఆయన కల్పించే నిజమైన ఘన నివాళి అని అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ ,అద్దంకి నరసింహ, గుండాల నరేష్ కన్నెకంటి సత్యనారాయణ సర్దార్ అలీ మూడవ డివిజన్ శాఖ కార్యదర్శి రుద్రాక్ష రామచంద్రు ఎర్రయ్య కుమారులు రుద్రాక్ష శ్రీనివాస్ రుద్రాక్ష జ్యోతి బస్ సీనియర్ నాయకులు రుద్రాక్ష దుర్గయ్య యాదయ్య మాజీ జెడ్పిటిసి పాలకూరి యాదయ్య బూర సత్తయ్య దొనకొండ రవికుమార్ నకిరేకంటి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ సభ్యత్వ కార్డు అందుకున్న..బొబ్బ నవత రెడ్డి

**న్యాయవాదుల సమక్షంలో సభ్యత్వ కార్డు స్వీకరణ..పాల్గొన్న పలువురు అడ్వకేట్లు**



**కూకట్ పల్లి, అక్టోబర్ 26 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ సభ్యత్వ కార్డును అడ్వకేట్, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి స్వీకరించారు. కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అడ్వకేట్ గోవర్ధన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ అడ్వకేట్ సురేందర్ గౌడ్‌ల చేతుల మీదుగా ఆమె సభ్యత్వ కార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యత్వం పొందడం పట్ల బొబ్బ నవత రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. న్యాయవాద వృత్తిలో భాగంగా ప్రజలకు న్యాయపర మైన సేవలు అందించడంతో పాటు, సమాజంలో న్యాయం, హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. న్యాయవాదుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధికి బార్ అసోసియేషన్ చేస్తున్న కార్యక్రమాలను ఆమె అభినందించారు. కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ.. సభ్యత్వం పొందిన ప్రతి న్యాయవాది బార్ అసోసియేషన్ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొని, న్యాయవాదుల ఐక్యతను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. న్యాయవాద వృత్తి ద్వారా ప్రజలకు మెరుగైన న్యాయ సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి అడ్వకేట్‌పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు చిందం శ్రీకాంత్ యాదవ్, శివ, వంశీ, వరలక్ష్మి, శరత్ తదితరులు పాల్గొని బొబ్బ నవత రెడ్డికి అభినందనలు తెలిపారు.

## విద్యార్థినుల ప్రతిభకు ప్రోత్సాహం..

**ప్రశంసా పత్రాలు అందజేసిన సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ**




**దుమ్ముగూడెం, లోకల్ గైడ్ న్యూస్ :** విద్యా నైపుణ్యాల్లో ప్రతిభ కనబరిచి, ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినులను భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. దుమ్ము గూడెంలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలికలు)కు చెందిన విద్యార్థినులను సోమవారం తన కార్యాలయంలో ప్రత్యేకంగా సత్కరించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న పి. ప్రవల్లిక (ఎంపీసీ), కె. రేవతి (బైపీసీ), ఎం. నందిని (సీఈసీ) తమ విద్యా నైపుణ్యాలతో ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకులు సాధించడంతో సబ్ కలెక్టర్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యలో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థినులకు స్కాలర్‌షిప్ అవకాశాలను గుర్తించి, వాటికి దరఖాస్తు చేసుకునేలా సహకరించాలని కళాశాల ప్రిన్సిపాల్‌కు సూచించారు. ప్రతిభావంతులైన విద్యార్థినులను స్ఫూర్తిగా తీసుకుని ఇతర విద్యార్థులు కూడా కష్టపడి చదివి ఉత్తమ ర్యాంకులు సాధించాలని, ఉన్నత లక్ష్యాలను చేరుకుని ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. గతంలో ఐటీసీ సంస్థ భాగస్వామ్యంతో కళాశాలలో నీట్, జేఈఈ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థినుల కోసం కంప్యూటర్ ల్యాబ్‌తో పాటు మినీ లైబ్రరీని ఏర్పాటు చేసినట్లు సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యాసంగిలో తక్కువ నీటితో పండే పంటలనే సాగు చేయాలి....

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**సూపర్ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి**

**రఘునాథపాలెం మండలంలోని గ్రామాలకు త్రాగునీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు**

**మొదటి విడతలో 1,300 పైగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, రెండవ విడతలో మరో 1,100 ఇళ్లు మంజూరు**

**రైతుల పొలాలకు రహదారుల నిర్మాణానికి ఇప్పటికే రూ.75 కోట్లు మంజూరు, త్వరలో మరో రూ. 25 కోట్లు**

**మల్లేపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం, నీటితో నిండిన నల్లకుంట చెరువు సందర్శన**



**రఘునాథపాలెం, అక్టోబర్ -26: లోకల్ గైడ్ :** యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. సోమవారం రఘునాథపాలెం



మండలంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. మండలంలోని మల్లేపల్లి గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. అనంతరం నల్లకుంట చెరువు నీటితో నిండిన సందర్భంగా చెరువు సందర్శించి చెరువులో పూలు వేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మల్లేపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గతంలో రఘునాథపాలెం ప్రాంతం ఖమ్మం అర్బన్ మండలంలో భాగంగా ఉండేదని, ఆ సమయంలో ఈ ప్రాంతానికి పంచాయతీ రాజ్ నిధులు అందుబాటులో ఉండేవి కావని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అప్పటి మంత్రి జానారెడ్డిని కోరడంతో రఘునాథపాలెం మండలాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.రఘునాథపాలెం మండలానికి సాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు: కృష్ణా, గోదావరి నదులకు దూరంగా ఉన్న రఘునాథపాలెం మండలంలో గిరిజన జనాభా అధికంగా నివసిస్తోందని మంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో సాగునీటి సౌకర్యాలను మెరుగు పరిచేందుకు వెంకటాయపాలెం డీప్ కట్ నుంచి మంచుకొండ లిఫ్ట్ ద్వారా 25 చెరువులకు నీటిని అందించే ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. బుగ్గవాగు నుంచి మరో 11 చెరువులకు నీటిని అందించేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 46 మండలాల్లో రఘునాథపాలెం మండలానికి మాత్రమే సాగునీటి సౌకర్యాలు పరిమితంగా ఉన్నాయని, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా ప్రస్తుతం మండలంలోని కొంత ప్రాంతానికి నీరు అందుతోందని వివరించారు. వచ్చే సీజన్ నుంచి బుగ్గవాగు నీటిని కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చెరువుల్లో నీరు నిల్వ ఉంటే భూగర్భ జలాలు పెరుగుతాయని, తద్వారా రైతులు కూరగాయలు, తక్కువ నీటితో పండే పంటలను సాగు చేసేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు.

త్రాగునీటి సరఫరాకు చర్యలు:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలోనే రఘునాథపాలెం మండలంలోని మొత్తం 36 గ్రామాల్లో ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు (ఓహెచ్ఎస్ఆర్) నిర్మించి త్రాగునీటి సరఫరా పథకాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. అయితే ప్రస్తుతం భూగర్భ జలాలు తగ్గిపోవడంతో ఆ పథకాలు సక్రమంగా పనిచేయడం లేదని అన్నారు. ప్రస్తుతం పుట్టకోట నుంచి ప్రత్యేక పథకం ద్వారా రఘునాథపాలెం మండలం మొత్తానికి త్రాగునీటినీ సరఫరా చేస్తున్నామని తెలిపారు. సూపర్ ఎల్‌నినో కారణంగా కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, మండల ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పుట్టకోట నీటి వనరులను నింపాలని అధికారులకు సూచించినట్లు వెల్లడించారు. త్రాగునీటి అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించు కోవాలని అన్నారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్నందున అందుబాటులో ఉన్న నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని, సహజ వనరులను వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు:

రఘునాథపాలెం మండలంలో మొదటి విడతలో 1,300 పైగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. రెండవ విడతలో మరో 1,100 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు రాజకీయాలు, పార్టీలతో సంబంధం లేకుండా అర్హత ఆధారంగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని స్పష్టం చేశారు. ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

రైతుల పొలాలకు రహదారుల నిర్మాణానికి రూ.100 కోట్లు:

రైతులు తమ పొలాలకు సులభంగా చేరుకునేందుకు రహదారుల నిర్మాణం కోసం ఇప్పటికే రూ.75 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. త్వరలో మరో రూ.25 కోట్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో రైతుల పొలాలకు రహదారుల నిర్మాణానికి మొత్తం రూ.100 కోట్ల మేర నిధులు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు.వీబీ-జీ రామ్‌జీ (ఎదీ-+ =ూవీ +) పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు, రైతులకు ఉపయోగపడే పనులను చేపట్టాలని సూచించారు.

యాసంగిలో తక్కువ నీటితో పండే పంటలకు ప్రాధాన్యం:

సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో యాసంగి సీజన్‌లో వరి సాగుకు నీటి లభ్యత ఉండకపోవచ్చని మంత్రి తెలిపారు. రైతులు ఈ విషయాన్ని ముందుగానే గుర్తించి, అధిక నీరు అవసరమయ్యే వరి పంటకు బదులుగా తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని సూచించారు. ఉద్యాన పంటలను సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పంటలకు అవసరమైన నీటిని పొదుపుగా వినియోగించాలని అన్నారు. పశువులకు కూడా తగినంత నీరు అందేలా చూడాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో త్రాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని, నీటిని, విద్యుత్‌ను వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ప్రజాప్రతినిధులు రాయల నాగేశ్వరరావు, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, ఇరిగేషన్ డీఈ మోతీలాల్, సంబంధిత శాఖల అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులన్నిటిని వారంలోగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులన్నింటిని వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా స్థాయితో పాటు ,మండల స్థాయి వరకు ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న అన్ని దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని చెప్పారు. ఈనెల 27 నుండి మూడు రోజులపాటు జిల్లాకు వర్షాలు వచ్చే సూచన ఉందన్న వాతావరణ శాఖ అంచనాల నేపథ్యంలో మండల ప్రత్యేక అధికారులు వారి వారి మండలాలలో అన్ని గ్రామాలలో కురిసిన వాన నీటిని సంరక్షించాలని, సోక్ పిట్లు,



కాలువలు, చెరువుల్లో, భూమిపై పడిన ప్రతివర్షపు చుక్కను సద్వినియోగం అయ్యేలా,భూమిలోకి ఇంకేలా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో నీటి గణంకాలు నిర్వహించాలని, ఆయా కార్యాలయాలకు ఎక్కడినుండి మీరు వస్తున్నది? ఎక్కడ నిల్వ ఉంచుతున్నారు? ఎలా వినియోగిస్తున్నారన్న పూర్తి వివరాలు సమర్పించాలని ,ప్రతి కార్యాలయంలో తప్పనిసరిగా నీటి నిలువ కట్టడాలు ఉండాలని, అన్ని హాస్టళ్ళలో కూడా నీటి గణాంకాలు జరగాలని, హాస్టల్లలో వినియోగించే కిచెన్ వాటర్, స్నానాల ద్వారా వచ్చే నీటిని అక్కడే ఇంకేలా చర్యలు తీసుకోవాలని ,ఇందుకు నీటి నిల్వ కట్టడాలను, ఇంకుడు గుంతలను నిర్మించాలని, ఈ వారంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సోక్ పిట్ల నిర్మాణం పూర్తిస్థాయిలో ఉండాలని, అలాగే కమ్యూనిటీ సోక్ పిట్లు పూర్తి చేయాలని, దీన్నొక ఛాలెంజ్ గా తీసుకొని నీటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి అధికారి, సిబ్బందిపై ఉందని అన్నారు.ఎల్ నినో దృష్ట్యా రైతులు రబీలో వరి వైపు వెళ్లకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లేలా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉందని, ఎట్టి పరిస్థితులలో రైతులు వరి సాగు చేసి ఇబ్బంది పడకుండా చూడాలన్నారు.ప్రత్యామ్నాయ పంటల్లో భాగంగా సాధ్యమైనంతవరకు సమిష్టి వ్యవహారం చేసే విధంగా చూడాలని, ఎవరైనా సమిష్టి వ్యవసాయానికి ముందుకొస్తే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలన్నారు.వి బి జి రాంజీ కింద పనులలో కూలీల అందరిని భాగస్వామ్యం చేయాలని, కూలీలందరికీ వేతనం వచ్చేలా చూడాలని, అలాగే గ్రామాలలో తాగనీటి ఆడిట్ నిర్వహించాలని, మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో తిరగాలని, నవంబర్ నెల మొత్తం టీజీపీఎస్సీ ద్వారా నిర్వహించే పలు రకాల పరీక్షల సక్రమ నిర్వహణ తోపాటు, క్షేత్రస్థాయిలో తాగునీరు, ప్రత్యామ్నాయ పంటలు వంటి వాటన్నిటిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులు పంటల విధానాలు మార్చుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, కాగా ఈ సోమవారం రెవెన్యూ శాఖకు(64 ) ఫిర్యాదులు, ఇతర శాఖలకు (51 ) ఫిర్యాదులు,మొత్తం (115 ) దరఖాస్తులు వచ్చాయి. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ఉన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం.

**పానగల్ ఛాయా సోమేశ్వరాలయానికి రూ.20 కోట్లు మంజూరు చేయించిన మంత్రి.**

**ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఛాయా సోమేశ్వర ఆలయ కమిటీ.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ :** నల్లగొండ పట్టణ సమీపంలోని చారిత్రాత్మక పానగల్ ఛాయా సోమేశ్వరాలయ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులు మంజూరు చేయించడంలో కృషి చేసిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ కోడదల ఎల్లయ్య ఆధ్వర్యంలో సోమవారం పానగల్లోని ఛాయా సోమేశ్వరాలయం ప్రాంగణంలో మంత్రి కోమటిరెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా 1వ డివిజన్ కార్పొరేటర్ ఆట్లకుంట్ల నాగరాజు, ఛాయా సోమేశ్వర ఆలయ చైర్మన్ కోడదల ఎల్లయ్య లు మాట్లాడుతూ శతాబ్దాల చరిత్ర కలిగిన ఛాయా సోమేశ్వరాలయ అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు కావడం సంతోషకరమని, ఈ నిధులతో ఆలయానికి మరింత గుర్తింపు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆలయ అభివృద్ధి పనులు పూర్తయితే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు, పర్యాటకులు సంఖ్య మరింత పెరుగుతుందని తెలిపారు. 12వ శతాబ్దం కుందూరు చోళుల కాలంలో నిర్మించిన ఆలయ చారిత్రక ప్రాధాన్యతను, ప్రాచీన నిర్మాణాల విశిష్టతను కాపాడుతూ అభివృద్ధి పనులు చేపట్టడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు మెరుగుపడేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఛాయా సోమేశ్వరాలయం అభివృద్ధి చెందడం ద్వారా పానగల్ ప్రాంతానికి చారిత్రక, ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మరింత గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.ఛాయా సోమేశ్వ రాలయ అభివృద్ధికి భవిష్యత్తులోనూ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సహక రించాలని కోరుతూ, పానగల్ ప్రాంత ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత పెంపొం దించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్ రెడ్డి వెంకట్ రెడ్డి, గుండగోని యాదయ్య గౌడ్, గురజాల నరేందర్, గుండగోని శ్రీనివాస్ గౌడ్, బుర్రి యాదయ్య, కొమ్ము జానీ యాదవ్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కొప్పు ప్రవీణ్, కొప్పు సత్తయ్య, గండికోట సాగర్, హరి శంకర్, జంపాల శంకర్, హర్ష, తక్కెళ్ళ బన్నీ, ఆలయ అర్చకులు ఉదయ్ కుమార్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

# సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ



**భద్రాచలం, లోకల్ గైడ్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సంబంధిత అధికారులు తక్షణమే పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కారం పొందడంతో పాటు, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సోమవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. వాటిని పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు పంపించారు. రెవెన్యూ, భూ సమస్యలు, పింఛన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నిరుద్యోగుల సమస్యలు, వ్యక్తిగత ఇబ్బందులకు సంబంధించిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపించాలని, సమస్యల పరిష్కారంపై శాఖాధిపతులు వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారంలో జాప్యం జరగకుండా, ఎలాంటి పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, సర్వే పనులను కూడా నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఏఓ భగవాన్ రెడ్డి, నాయబ్ తహసీల్దార్ వినయ్ శీల శ్రీరామ్‌తో పాటు డివిజన్ పరిధిలోని వివిధ శాఖల డివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసిన..మారబోయిన రవి యాదవ్

దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు



**కూకట్ పల్లి, అక్టోబర్ 26 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** దసరా పండుగ ను పురస్కరించుకుని సోమవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇరువురు నేతలు నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, పార్టీ కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై సమావేశంలో చర్చ జరిగింది. పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకునే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాల్సిన అవసరాన్ని వారు ప్రస్తావించారు. అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం వంటి అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. ప్రజలతో నిరంతరం మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు పార్టీ బలోపేతానికి సమష్టిగా పనిచేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. రాబోయే రోజులలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి ప్రజలకు చేరువ కావాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ యాదవ్‌తో పాటు వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాఘవయ్యపల్లె నుంచి సదర్ వరకు రోడ్డు నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు

మంథని నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రత్యేక చొరవ



**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 26 (లోకల్ గైడ్ ) :** పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ మంథని నియోజకవర్గ అభివృద్ధికి మరో కీలక ముందడుగు వేశారు. మల్హర్ మండలం రాఘవయ్యపల్లె గ్రామం నుంచి సదర్ వరకు రోడ్డు నిర్మాణం కోసం ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ.20 లక్షలు మంజూరు చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజల అవసరాలను గుర్తించి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఈ నిధులను కేటాయించారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుంది. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎంపీ ల్యాడ్స్ నిధులను వినియోగిస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తున్నారు.

## మియాపూర్ సర్కిల్‌లో ప్రజావాణికి 3 ఫిర్యాదులు

ఫిర్యాదుల పరిష్కారంతో పాటు పార్కులు, నాలా, సీ అండ్ డీ వ్యర్థాలపై అధికారుల తనిఖీలు



**సైబరాబాద్, అక్టోబర్ 26 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సిఎంసీ పరిధిలోని మియాపూర్ సర్కిల్-48 లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం మూడు ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వీటిలో టౌన్ ప్లానింగ్ విభాగానికి ఒకటి, ఇంజినీరింగ్ విభాగానికి రెండు ఫిర్యాదులు వచ్చాయి. రెవెన్యూ, హెల్త్ అండ్ శానిటేషన్, యూసీడీ, యూబీడీ, ఎలక్ట్రికల్, ఇరిగేషన్, వెటర్నరీ తదితర విభాగాలకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను సంబంధిత విభాగాల అధికారులు పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు. ఇదిలా ఉండగా, మియాపూర్ డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో హఫీజ్‌పేట్ డివిజన్‌లోని గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీకి చెందిన ఆర్‌డబ్ల్యూఏ ప్రతినిధులతో అధికారులు సమావేశమై స్థానిక సమస్యలను తెలుసుకోనున్నారు. గ్రీన్ వేస్ట్ తొలగింపుపై అందిన ఫిర్యాదును పరిశీలించి, వ్యర్థాలను తొలగించే చర్యలు చేపట్టనున్నారు. అలాగే శారదానగర్ కాలనీ, గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీలోని నందవన్ పార్క్, బృందావన్ పార్క్, ట్రీ పార్కులను అధికారులు తనిఖీ చేయనున్నారు. నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను (సీ అండ్ డీ వేస్ట్) నిబంధనలకు విరుద్ధంగా పారవేస్తే జరిమానాలు విధించనున్నారు. వైశాలి నగర్ నాలాను కూడా తనిఖీ చేసి, అక్కడి సమస్యలను సమీక్షించనున్నారు. ఈ తనిఖీలు ఈఈ (మెయింటెనెన్స్), డీవైఈఈ, ఏఈ (ఎస్‌డబ్ల్యూఎం), ఎస్ఆర్‌పీ, ఎస్ఎఫ్ఏలతో కలిసి నిర్వహించనున్నట్లు మియాపూర్ డీసీ తెలిపారు.

# రామగిరి ఖిల్లా ట్రెక్కింగ్ చేసిన వంశీకృష్ణ

యువతకు సవాల్ గెలిచిన వారికి వన్‌ప్లస్ ఫోన్ గిఫ్ట్

10 కిలోమీటర్లు కాలినడకన రామగిరి కిలా ఎక్కిన ఎంపీ వంశీ

ఏడు గేట్లు, రెండు సరస్సులు దాటి నాలుగు గుట్టలు అధిరోహించి రాములవారి, శివాలయాల దర్శనం

**పెద్దపెల్లి జిల్లా అక్టోబర్ 26 (లోకల్ గైడ్) :** రామగిరి ఖిల్లాకు రోప్‌వే మంజూరు చేయించిన వంశీ పర్యాటక అభివృద్ధికి బాటలుచారిత్రక రామగిరి ఖిల్లాకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం



వంశీకృష్ణ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. రామగిరి ఖిల్లా అభివృద్ధి, పర్యాటక రంగం విస్తరణకు కృషి చేస్తున్న ఎంపీ సోమవారం రామగిరి ప్రాంతంలో సుమారు 10 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి, ఖిల్లా పూర్తి ప్రాంతాన్ని సందర్శించారు.ఏడు గేట్లు దాటి, రెండు సరస్సులను అధిగమించి, నాలుగు గుట్టలను అధిరోహిస్తూ అత్యంత సాహసోపేతంగా ఖిల్లా పైభాగానికి చేరుకున్న ఎంపీ వంశీకృష్ణ అక్కడి శివాలయం, శ్రీరామచంద్ర స్వామి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామగిరి ఖిల్లాలోని చారిత్రక కట్టడాలు, పురాతన ఆలయాలు, ప్రకృతి అందాలను స్వయంగా పరిశీలించారు.రామగిరి ఖిల్లాకు రోప్‌వే పర్యాటక అభివృద్ధికి కొత్త దిశ రామగిరి ఖిల్లా పర్యాటక అభివృద్ధికి కీలకమైన రోప్‌వే ఏర్పాటుకు కేంద్ర స్థాయిలో కృషి చేసి నిధుల మంజూరుకు చొరవ తీసుకోవడం ద్వారా ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఈ ప్రాంత అభివృద్ధిపై తన నిబద్ధతను చాటుకున్నారు.రోప్‌వే అందుబాటులోకి వస్తే పర్యాటకులు ఖిల్లాను



సందర్శించడం మరింత సులభతరం కానుంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, పిల్లలు సైతం చారిత్రక ఖిల్లాను సులభంగా సందర్శించే అవకాశం కలుగుతుంది. దీంతో మంథని ప్రాంతానికి పర్యాటక రంగంలో ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది.ట్రెక్కింగ్ చేసిన వంశీకృష్ణ యువతకు సవాల్ విజేతకు వన్‌ప్లస్ ఫోన్ గిఫ్ట్ రామగిరి ఖిల్లాలో సుమారు 10 కిలోమీటర్ల మేర సాహసోపేతంగా ట్రెక్కింగ్ చేసిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ యువతకు స్ఫూర్తినిస్తూ ట్రెక్కింగ్ సవాల్ విసిరారు. యువతలో సాహస క్రీడలు, ఫిట్‌నెస్ పట్ల ఆసక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ సవాల్‌ను ముందుకు తీసుకువచ్చారు. ఈ సవాల్‌లో విజేతగా నిలిచిన వారికి వన్‌ప్లస్ ఫోన్‌ను బహుమతిగా అందించనున్నట్లు ప్రకటించారు.చారిత్రక సంపదకు కొత్త వెలుగు పర్యాటక అభివృద్ధికి కొత్త దారిరామగిరి ఖిల్లా తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. ఇక్కడి పురాతన ఆలయాలు, కోట నిర్మాణాలు, ప్రకృతి అందాలను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ఎంపీ గడ్డం వంశీకృష్ణ చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయం.రాములవారి దర్శనం నుంచి ఖిల్లా పైభాగంలోని శివాలయం, శ్రీరామచంద్ర ఆలయాల సందర్శన వరకు సాగిన ఎంపీ పర్యటన రామగిరి ప్రాంత అభివృద్ధిపై ఆయన చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనంగా నిలిచింది.రామగిరి ఖిల్లాకు ప్రపంచస్థాయి గుర్తింపు మంథని ప్రాంతానికి పర్యాటక వైభవం తీసుకురావడమే లక్ష్యంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ ముందుకు సాగుతున్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి.

**లోకల్ గైడ్ అక్టోబర్ 26 :** మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో శాఖల వారీగా బ్యాక్ లాక్ వేకెన్సీల నివేదికను వెంటనే సమర్పించాలి. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు రెవెన్యూ కె అనిల్ కుమార్, ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పిడి పురుషోత్తం, డిఆర్ఓ నాగలక్ష్మి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సంబంధిత అన్ని విభాగాల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజావాణి కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి వేగంగా పరిష్కరించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని విభాగాలకు సంబంధించి బ్యాక్లాగ్ వేకెన్సీ ల వివరాలను తక్షణమే నివేదికను అందించాలని, సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎల్ ని నో కారణంగా జిల్లా వ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని, వసతి గృహాల నిర్వహణ, కార్యాలయ విధుల ముఖచిత్రం హాజరు, శాఖల పరిధిలో పెండింగ్లో ఉన్న అన్ని పనులను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. సోమవారం వివిధ మండలాల నుండి జిల్లా,డివిజన్, మండలాల వారీగా మొత్తం



(134)దరఖాస్తులు వచ్చాయి, నెల్లికుదురు మండలం మునిగలవీడు గ్రామానికి చెందిన ఇసంపెల్లి రమేష్ తాను ఒంటరిగా ఉంటూ పూరి గుడిసెలో నివసిస్తున్నానని తనకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరారు. సీరోలు మండలం మన్యగూడెం తాల్య తండకు చెందిన భీమా ఎన్నో ఏళ్లుగా తాము సాగుచేసుకుంటున్న భూమి వేరే ఇతర వ్యక్తులపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని విచారణ చేసి మా యొక్క భూమిని మా పేరుపై రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వగలరని కోరారు. తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సాధన సమితి దళితబంధు బాధితులు తమ ఎకౌంట్లలో రెండో విడత దళితబంధు డబ్బులు 2 లక్షల రూపాయలను జమచేయాలని కోరారు. డోర్నకల్ మండలం గుర్రాల కుంట గ్రామానికి చెందిన ఇస్లావత్ మాన్ సింగ్ తమకు పూర్వీకుల నుండి సంక్రమించిన భూమిని అధికారులు వేరేవారికి పట్టా చేస్తారని చెపుతున్నారని పట్టాపాసు పుస్తకాల ప్రకారం తమకు ఉన్న భూమిని వేరే ఇతర వ్యక్తులకు పట్టా చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో న్యాయ సేవ సంస్థ ప్రతినిధి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపర్డెంట్లు, పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం అమ్ముకొని.. దొడ్డు బియ్యం ఇచ్చిన్రు!

ఎఫ్‌సీఐకి రైస్ మిల్లర్ల టోకరా.. 16 మిల్లులపై కేసులు



**హైదరాబాద్, అక్టోబర్ 26 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) :** ప్రభుత్వం పేదలకు అందించేందుకు, ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాల కోసం కేటాయించిన సన్నరకం ధాన్యాన్ని కొందరు రైస్ మిల్లర్లు పక్కదారి పట్టించినట్లు అక్రమాలు గుర్తు రత్తయింది. వచ్చిన వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సివిల్ సప్లై శాఖ కేటాయించిన సన్నరకం ధాన్యాన్ని మిల్లింగ్ చేసి వచ్చిన నాణ్యమైన బియ్యాన్ని బహిరంగ మార్కెట్‌లో అధిక ధరకు విక్రయించి, దాని స్థానంలో ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసిన దొడ్డు బియ్యాన్ని భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కి సరఫరా చేసినట్లు అధికారులు గుర్తించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ టాస్క్‌ఫోర్స్ (ఈటీఎఫ్) అధికారులు నిర్వహించిన తనిఖీలలో ఈ అక్రమాలు బయటపడ్డాయి. నిజామాబాద్, కరీంనగర్, ములుగు జిల్లాల్లోని 16 రైస్ మిల్లులలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించిన అధికారులు కేసుల నమోదుకు చర్యలు చేపట్టారు. సన్న బియ్యాన్ని మార్కెట్‌లో కిలోకు సుమారు రూ.50 వరకు విక్రయించే అవకాశం ఉండగా, బిహార్, ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు తదితర ప్రాంతాల నుంచి కిలోకు సుమారు రూ.28 చొప్పున దొడ్డు బియ్యం కొనుగోలు చేసి ఎఫ్‌సీఐకి సరఫరా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. 7రూ.242 కోట్ల నష్టం తప్పినట్టే!" ఈ వ్యవహారం వల్ల ప్రభుత్వానికి, ఎఫ్‌సీఐకి భారీగా నష్టం వాటిల్లే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. అయితే ఈటీఎఫ్ తనిఖీలతో అక్రమాలు ముందుగానే గుర్తించడంతో సుమారు రూ.242 కోట్ల మేర నష్టం తప్పినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి నిర్ణీత నాణ్యతతో బియ్యాన్ని తిరిగి ప్రభుత్వానికి అందించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, కొందరు మిల్లర్లు ఆ ధాన్యాన్ని వాణిజ్య ప్రయోజనాలకు వినియోగించినట్లు ఆరోపణలు వచ్చాయి. "ఫిర్యాదుతో రంగంలోకి సీఐడీ" సివిల్ సప్లై కమిషనర్ ఫిర్యాదుతో ఈ వ్యవహారంపై సీఐడీ దర్యాప్తు ప్రారంభించింది. ఇప్పటికే మూడు ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేసి, ఆదివారం 14 మంది మిల్లర్లను అరెస్ట్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం 16 మిల్లుల వ్యవహారంపై దర్యాప్తు కొనసాగుతోంది. మిల్లర్ల మధ్య ఉన్న సంబంధాలు, ధాన్యం కొనుగోలు-బియ్యం విక్రయాల లావాదేవీలు, ఎఫ్‌సీఐకి సరఫరా చేసిన బియ్యం నాణ్యత తదితర అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారు."అధికారుల పాత్రపైనా ఆరా" ఈ స్కామ్‌లో మిల్లర్లతోపాటు సివిల్ సప్లై శాఖకు చెందిన అధికారుల ప్రమేయం ఏమైనా ఉందా అనే కోణంలోనూ సీఐడీ దర్యాప్తు చేస్తోంది. ప్రభుత్వ ధాన్యం మిల్లులకు కేటాయించడం నుంచి మిల్లింగ్, బియ్యం నిల్వలు, నాణ్యత పరిశీలన, ఎఫ్‌సీఐకి సరఫరా వరకు అనేక దశలలో అధికారులు పర్యవేక్షణ చేస్తారు. అలాంటప్పుడు ఇంత పెద్ద మొత్తంలో అక్రమాలు ఎలా జరిగాయి? తనిఖీలకు ముందే ఈ వ్యవహారం ఎందుకు గుర్తించబడలేదు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ ధాన్యాన్ని పక్కదారి పట్టించి సన్న బియ్యాన్ని బహిరంగ మార్కెట్‌లో విక్రయించి, తక్కువ ధరకు లభించే దొడ్డు బియ్యాన్ని ప్రభుత్వ సంస్థలకు సరఫరా చేశారనే ఆరోపణలు నిజమైతే, ఇది కేవలం మిల్లర్ల అక్రమాలకు మాత్రమే పరిమితం కాకుండా పర్యవేక్షణ వ్యవస్థలోని లోపాలను కూడా బయటపెట్టే అవకాశముంది. సీఐడీ దర్యాప్తు పూర్తయిన తర్వాత అసలు నిందితులు ఎవరు? అక్రమ లావాదేవీల వెనుక ఎవరెవరి పాత్ర ఉంది? ప్రభుత్వానికి ఎంత మేర నష్టం జరిగింది? అనే అంశాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## కాటారంలో నాథ్ సంకేత్ పత్తి పంట ప్రదర్శన




**కాటారం, లోకల్ గైడ్ :** కాటారం మండల కేంద్రంలోని గారేపల్లి గ్రామంలో రైతు మాచెర్ల శ్రీశైలం పత్తి చేనులో నాథ్ బయో-జీన్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో పంట ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాథ్ సంకేత్ బిటి -2పత్తి రకం గురించి రైతులకు వివరించారు, కంపెనీ ప్రతినిధి ఇప్పలపల్లి దేవేందర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది లోటు వర్షపాతం, ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకొని నాథ్ సంకేత్ బిటి -2 మంచి పంట దిగుబడి ఇచ్చిందన్నారు. గులాబీ రంగు పురుగు, రసం పీల్చే పురుగులను సమర్థవంతంగా తట్టుకుంటుందని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్ బొమ్మ సమ్మిరెడ్డి వివిధ గ్రామాల నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్




**కరకగూడెం, లోకల్ గైడ్ న్యూస్ :** రానున్న ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పిలుపునిచ్చారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆదేశాల మేరకు సోమవారం కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల స్థాయి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ శ్రేణులు ఎన్నికల కోసం సమష్టిగా కృషి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని, నవంబర్ 6లోగా ఓటరు నమోదుకు అర్హులైన వారితో దరఖాస్తులు చేయించాలని కోరారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయించేలా పట్టభద్రులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల కారణంగా భవిష్యత్తులో తలెత్తే నీటి ఎద్దడి, కరువు సమస్యలపై ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించాలని సూచించారు. నీటి పొదుపు, అందుబాటులో ఉన్న నీటి వనరుల సమర్థ వినియోగంపై ప్రజలకు వివరించాలని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజాప్రతినిధులు గుర్తించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా తాగునీరు, మౌలిక సదుపాయాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఎర్ర సురేష్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు చౌలం కేశవరావు, ఉపాధ్యక్షుడు కల్తి విజయ్, పద్మాపురం సర్పంచ్ తోలెం రమేష్, ఉపసర్పంచ్ పూజారి వెంకన్న, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జాడి శ్రీను, మాజీ ఉపసర్పంచులు కొమరం వెంకటేశ్వర్లు, బాడిష లక్ష్మీనారాయణ, మండల నాయకులు గొగ్గలి రవి, తోలెం కృష్ణ, సీనియర్ నాయకులు అత్తే సారయ్య, నక్క చంటి, బెజవాడ రాములు, వెంకట్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు, మహిళలు, యువకులు హాజరయ్యారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# తెలంగాణ స్టేట్ గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా టీ. కరుణాకర్ నియామకం

గ్రాడ్యుయేషన్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా టీ కరుణాకర్




**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** షాద్‌నగర్ :తెలంగాణ లెక్చరర్ల ఫోరం (టాఫీ) అనుబంధ సంఘమైన 'తెలంగాణ స్టేట్ గ్రాడ్యుయేషన్ అసోసియేషన్' వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షాద్‌నగర్ ఏఎంసీ డైరెక్టర్ టీ. కరుణాకర్ నియమితులయ్యారు. తెలంగాణ లెక్చరర్ల ఫోరం చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కత్తి వెంకటస్వామి, ఫోరం అధ్యక్షుడు రామకృష్ణల ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగింది.?షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన కరుణాకర్‌కు ఈ కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల పలువురు నాయకులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఈ పదవిలో సమర్థవంతంగా రాణిస్తూ, పట్టభద్రుల (గ్రాడ్యుయేట్ల) సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టీ. కరుణాకర్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అవకాశం కల్పించిన టీఎల్ఎఫ్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కత్తి వెంకటస్వామి, అధ్యక్షుడు రామకృష్ణలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తానని, గ్రాడ్యుయేట్ల సంక్షేమం మరియు అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ శ్రమిస్తానని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి రాష్ట్రంలోని అర్హులైన గ్రాడ్యుయేట్లందరూ వెంటనే ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని కరుణాకర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేయించుకుని, రాబోయే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో పట్టభద్రులు చురుగ్గా భాగస్వాములై తమ బాధ్యతను నెరవేర్చాలని ఆయన పిలుపునిచ్చారు.

## చలో హైదరాబాదుకు తరలిన మున్సిపల్ కార్మికులు




**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 26 (లోకల్ గైడ్ ) :** సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదు ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నాకు సుల్తానాబాద్ మున్సిపల్ తరలి వెళుతున్న వాహనాలను సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు మున్సిపల్ కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, కనీస వేతనం 42 వేల రూపాయలు ఇవ్వాలని, పని భద్రత, సామాజిక భద్రత కల్పించాలని, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని తదితర డిమాండ్లతో ఈ మహా ధర్నా జరుగుతుందని పెద్ద ఎత్తున కార్యక్రమంలో మున్సిపల్ సంఘం జిల్లా అధ్యక్షులు పాక మహేష్ మున్సిపల్ సంఘం అధ్యక్షులు న్యాతరి రమేష్, ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి సురేష్, లక్ష్మి, కలవల శీను, కొమ్మ గళ్ళ బాబు, సది, రాములు, రామ్మూర్తి, లక్ష్మణ్, అనిల్, కుమార్, సత్యం, మహంకాళి మల్లేష్, గంగవ్వ, సునీత, ఓదెలు, తదితరులు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## 64 కేసుల్లో నిందితుడైన రౌడీషీటర్‌పై పీడీ యాక్ట్

–గజా దొంగను చర్లపల్లి జైలుకు తరలింపు



**సైబరాబాద్, అక్టోబర్ 26 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వరుసగా ఆస్తి, శారీరక నేరాలకు పాల్పడుతున్న నేరస్థుడిపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ పీడీ యాక్ట్ (ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్) కింద చర్యలు తీసుకున్నారు. దేరంగుల రవి అలియాస్ గజా అలియాస్ గజా దొంగను 'గూండా'గా పరిగణించి చర్లపల్లి సెంట్రల్ జైలులో నిర్బంధించారు. జీడిమెట్లలోని సూరారం కాలనీ, దయానందనగర్‌కు చెందిన 24 ఏళ్ల దేరంగుల రవి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలను బెదిరించి దోపిడీలు, చోరీలు, ఇంటి దొంగతనాలు, వాహనాల చోరీలకు పాల్పడటంతో పాటు అడ్డుకునే వారిపై కత్తులు, ఇతర మారణాయుధాలతో దాడులకు పాల్పడినట్లు పేర్కొన్నారు. రాత్రివేళల్లో ఒంటరిగా ఉన్న ఇళ్లను గుర్తించి తాళాలు పగులగొట్టి బంగారం, వెండి ఆభరణాలు, విలువైన వస్తువులను దొంగిలించేవాడని తెలిపారు. అలాగే రోడ్లపై వెళ్లే వ్యక్తులను బెదిరించి నగదు, ఇతర విలువైన వస్తువులను లాక్కునేవాడని పోలీసులు పేర్కొన్నారు. 2008 నుంచి 2026 వరకు మొత్తం 64 క్రిమినల్ కేసులలో అతని ప్రమేయం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సూరారం పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించగా, తాజాగా పీడీ యాక్ట్ కింద నిర్బంధించారు.

## కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి

అభివృద్ధికోసం కలిసిరాని మంత్రి శ్రీహరి

రాష్ట్రంలో బిజెపి అధికారం ఖాయం




**నారాయణపేట అక్టోబర్ 26:** కేంద్రం నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతున్నదని పాలమూరు పార్లమెంట్ సభ్యులు డి కే అరుణ అన్నారుసోమవారం.నారాయణపేట జిల్లా మక్తల్ నియోజక వర్గం లోని కృష్ణ మండలం కేంద్రంలో కోటి 56 లక్షల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,మురాహరిదొడ్డిలో పది లక్షలతో నిర్మించిన మహిళ సంఘం భవనాన్ని ఎంపీ డీకే అరుణ ప్రారంబిం చారు.అలాగే మక్తల్ మండలం ఉప్పర్ పల్లిలో పంచాయితీ భవనం ప్రారంభం,నల్ల జానమ్మ ఆలయ ప్రహరికి భూమి పూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు పి ఎచ్ సి సెంటర్ ను,మహిళ సంఘం భవనాన్ని ప్రారంభించు కోవడం పట్ల అందరికి శు భాకాంక్షలు తెలిపారు. కృష్ణా మండల కర్ణాటక రాష్ట్ర సరిహద్దుల్లో ఉండ టం వల్ల వైద్య సేవలకు ఎక్కువగా కర్ణాటక రాష్ట్రాని కి వెళ్తుంటారన్నారు.ఆ ఇబ్బందులు లేకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వెంటనే ఆరోగ్య సేవలు ప్రారంభించాలన్నారు. జిల్లా వైద్య అధికారులు ప్రత్యేక చొరవ చూపి నిరం తరం సేవలు అందేలా చూడాలనీ ఆదేశించారు. జిల్లాలో పి ఎచ్ సి ,సి ఎచ్ సి అవసరాన్ని బట్టీ కేంద్ర ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపించడం జరిగింద న్నారు.విద్య, వైద్యానికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందనీ తెలిపారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం లో తెలంగాణ లో బీజేపీ అధికారంలోకి వస్తుందనీ ధీమా వ్యక్తం చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు.బి ఆర్ ఎస్,కాంగ్రెస్ రెండు ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల కూపం లోకి నెట్టివేశాయనీ విమర్శిం చారు.గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం సహకారం తోనేనని పునరుద్ఘా టించారు.కేంద్రం సహకారం లేకపోతే రాష్ట్ర ప్రభుత్వం అడుగు ముందుకు వేసే పరిస్తితి లేదన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వ యం తో పని చేస్తే అభివృ ద్ధి రెండు రెట్లు ముందుకు పోతుందన్నారు.కానీ పి ఎచ్ సి ప్రారంభోత్సవంలో మంత్రి వాకిటి శ్రీహరి వస్తారని అనుకున్నాను కానీ రాలేదనీ మక్తల్ అభివృద్ధి కోసం కేంద్రం నిధులు కావాలని, ఒక్క సారి కూడా మంత్రి శ్రీహరి అడగలేదనీ, సంప్రదించ లేదనీ అభివృద్ధిలో కలిసి రావడం లేదని దాంతో అభివృద్ధి. ఆశించిన స్థాయి లో లేదని విమర్శించారు. కలసి పని చేస్తే అభివృద్ధి సాధ్యం అవుతుందనీ అన్నారు.ఈ ప్రాంత అభి వృద్ధి కోసం కలసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్న వారు ముందుకు వస్తె కలసి అభివృద్ధి చేయవచ్చునని అన్నారు.కార్యక్రమంలో డి ఎం ఎచ్ ఓ శ్రీనివాస్, బీజేపీ నాయకులు పగడాకుల శ్రీనివాస్, జిల్లా బీజేపీ అధ్యక్షులు సత్య యాదవ్, జిల్లా బీజేపీ నాయకులు బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి,బలరాం రెడ్డి,లక్ష్మీ శ్యామ్ సుందర్, తిరుపతి రెడ్డి,బీజేపీ నాయకులు లలిత,మండల అధ్యక్షులు నర్సప్ప,మక్తల్ కౌన్సిలర్ రాజశేఖర్,సర్పంచ్ నాగేందర్,బీజేపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# యువతకు నైపుణ్య శిక్షణతో మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం

పెద్దపల్లి నియోజకవర్గంలో విద్యారంగ మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.70 కోట్లు ఖర్చు

టాస్క్ కేంద్రం ద్వారా గత ఏడాదిన్నరలో 2,600 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు

ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాలు, పరీక్షా ఫలితాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు




**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 26 (లోకల్ గైడ్) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.27 లక్షలతో చేపట్టిన అదనపు తరగతి గదుల రెనోవేషన్ పనులను, రూ.25 లక్షలతో ఏర్పాటు చేసిన టాస్క్ (టీ ఏ స్ కే ) ప్రాంతీయ కేంద్రం మరియు రూ. 2.50 లక్షలతో ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో నూతన వాటర్ ప్లాంట్ ను పెద్దపల్లిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ జిల్లాలోని యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పెద్దపల్లిలో టాస్క్ ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా శిక్షణ పొందిన అనేక మంది యువత ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. టాస్క్ కేంద్రం ద్వారా ఇప్పటివరకు కల్పించిన ఉద్యోగ అవకాశాలు, సాధించిన పురోగతికి సంబంధించిన వివరాలతో వారం రోజుల్లో శ్వేతపత్రం విడుదల చేస్తామని వెల్లడించారు.విద్యారంగ మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.70 కోట్లుపెద్దపల్లి నియోజకవర్గంలో విద్యారంగ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సుమారు రూ.70 కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. పాఠశాలల పునరుద్ధరణ, అదనపు తరగతి గదుల నిర్మాణం తదితర పనులు చేపడుతున్నామని, పెద్దపల్లి మండలంలోనే సుమారు రూ.14 కోట్లు ఖర్చు చేశామని వివరించారు.గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని, పిల్లలను ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చేర్పించడం పైనే దృష్టి పెట్టారని విమర్శించారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని తెలిపారు.ఈ విద్యా సంవత్సరంలో పెద్దపల్లి మండలంలో ప్రైవేట్ పాఠశాలల నుంచి సుమారు 600 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించినట్లు తెలిపారు. గతంలో పెద్దపల్లి జిల్లా విద్యా ఫలితాల్లో 32వ స్థానంలో ఉండగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేక శ్రద్ధతో చేపట్టిన చర్యల ఫలితంగా ప్రస్తుతం మొదటి స్థానానికి చేరుకుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఉన్నత అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు, లెక్చరర్లు విద్యాబోధన అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏటా సుమారు రూ.800 కోట్ల వ్యయంతో అల్పాహార పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. హరే రామ ట్రస్ట్ సహకారంతో అమలవుతున్న ఈ పథకం పేద విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు దోహదపడుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి ఇంటర్మీడియట్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జూనియర్ కళాశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియట్ దశ అత్యంత కీలకమని, ఈ సమయంలో అనేక ఆలోచనలు, ఆకర్షణల వల్ల చదువుపై దృష్టి మరలే అవకాశం ఉంటుందని అన్నారు. అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారిని సరైన మార్గంలో నడిపించాలని సూచించారు. విద్యతో పాటు క్రమశిక్షణ కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ప్రస్తుతం విద్యార్థులకు చదువుకునేందుకు మెరుగైన అవకాశాలు ఉన్నాయని, విద్యార్థి దశలో సమయాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదవాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ఇప్పటి నుంచే లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు.విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలకు చేరుకుని సమాజానికి సేవ చేయాలని, తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి సాధించే విజయంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, జిల్లా గర్వపడే స్థాయికి చేరుకోవాలని అన్నారు.కళాశాలల్లో విద్యార్థుల హాజరును కఠినంగా పర్యవేక్షించాలని, హాజరు నిబంధనలు పాటించని విద్యార్థులను పరీక్షలకు అనుమతించకూడదని సూచించారు. ఈ విషయంలో రాజకీయ నాయకుల నుంచి ఎలాంటి ఒత్తిళ్లు ఉండవని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆసుపత్రుల సేవల్లో గణనీయమైన మార్పుగత మూడేళ్లలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గణనీయమైన మార్పులు వచ్చాయని ప్రభుత్వ విప్ తెలిపారు. ఇటీవల పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి నాలుగు అవార్డులు లభించాయని పేర్కొన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన షాపింగ్ కాంప్లెక్స్ అద్దె ద్వారా వచ్చే ఆదాయం నేరుగా కళాశాలకు చేరేలా జిల్లా కలెక్టర్ గారితో కలిసి ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రుల వద్ద ఉన్న షట్టర్లను అద్దెకు ఇచ్చి వచ్చే ఆదాయాన్ని ఆసుపత్రుల అవసరాలకు వినియోగించేలా చూస్తున్నామని వివరించారు. పేద ప్రజలు విద్య, వైద్య సేవల కోసం ఇబ్బందులు పడకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవో, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, సింగిల్ విండో చైర్మన్ కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ ని విజయం చేయండి.

ఏఐసీసీ పరిశీలకులు రాంభూపాల్ రెడ్డి.

టీపీసీసీ ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి.







**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** సర్ ప్రక్రియలో జరిగిన ఓటు చోరిని నిరసిస్తూ నవంబర్ 1న ఛలో ఢిల్లీ ల కార్యక్రమం చేపట్టనున్నట్లు ఏఐసీసీ పరిశీలకులు రాంభూపాల్ , టిపిసిసి ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి తెలిపారు.సోమవారం నాడు నల్గొండ జిల్లా కేంద్రంలోని యాదవ సంఘ భవన్ లో నల్గొండ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సమావేశం నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత అధ్యక్షతన జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ మోదీ,అమిత్ షా, సిఇసి ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ లు కుట్ర పూరితంగా దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓటర్లను తొలగించారని ఇది దేశానికి ప్రజా సామ్యానికి గొడ్డలి పెట్టు అని అన్నారు.గత 12 సంవత్సరాల మోదీ పాలనలో దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు,ఆదివాసులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని దేశంలోని జంజి కూడా బి జె పి పాలనపై విసుగు చెందారని అందుకే ఓట్ చోరికి పాల్పడుతున్నారని విమర్శించారు. సి ఈ సి, ఈ డి లాంటి చట్టబద్ధమైన స్వతంత్ర్యంగా ఉండాల్సిన సి ఈ సి నీ కూడా దుర్వినియోగానికి పాల్పడిన మోడీ గద్దె దిగాల్సిందేనని వారు డిమాండ్ చేశారు. నవంబర్ 1న చలో ఢిల్లీ రాంలీలా మైదాన్ లో జరిగే మహా కూటమి (ఇండియా కూటమి) ర్యాలీకి జిల్లా నుంచి సుమారు 2000 మంది రావాలని పిలుపునిచ్చారు. సి ఈ సి జ్ఞానేష్ కుమార్ ను తక్షణం పదవి నుంచి తొలగించి భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ఓటును కాపాడుకుందాం - దేశాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో ఛలో ఢిల్లీ చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు జిల్లపల్లి పరమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బోడ స్వామి, టీపీసీసీ మేనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య,మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ చిలుకూరి బాలకృష్ణ, నల్గొండ జిల్లా వివిధ మండల పార్టీ అధ్యక్షులు గథగోని కొండయ్యా, లింగాల వెంకన్న,ఎడ్ల ప్రవీణ్, అల్లంపల్లి జానయ్య,గాయం శామ్ సుందర్ రెడ్డి,ఏదులపురి కృష్ణ,ఎల్లంపల్లి నరసింహ,మరల చంద్ర రెడ్డి,మేకల సాగర్ రెడ్డి,భీమనపల్లి సైదులు, మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ముంతాజ్ అలీ, అల్లంపల్లి నరసింహ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు మేకల రాజేందర్ రెడ్డి, పోసిరెడ్డి సంతోష్ రెడ్డి,కుకుడాల బాలకృష్ణ,గోపిశెట్టి రాంబాబు, ఏళ్ల రవీందర్ రెడ్డి,జిల్లా కార్యదర్శులు పగిళ్ళ రాజు,దామనూరి అశోక్,చర్లపల్లి గౌతమ్, చెవుగిని శ్రీనివాస్,కురుపాటి గణేష్, వేముల గోపీనాథ్,ఇందనూరి శ్రీను,సూర ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేటను కరువు జిల్లాగా ప్రకటించాలి

ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలి

రైతు రుణాలు రీషెడ్యూల్ చేయాలి

ధర్నాలో గవినోళ్ల శ్రీనివాస్ డిమాండ్






**నారాయణపేట అక్టోబర్ 26:** నారాయణపేట జిల్లా ను కరువు జిల్లాగా ప్రకటిం చాలని డిమాండ్ చేస్తూ టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు సమీపం లో సోమవారం మహాధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘం బండ ప్రాజెక్టు ఉన్న మక్తల్ నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించిన ప్పుడు, నారాయణపేట నియోజకవర్గాన్ని ఎందుకు కరువు ప్రాంతంగా ప్రకటించ డం లేదని ప్రశ్నించారు. రెండేళ్లు గడుస్తున్నా ఎమ్మె ల్యే చిట్టెం పర్ణిక రెడ్డి జిల్లా సమస్యలపై స్పందించడం లేదని విమర్శించారు. కరు వు పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఎకరాకు రూ.25 వేల చొప్పున రైతు లకు ఆర్థిక సాయం అందిం చాలని డిమాండ్ చేశారు. పంటల చివరి దశలోనైనా బోర్ల ద్వారా పంటలను కాపాడుకునేందుకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. రైతులు తీసుకున్న రుణాలను రీషె డ్యూల్ చేయడంతోపాటు ప్రత్యేకంగా కరువు రైతు బంధు ప్రకటించి ఆదుకో వాలని అన్నారు. పంటలు లేక ప్రజలు ఆర్థిక ఇబ్బందు లు ఎదుర్కొంటున్న నేప థ్యంలో రేషన్ దుకాణాల ద్వారా కారం పొడి, పప్పు, ఉప్పు, చింతపండు వంటి నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని కోరా రు. రానున్న ఎనిమిది నెల లపాటు రైతులకు, ప్రజలకు ప్రభుత్వం అండగా నిలవా లని అన్నారు. మహబూ బ్‌నగర్ జిల్లాలో సాగునీటి సమస్యలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని గవినోళ్ల శ్రీనివాస్ విమర్శిం చారు. కేసీఆర్‌ను ముఖ్య మంత్రిని చేస్తే పది లక్షల ఎకరాలకు నీళ్ల వస్తాయని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఆశించిన ప్రయోజనం దక్కలేదని విమర్శించారు. పాల మూరు ప్రాంతం నుంచి ఎంపీగా గెలిచిన తర్వాత కూడా సాగునీటి ప్రాజెక్టు లను పూర్తి చేయలేదని, పాలమూరు ప్రజలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. కేసీఆర్ తమను మోసం చేశారనే భావనతో కవితక్క ఆధ్వ ర్యంలో తెలంగాణ రక్షణ సేన ఏర్పడిందని తెలిపా రు. తమ పార్టీ అధికారం లోకి వస్తే ఉచిత విద్య, ఉచిత వైద్యం, సామాజిక న్యాయం అందిస్తామని పేర్కొన్నారు. ప్రతి బిడ్డకు కార్పొరేట్ పాఠశాలల్లోనూ ఉచిత విద్య అందించే బాధ్యత తీసుకుంటామని, యువతకు ఉపాధి కల్పిం చడంతోపాటు చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు లక్షల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తామని కవితక్క ప్రకటించినట్లు వివరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించా లని, అధికారులతో క్షేత్ర స్థాయి సర్వే నిర్వహించి కరువు పరిస్థితులపై వాస్తవ వివరాలు సేకరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షం లో రాబోయే రోజుల్లో ఎమ్మె ల్యే కార్యాలయాలు, మంత్రి నివాసాల ముట్టడికి తెలంగాణ రక్షణ సేన వెను కాడదని హెచ్చరించారు. మహాధర్నా అనంతరం నాయకులు, కార్యకర్తలు జిల్లా కలెక్టరేట్‌కు ర్యాలీగా బయలుదేరి వెళ్లి కలెక్టర్ కార్యాలయ ఏఓ అనిల్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. వినతి పత్రాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తప్పకుండా తీసుకె ళ్తానని ఏఓ హామీ ఇచ్చా రు. కార్యక్రమంలో మక్తల్ ఇంచార్జి సి హెచ్ వెంకటన్న కొడంగల్ ఇంచార్జి రాజా ప్రభాకర్, దామర్ గిద్ద అధ్యక్షులు నర్సింహ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మహిళా అధ్యక్షులు సంధ్యారాణి కొత్తపల్లి అధ్య క్షులు శివశంకర్, జిల్లా యువత అధ్యక్షులు మనోజ్ గౌడ్. నారాయణ రెడ్డి, తనిష్క వివిధ మండల నాయకులు పార్టీ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## షాద్‌నగర్ టౌన్ బీజేపీ అధ్యక్షుడిగా శ్రీనివాస్ చారి

పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తా శ్రీనివాస్ చారి



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** షాద్‌నగర్ బీజేపీ టౌన్ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాస్ చారి పార్టీ అధిష్ఠానానికి, నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు ఆయన కృతజ్ఞతలు ప్రకటిస్తూ, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.?ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ డి.కె. అరుణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్‌లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే తన ఎన్నికకు సహకరించి ప్రోత్సహించిన షాద్‌నగర్ బీజేపీ నాయకులు అందె బాబన్న, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డిలతో పాటు స్థానిక, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పట్టణాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తూ, నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని శ్రీనివాస్ చారి తెలిపారు.

## ముదిరాజుల రాజకీయ ప్రాతినిధ్యంపై యాదగిరిగుట్టలో కీలక చర్చ

-ఎమ్మెల్సీ స్థానాలపై సమాలోచన..

ముదిరాజుల హక్కుల సాధనకు కార్యాచరణపై దృష్టి



యాదగిరిగుట్ట, అక్టోబర్ 26 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో ఆదివారం ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. తెలంగాణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జగన్మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముదిరాజుల రాజకీయ, సామాజిక ప్రాతినిధ్యాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నుంచి మెరుగైన స్థాయికి తీసుకెళ్లే దిశగా చేపట్టాల్సిన కార్యాచరణపై సమావేశంలో సమాలోచనలు జరిగాయి. ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అలాగే హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించిన అంశంపై కూడా సమావేశంలో చర్చ సాగింది. ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి రాజకీయ ప్రాతినిధ్యం పెంచడం, తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగడం వంటి అంశాలపై కుల పెద్దలు, సంఘం ప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జగన్మోహన్, సంజన నరసింహ, బీసీఎఫ్ అధ్యక్షుడు చెన్న రాములు, క్రూర వెంకటయ్య, నర్సింగ్, సుప్రీంకోర్టు న్యాయవాది రమేష్, ఎల్బీనగర్ విగ్రహ పండుగ సాయన్న విగ్రహ కమిటీకి చెందిన సీతామాలక్ష్మి, సందుల కృష్ణ, తదితరులు పాల్గొనీ. ముదిరాజ్ సామాజిక వర్గం ఐక్యత, అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు.

## నవంబర్ 5న కారేపల్లి పశువుల సంత వేలం!

సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలానికి ఏర్పాట్లు.. నవంబర్ 3లోగా దరఖాస్తుల సమర్పణ



**కారేపల్లి, అక్టోబర్ 26 (లోకల్ గైడ్):** కారేపల్లి శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థాన ప్రాంగణంలో ప్రతి ఆదివారం నిర్వహించే పశువుల సంత లైసెన్స్ హక్కుల వేలానికి తేదీ ఖరారైంది. నవంబర్ 5వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పెదగోపాలచార్యులు వెల్లడించారు.నవంబర్ 3లోగా దరఖాస్తులు వేలంలో పాల్గొనాలనుకునే కాంట్రాక్టర్లు, వ్యాపారులు నవంబర్ 3వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు టెండర్ దరఖాస్తులను సమర్పించాలని ఈఓ సూచించారు. వేలం జరిగే నవంబర్ 5వ తేదీన ఉదయం 10:30 గంటలలోపు నిర్ణీత ధరావతు (డిపాజిట్) మొత్తాన్ని చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.పారదర్శకంగా వేలం ప్రక్రియ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో వేలం ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించనున్నట్లు ఈఓ పేర్కొన్నారు. వేలానికి సంబంధించిన పూర్తి వివరాలు, నిబంధనల కోసం కారేపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థాన కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు 9989257240 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

## తెలంగాణలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు జాబితా తయారీకి షెడ్యూల్ విడుదల

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ):** తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం, వరంగల్--ఖమ్మం--నల్గొండ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గాలకు 2027 మార్చిలో ద్వైవార్షిక ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నందున, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొత్తగా ఓటరు జాబితాల తయారీకి షెడ్యూల్ విడుదల చేశారు.

ముఖ్యమైన తేదీలు:

28-09-2026: ప్రజా ప్రకటన జారీ 15-10-2026: వార్తాపత్రికల్లో మొదటి పునఃప్రకటన 25-10-2026: రెండో పునఃప్రకటన 06-11-2026: ఫారం-18 దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ 25-11-2026: ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ 25-11-2026 నుంచి 10-12-2026 వరకు: అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ 25-12-2026: క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి గడువు 30-12-2026: తుది ఓటరు జాబితా ప్రచురణ గ్రాడ్యుయేట్ ఓటర్లకు ముఖ్య సూచనలు: ఇప్పటికే ఓటరు జాబితాలో పేరు ఉన్నవారు కూడా కొత్తగా ఫారం-18 ద్వారా దరఖాస్తు సమర్పించాలి. దరఖాస్తుతో పాటు అవసరమైన ధ్రువపత్రాల ధృవీకరించిన ప్రతులను జతచేయాలి. పాత ఓటరు జాబితాలో పేరు ఉండటం మాత్రమే అర్హతకు ఆధారం కాదు. దరఖాస్తులను శితెలంగాణ జజుూ అధికారిక వెబ్‌సైట్‌రి (ఫ్ట్రజూం://ఎవశీవశ్రీఖఅస్త్రుఱఖు.అఱఎ.ఱఅ/?బ్ఎబింశీబతీఎవ=ఎష్ట్రఫ్‌స్త్రజ్.ఎశీఎ) ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు. లేదా సంబంధిత ఎన్నికల నమోదు అధికారి (జు=ూ), సహాయ ఎన్నికల నమోదు అధికారి (ూజు=ూ), నియమిత అధికారులకు వ్యక్తిగతంగా లేదా పోస్టు ద్వారా అందజేయవచ్చు.

## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి



**అదిలాబాదు లోకల్ గైడ్ అక్టోబర్ 26 :** జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్లు చిత్రు, రాజేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష. పాల్గొన్న డిఆర్ఓ స్రవంతి, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి సోనియా, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, కుల సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు

## అభివృద్ధికి ఆటంకం లేకుండా ప్రజా సమస్యలను పరిష్కరించాలి



**గండిపేట, అక్టోబర్ 26 (లోకల్ గైడ్):** షేక్‌పేట్ నాలా, సీబీఐటీ కారిడార్, మణికొండ పైప్‌లైన్ రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను పర్యావరణ హితంగా, ప్రజలకు ప్రయోజనం చేకూరేలా చేపట్టాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలు చూపాలని విజ్ఞప్తి చేశారు.

మై హోమ్ అవతార్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్య

మార్చి 2026లో ఈ ప్రాజెక్టులకు కాంట్రాక్టులు కేటాయించిన నేపథ్యంలో, మై హోమ్ అవతార్ జంక్షన్ వద్ద పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీపై స్థానికంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పరిసర ప్రాంతాల్లోని ఎత్తైన భవనాల్లోకి భవిష్యత్తులో సుమారు రెండు లక్షల మంది అదనపు నివాసితులు చేరే అవకాశముండటంతో ట్రాఫిక్‌పై మరింత ఒత్తిడి పెరగవచ్చని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టు రూపకల్పనలోనే తగిన మార్పులు, ప్రత్యామ్నాయ మార్గాలపై అధ్యయనం చేయాలని సూచించారు. మై హోమ్ అవతార్ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ లేదా గ్రేడ్ సెపరేటర్ నిర్మాణ సాధ్యాసాధ్యాలను పరిశీలించడంతో పాటు, ఫ్రీ లెఫ్ట్ టర్న్‌లు, యూటర్న్‌ల సమన్వయం, ట్రాఫిక్ సిగ్నల్ల మెరుగైన నిర్వహణ, ప్రత్యామ్నాయ లింక్ రోడ్ల ఏర్పాటు వంటి అంశాలపై సమగ్ర అధ్యయనం చేయాలని కోరారు.

ముష్కిన్ చెరువు పరిరక్షణకు ప్రాధాన్యత

మణికొండ పైప్‌లైన్ రోడ్డు విస్తరణ నేపథ్యంలో ముష్కిన్ చెరువు పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని నాయకులు సూచించారు. చెరువు సరిహద్దులు, చట్టబద్ధమైన బఫర్ జోన్‌కు ఎలాంటి భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని, పర్యావరణ నిబంధనలకు అనుగుణంగా పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అలాగే శాస్త్రీయ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి మురుగునీరు చెరువులోకి చేరకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఫొటోలకే పరిమితం కాకుండా పరిష్కారాలపై దృష్టి

ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు స్పందించడం అవసరమే అయినప్పటికీ, క్షేత్రస్థాయిలో సమస్యలను అధ్యయనం చేసి పరిష్కార మార్గాలను సూచించడం మరింత ముఖ్యమని బీఆర్ఎస్ నాయకులు అభిప్రాయపడ్డారు. మీడియా కథనాల ప్రకారం, కొన్ని సమస్యలపై స్థానిక నాయకులు, నివాసితులు ఎమ్మెల్యేను కలిసి ఫొటోలు దిగడం కంటే సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడమే ప్రజాసేవకు నిజమైన కొలమానమని పేర్కొన్నారు.అమలు సంస్థ భూసేకరణతో పాటు ఇతర ప్రక్రియలను కొనసాగిస్తున్న సమయంలో ప్రాజెక్టు వివరాలను సమగ్రంగా పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు తగ్గించే ఆచరణ సాధ్యమైన సూచనలు అందించాలని కోరారు. సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే ప్రాజెక్టు వ్యయం పెరగడంతో పాటు పనులు ఆలస్యమయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.ప్రజా ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణకు సమాన ప్రాధాన్యతనిస్తూ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## కొమురం భీమ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**గంజాయి, సారా సాగుకు దూరంగా ఉండాలి: ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాదులోకల్ గైడ్ అక్టోబర్ 26 :** జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ సమీపంలోని కొమురం భీమ్ విగ్రహం వద్ద ఆయన 86వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆదివాసి నాయకులు పాల్గొని కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాంజీ గోండు విగ్రహానికి అతిథులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు ఆదివాసీ సంప్రదాయాలతో పూజ కార్యక్రమాలు నిర్వహించి కలెక్టర్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొమురం భీమ్ కేవలం ఆదివాసులతో పాటు మొత్తం జిల్లాకే మంచి మార్గదర్శి అని, ఆయన కోరుకున్న 'జల, జంగల్, జమీన్' సాధన కోసం అందరం పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోడు పట్టాలు, రైతు భరోసా, ఐటీడీఏ ఆధ్వర్యంలోని ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ ఫలాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే పిల్లలను బడికి క్రమం తప్పకుండా పంపాలని, మూఢనమ్మకాలకు పోకుండా ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఏడాది ఎల్నినో ప్రభావం ఉన్నందున నీటి సంరక్షణ అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ జల సంరక్షణకు ప్రాధాన్యతనిచ్చి, ఇంకుడు గుంతలు, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ వంటి పద్ధతుల ద్వారా నీటిని వృథా చేయకుండా కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, కొమరం భీమ్ ఆశయ సాధనే లక్ష్యంగా జిల్లాలో గిరిజన సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణలో ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, అధికారులు, గిరిజన నాయకులు సమన్వయంతో పనిచేసి సంక్షేమ ఫలాలను అర్హులందరికీ చేరవేయాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా బడికి పంపాలని, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను సద్వినియోగం చేసుకుని పిల్లలను చదివిస్తే వారు ప్రపంచంతో పోటీపడే స్థాయికి ఎదుగుతారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడకుండా వైద్య సేవలందించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని, రిమ్స్ ఆసుపత్రితో పాటు గిరిజనుల కోసం ప్రత్యేకంగా అనువాదకులను (ట్రాన్స్‌లేటర్స్) సైతం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. చిన్నచిన్న సమస్యలను రాయి సెంటర్లు పోలీస్ స్టేషన్ల ద్వారా అక్కడికక్కడే పరిష్కరించుకోవాలని సూచించారు. సారా తయారీ, విక్రయాలు, గంజాయి సాగు చట్టరీత్యా నేరమని, గంజాయి పండించినా, రవాణా చేసినా కఠిన శిక్షలు తప్పవని, ఇటీవల కాలంలో కొందరికి జైలు శిక్షలు పడినట్లు ఉదాహరణలతో వివరించారు. కావున ఆదివాసీ యువత చెడు అలవాట్లకు బానిసకాకుండా, గంజాయి సాగుకు దూరంగా ఉంటూ తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ అనూష మాట్లాడుతూ, ఆదివాసులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే కొమురం భీమ్ కు మనం ఇచ్చే నిజమైన నివాళులు అన్నారు. ప్రతి ఒక్కరు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని, మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ జీవన్ రెడ్డి, ఆదివాసీ నాయకులు రామ్ కిషన్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గిరిజనులు, తదితరులు పాల్గొన్నారు.

## బాసర ఐఐఐటిలో నీటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు

**రెండు, మూడు రోజుల్లో విద్యార్థులకు భౌతిక తరగతులు ప్రారంభిస్తాం:**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



**అదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 26, -నిర్మల్** బాసర ఐఐఐటి (ఆర్జియుకేటీ)లో విద్యార్థులకు నీటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బాసర ఐఐఐటి ను సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఐఐఐటి లో విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది కలిపి పదివేల మంది వరకు ఉంటారని, వారికి తాగునీరు, రోజువారి అవసరాల నిమిత్తం ప్రతి రోజూ దాదాపు15 లక్షల లీటర్ల వరకు నీరు కావాలని అన్నారు. గోదావరి నది వద్ద ప్రత్యేకంగా ఐఐఐటి కోసం 60 హెచ్ పి సామర్థ్యం గల మూడు మోటార్లు అందుబాటులో ఉండగా, వాటిలో ప్రస్తుతం ఒకటి పూర్తిస్థాయిలో పని చేయగా, రెండు పనిచేయడం లేదని అన్నారు. ఈ విషయం తమ దృష్టికి రాగానే రెండు మోటార్ల మరమ్మత్తుల కొరకు 8 లక్షల రూపాయలను కేటాయించినట్లు వివరించారు. ఇప్పటికే సంబంధిత సాంకేతిక నిపుణుల బృందం ఇంటెక్ వెల్ ను సందర్శించిందని తెలిపారు. పది రోజుల్లోనే రెండు మోటార్లను బాగు చేసి నీటి సరఫరాకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న ఒక మోటారు దాదాపు రోజుకు 25 లక్షల లీటర్లను సరఫరా చేయగలదని వివరించారు. ఈ నీరు ఐఐఐటి రోజువారీ అవసరాలకు సరిపోతుందని చెప్పారు. పెరుగుతున్న నీటి అవసరాలు, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మరొక నూతన మోటార్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఐఐఐటి అవసరాలకు ఇంకనూ నీరు అవసరమైతే రోజుకు 10 లక్షల లీటర్ల నీటిని సరఫరా చేయగలిగే సామర్థ్యం ఉన్న గ్రామపంచాయతీ ఇంటెక్ వెల్ నుంచి 1.3 నుంచి 1.5 ఎంఎల్ డి నీటిని అందిస్తామని అన్నారు. అంతేకాకుండా గ్రామపంచాయతీ నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు. ఐఐఐటి ప్రాంగణంలో 29 ఎకరాల విస్తీర్ణంలో నీటి నిల్వ కుంట అందుబాటులో ఉందని, దాని ద్వారా కూడా ఐఐఐటి అవసరాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ప్రస్తుతం ఆ కుంటను శుభ్రం చేసి మరింత మెరుగ్గా అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం నీటి అవసరాలకు ఎటువంటి ఇబ్బందులు లేవని, విద్యార్థులకు రెండు, మూడు రోజుల్లోనే భౌతిక తరగతులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వెంటనే భౌతిక తరగతులు ప్రారంభించేలా సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు రోజువారి నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు. నీరు తగినంత లభ్యంగా ఉందని, నీటి సరఫరా లోనే కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, ఇబ్బందులను తొలగించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతకుముందు గోదావరి నది వద్ద గల ఐఐఐటికి నీటిని సరఫరా చేసే ఇంటెక్ వెల్ ను పరిశీలించారు. నీటి సరఫరా కు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రెండు మోటార్లకు అవసరమైన పరికరాలను తెప్పించి, వీలైనంత త్వరగా మరమ్మతులను పూర్తిచేయాలని అన్నారు. ఆ తర్వాత ఐఐఐటి ప్రాంగణంలోని నీటి కుంటను, పంపు హౌస్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, గ్రిడ్ డిఈఈ, ఈఈ లు రాజేశ్వర్ రావు రాఘవేంద్ర రెడ్డి, తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపిడివో దేవేందర్ రెడ్డి, ఐఐఐటి డీన్ లు మహేష్, విఠల్, విద్యార్థి సంక్షేమ అధికారి నాగరాజు, సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా వాల్మీకి జయంతి

**పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు.**





అదిలాబాద్ లోకల్ అక్టోబర్ 26 నిర్మల్ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ఒక బోయవాడు గొప్ప కవిగా ఎలా మారాడో వాల్మీకి జీవితమే ఉదాహరణ అని చెప్పారు. ఆయన వల్లనే రామతత్వం అందరికీ బోధపడిందని, ఆయన రచించిన ఏడు కాండాల రామాయణం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. ఆయన జీవితాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో డిప్యూటీ కలెక్టర్ రాకేష్, బిసి అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, డిఈవో భోజన్న, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎల్డిఎం రామ్ గోపాల్, సహాయ బిసి అభివృద్ధి అధికారి సత్యనారాయణ రెడ్డి, జిల్లా వాల్మీకి సంఘ ప్రతినిధులు ఆకుల సుదర్శన్, వేల్పుల మల్లేష్, ఎండపల్లి అశోక్, ఆకుల రాజేశ్వర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 26, నిర్మల్ :** భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం బాసర మండలంలోని మధాపూర్ గ్రామంలో జరుగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత అధికారుల నుంచి గ్రామంలో చేపట్టిన రీసర్వే గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ, సర్వే శాఖల సిబ్బంది తప్పనిసరి క్షేత్రస్థాయి సర్వే సమయంలో అందుబాటులో ఉండాలన్నారు. సర్వే నిర్వహణకు సంబంధించిన రైతులకు సమాచారం ముందుగానే అందించాలన్నారు. సంబంధిత కమతాల రైతులంతా సర్వే సమయంలో అందుబాటులో ఉండేలా చూడాలని వివరించారు. సర్వే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా చేపట్టాలని తెలిపారు. ఈ పరిశీలనలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపిడివో దేవేందర్ రెడ్డి, రెవెన్యూ, సర్వే అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక

## సింగూరు జలాశయం నుంచి రోజు విడిచి రోజు బల్క్ నీటి సరఫరా

నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ ఎస్. స్వప్న



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, (లోకల్ గైడ్) :** ఎల్‌నినో ప్రభావంతో సింగూరు జలాశయంలో నీటిమట్టం తగ్గుతున్న నేపథ్యంలో, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బల్క్ నీటి సరఫరాను రోజు విడిచి రోజు అందించాలని నిర్ణయించినట్లు బాన్సువాడ మిషన్ భగీరథ గ్రిడ్ కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్. స్వప్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాలకు, 29న బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాలకు బల్క్ నీటిని సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజలు తాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, నీటి వృథాను అరికట్టాలని సూచించారు. అలాగే, అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ నీటి వనరులను ముందుగానే సిద్ధం చేసుకోవాలని కోరారు. నీటి కొరతను అధిగమించేందుకు ప్రజలందరూ సహకరించాలని ఈఈ ఎస్. స్వప్న విజ్ఞప్తి చేశారు.

## కొనసాగుతున్న లయన్స్ క్లబ్ నిత్య 'అన్నదానం'



**నారాయణపేట అక్టోబర్ 26 :** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమములో భాగంగా సోమవారం వారం నాటికి 117 రోజులకు చేరింది. ఈ రోజు లయన్ హారినారాయన భట్టడ,రవికుమార్ అన్నదానం స్పాన్సర్ చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని సత్యనారా యణ స్వామి చౌరస్త వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబిం చారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు. ఈ కార్యక్ర మంలో లయన్స్ సరిత బట్టాడ్ , శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వీఓ బిల్డింగ్‌కు సర్పంచ్ మోతి వీరస్వామి శంకుస్థాపన!

రొట్ట మాకురేవులో నిర్మాణ పనులకు శ్రీకారం.. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు



**కారేపల్లి, అక్టోబర్ 26 (లోకల్ గైడ్ న్యూస్) :** కారేపల్లి మండలం రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రొట్ట మాకురేవు గ్రామంలో వీఓ బిల్డింగ్ నిర్మాణానికి సర్పంచ్ వీసాం మోతి వీరస్వామి శంకుస్థాపన చేశారు. గ్రామంలో మహిళా సంఘాల కార్యకలాపాలకు అవసరమైన వసతుల కల్పనలో భాగంగా చేపట్టిన ఈ నిర్మాణ పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలను బలోపేతం చేయడంతో పాటు, వారి సమావేశాలు నిర్వహించేందుకు భవనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు. వీఓ బిల్డింగ్ నిర్మాణం పూర్తయితే మహిళా సంఘాల సమావేశాలకు, ఇతర సమూహ కార్యకలాపాలకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇసం రవికుమార్, ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ, వార్డు సభ్యుడు ఇర్ప నరసింహారావు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు అడ్డగోడ ఐలయ్య, గ్రామ పెద్దలు బొర్రా స్వామి, ఇర్ప పగడయ్య, వీఓ అధ్యక్షురాలు కుంజ రాధ, చీమల లక్ష్మి, ఇర్ప సువాసిని తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, (లోకల్ గైడ్) :** కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి రచించిన రామాయణం భారతీయ సంస్కృతి, నైతిక విలువలు, ధర్మం, మానవతా సూత్రాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహర్షి వాల్మీకి జీవితం, ఆయన బోధనలు సమాజానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజంలో నైతిక విలువలు, సమానత్వం, మానవతా భావాలను పెంపొందించుకోవాలని సూచించారు. మహనీయుల జీవిత చరిత్రలు, వారి బోధనలను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి. విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, (జెడ్పీ సీఈఓ) చందర్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి నర్సయ్య, సహాయ బీసీ అభివృద్ధి అధికారి మామిండ్ల చక్రధర్, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు నీల నాగరాజు, ఎంబీసీ నాయకులు శ్రీనివాస్, జనార్ధన్, గణేశ్ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా రోలర్ స్కేటింగ్ పోటీల్లో నారాయణ విద్యార్థుల ఘన విజయం



**ఖమ్మ, అక్టోబర్,26; లోకల్ గైడ్ :** ఖమ్మం జిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ కమ్ సెలెక్షన్ ట్రయల్స్‌లో నారాయణ స్కూల్ ఖమ్మం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మొత్తం 14 పతకాలు సాధించారు . నవంబర్ లో జరిగే రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో పాల్గొంటారు . విద్యార్థులు దార.మిదిలేష్ రెండు సిల్వర్ , ఒక బ్రాంజ్ మెడల్స్ బాను తేజ -- ఒక గోల్డ్ , రెండు సిల్వర్ మెడల్స్ , దుర్గం వియాన్ – సిల్వర్ మరియు బ్రాంజ్ మెడల్స్ బెజగం విశ్వ కార్తిక్ , మూడు గోల్డ్ మెడల్స్ అదేవిధంగా మహమ్మద్ అర్మాన్ ఖాన్ – ఒక గోల్డ్ మరియు రెండు సిల్వర్ మెడల్స్ సాధించడం జరిగింది . విద్యార్థులు తమ ప్రతిభ, క్రమశిక్షణ , పట్టుదలతో ఈ విజయాన్ని సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జి.నవీన్ కుమార్ విజేతలను అభినందించి , భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో పీఈటీలు చందు,పావని మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు .

## ప్రజావాణి అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

జల, విద్యుత్ సంరక్షణకు పెద్దపీట వేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాదు లోకల్ గైడ్ అక్టోబర్ 26 :** జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్వయంగా ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను అధికారులు తక్షణమే పరిష్కరించాలని, ఆయా శాఖల





అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు సత్వర న్యాయం అందించాలన్నారు. ఈ ప్రజావాణిలో విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, భూసమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించి జిల్లా, మండల స్థాయిల్లో 66 ఫిర్యాదులు, వినతులను రావడం జరిగిందని వెల్లడించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ అధికారులతో జల, విద్యుత్ సంరక్షణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నీటి సంరక్షణ, విద్యుత్ ఆదా అంశాలపై అన్ని శాఖల అధికారులు, ప్రైవేట్ నివాసాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లు, జీపీ భవనాలు, ప్రైవేట్ రెసిడెన్షియల్స్‌లో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. పీఎం సూర్యఘర్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే 3 కిలోవాట్ల సిస్టమ్‌కు రూ. 78,000 వరకు సబ్సిడీతో పాటు బ్యాంక్ లోన్ సదుపాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ నిధులను వెచ్చించేటప్పుడు ప్రథమ ప్రాధాన్యత తాగునీరు, ఆ తర్వాత శానిటేషన్, వాటర్ కన్జర్వేషన్, ఎనర్జీ కన్జర్వేషన్ పనులకు కేటాయించాలని స్పష్టం చేశారు. తగిన అనుమతులు లేకుండా కొత్త బోర్వెల్స్ తవ్వరాదని, బోరుబావులు, రూఫ్‌టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ల ఏర్పాటును తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. వాహనాలు కడగడానికి పైపులు వాడకుండా, తడి గుడ్డను ఉపయోగించి నీటి వృథాను అరికట్టాలని, అలాగే వృథా అయ్యే నీటిని గార్డెనింగ్‌కు మళ్లించాలని సూచించారు. కార్యాలయాల్లో ఏసీ ఉష్ణోగ్రతలను 24 నుండి 25 డిగ్రీల సెల్సియస్ మధ్యలో ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి కార్యాలయంలో నీటి, విద్యుత్ సంరక్షణ పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా ఒక నోడల్ అధికారిని నియమించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, ఎస్.రాజేశ్వర్, డిఆర్ఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి ఏబీవీపీ డిమాండ్

**నారాయణపేట అక్టోబర్ 26 :** చీఫ్ ఎలక్షన్ కమిషన్ కు వ్యతిరేకంగా ఆందోళన చేసిన ప్రభుత్వ ఉద్యోగు లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏ బి వి పి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నారాయణపేట నగర శాఖ ఆధ్వర్యంలో ప్రజావాణిలో అసిస్టెంట్ కలెక్టర్ కు ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. ఈనెల 10వ తేదీ శనివారం అంబేద్కర్ చౌరస్తాలో కొంతమంది ఉపాధ్యాయు లు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని 2024 , ఆ తర్వాత జరిగిన ఎలక్షన్లను రద్దు చేయాలని, ఈ వి ఎం లకు బదులుగా బ్యాలెట్ పేపర్ వాడాలని నిరసనలు చేశారు. ఈ వి ఎం లు సరిగ్గానే పనిచేస్తు న్నాయని మాక్ పోలింగ్ నిర్వహించి సర్టిఫై చేసిన ఉపాధ్యాయులే నిరసనలు తెలపడం పూర్తిగా రాజ్యాం గానికి, చట్టానికి విరుద్ధ మైనటువంటి చర్య అని తెలిపారు. ప్రభుత్వ ఉపా ధ్యాయులై ఉండి రాజ్యాం గం ద్వారా స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సి ఈ సి నే వ్యతిరేకించడం తీవ్రమైన నేరం అన్నారు. దేశాన్ని తీర్చిదిద్దే ఉపాధ్యాయులే దేశ వ్యతిరేకులుగా మారా రు అన్నారు. దేశభక్తి నూరు పోసే ఉపాధ్యాయులు ఇప్పుడు దేశ వ్యతిరేకత్వా న్ని విద్యార్థులలో దేశ వ్యతిరేక భావజాలాన్ని నూరిపోస్తున్నారన్నారు. అంబేద్కర్ ని కించపరిచే విధంగా ఈ యొక్క ఉపా ధ్యాయులు ఆ యొక్క అంబేద్కర్ ముంగిటనే నిరసన కార్యక్రమం చేయ డం అన్నది చాలా బాధాకర విషయం అన్నారు. తక్షణమే ఆ ఉపాధ్యాయు లు ఎన్నికల సమయంలో ఎక్కడైతే విధులు కొనసా గించారో అక్కడ వీళ్ళు చెప్పినట్టే బై ఎలక్షన్లు పెట్టేసి నూతన రాజకీయ నాయకులను ఎన్నుకునే విధంగా దోహదపడా లన్నారు. మక్తల్ మండలంలో ఉపాధ్యా యుడు విద్యార్థులతో ప్లే కార్లు పట్టించి క్యాబినెట్ మినిస్టర్లను



రాజీనామా చేయాలని విద్యార్థుల్లో దేశ వ్యతిరేక బావజాలాన్ని పెంపొందించినప్పటికీ ఆ యొక్క ఉపాధ్యాయునిపై ఎలాంటి చర్య లేకపోవడం తోనే నేడు ఇంత మంది ఉపాధ్యాయులు కూడా ఇలాంటి నిరసన కార్యక్ర మానికి పాల్పడడం అనేది జరిగిందన్నారు. దేశద్రోహా నికి పాల్పడినటు వంటి ఉపాద్యాయులు సూర్య చంద్ర,రెడ్డప్ప ,బాలాజీ, హైమావతి,వెంకటప్ప , భీమయ్య, అశోక్, వాలియా నాయక్, వెంకట్ నాయక్ మొదలగు ఉపా ధ్యాయులపై తక్షణమే చర్యలు తీసుకొని రాజ్యాం గ విలువలను కాపాడాలని లేదంటే రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమం ఉధృతం గా చేస్తామని హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సతీష్‌సాయి కాలేజ్ ప్రెసిడెంట్ రోహిత్, సందీప్, రవి, మురళి, అశోక్, ప్రసాద్, మొదలగు ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ 12.వినతి పత్రం ఇస్తున్న ఏ బి వి పి నాయకులు

## లయన్స్ క్లబ్ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆమనగల్లు ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు



**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 26:** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, రామ్‌రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణంలోని రామ్‌రెడ్డి దృష్టి కేంద్రంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆమనగల్లు ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగిన లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు పేద ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదలు, వృద్ధులు, దృష్టిలోపంతో బాధపడుతున్న వారిని గుర్తించి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి కంటి శస్త్రచికిత్సలు చేయించడం గొప్ప సేవా కార్యక్రమమని అన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకోవాలని, నేత్రదానం ద్వారా మరొకరికి చూపును ప్రసాదించే అవకాశం ఉందని పేర్కొన్నారు. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, కనీసం ఆరు నెలలకు ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు కంటి సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదలకు సేవలందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ శిబిరంలో కంటి వైద్యులు చంద్రశేఖర్ 65 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 16 మందిని కంటి శస్త్రచికిత్సల నిమిత్తం రామ్‌రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రికి తరలించినట్లు క్లబ్ ప్రజాసంబంధాల అధికారి పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్లు ఎం. చంద్రశేఖర్, జూలూరి రమేష్, నటరాజ్ యాదయ్య, క్లబ్ కోశాధికారి గంప శ్రీను, సభ్యులు రాము, కొండల్ రెడ్డి, పాండు రెడ్డి, ప్రజాసంబంధాల అధికారి పాషా, లియో క్లబ్ అధ్యక్షుడు శ్యామ్, ఆసుపత్రి సిబ్బంది శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

ఇందిరమ్మ ఇళ్ల మార్కౌట్, విజిబి--జీ రామ్ జీ పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, (లోకల్ గైడ్) :** కామారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 79 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్. వై. గిరి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్, జిల్లా రెవెన్యూ అధికారి పాండు తదితరులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మార్కౌట్, విజిబి--జీ రామ్ జీ పనులను త్వరగా పూర్తి చేయాలి ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ అన్ని మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మార్కౌట్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే విజిబి--జీ రామ్ జీ పథకం కింద చేపట్టిన పనులను ప్రతి చోటా 20 నుంచి 30 మంది కూలీలతో నిర్వహించి, పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించకుండా, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

## దామరగిద్ద మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి: టిడిపి



**నారాయణపేట అక్టోబర్ 26:** ఎల్ నినో ప్రభావంతో భూగర్భ జలాలు అడుగం టిపోయి బోరుబావిలలో నీరు లేక వర్షాలు లేక రైతు లు వేసిన పంటలు పత్తి వరి జొన్న పెసర మినుము తదితర పంటలు ఎండి పోయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లినది కాబట్టి దామ రగిద్ద మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులకు పంట నష్టపరి హారము ఎకరనికీ 30వేల రూపాయలు పరిహారం ప్రభుత్వం ఇచ్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో ఎండిఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ హడాక్ కమిటీ మెంబర్ రాములు యాదవ్ మండల పార్టీ అధ్యక్షుడు లింగారేడ్డిపల్లి సర్పంచ్ మొగులప్ప వీరన్న గౌడ్ నారాయణ గౌడ్ కాసిం నరసప్ప రచప్ప కిష్టప్ప కనకప్ప ప్రవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పురోగతి, క్లెయిమ్స్, అభ్యంతరాలపై సమీక్ష





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, (లోకల్ గైడ్) :** తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి హైదరాబాద్, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ూ×=) పురోగతితో పాటు క్లెయిమ్స్, అభ్యంతరాల స్థితిగతులను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఐఏఎస్, సంబంధిత అధికారులకు నిర్దేశించిన మార్గదర్శకాలు సూచనలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్. వై. గిరి, ప్రో డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ఎన్నికల సూపరింటెండెంట్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 194 దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ లోకల్ గైడ్ జిల్లా బ్యూరో కలెక్టరేట్ :** వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఎన్ ఐ సి హాలు లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, అదనపు కలెక్టర్ వెంకటాచారి ల తో కలిసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 94 దరఖాస్తులను స్వీకరించిన కలెక్టర్, ప్రజల సమస్యలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు సూచించారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తుకు ప్రాధాన్యతనిస్తూ, పెండింగ్‌లో ఉన్న అర్జీలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

# వృత్తి నైపుణ్య శిక్షణ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

నవంబర్ 1 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభం

**శంషాబాద్, ( లోకల్ గైడ్ ):** శంషాబాద్ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ స్వయం ఉపాధి కోర్సుల్లో తక్కువ ఫీజుతో శిక్షణ అందించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి ఎస్. స్వర్ణలత ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో ఉన్న శంషాబాద్ మినీ స్టేడియం భవనంలో ఈ శిక్షణ కేంద్రం నిర్వహించబడుతోందన్నారు. ఇప్పటికే 12 బ్యాచ్‌ల శిక్షణ విజయవంతంగా పూర్తయిందని తెలిపారు.

శిక్షణ కోర్సుల వివరాలు:

1. బ్యూటీషియన్: మూడు నెలలు -- ఫీజు రూ.1,500 -- అర్హత: 7వ తరగతి ఉత్తీర్ణత.
2. ఫ్యాషన్ డిజైనింగ్/టైలరింగ్: మూడు నెలలు -- ఫీజు రూ.1,500 -- అర్హత: 7వ తరగతి ఉత్తీర్ణత.
3. ఎం.ఎస్. ఆఫీస్: మూడు నెలలు -- ఫీజు రూ.1,000 -- అర్హత: 10వ తరగతి ఉత్తీర్ణత లేదా ఫెయిల్.

పై కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, 2026 నవంబర్ 1వ తేదీ నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలు, దరఖాస్తుల కోసం కేంద్ర ఇన్‌చార్జి పి. అశోక్ రెడ్డిని 9440946083 నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు. కోర్సులు పూర్తిచేసిన వారికి సెట్విన్ సంస్థ ద్వారా పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు జిల్లా యువజన, క్రీడాల అధికారి పేర్కొన్నారు.

ఎస్. స్వర్ణలతజిల్లా యువజన మరియు క్రీడల అధికారి,రంగారెడ్డి జిల్లా.

# పోలీస్ అకాడమీలో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

వ్యక్తిత్వ పరివర్తన, ధర్మం, మానవీయ విలువలకు మహర్షి వాల్మీకి జీవితం స్ఫూర్తిదాయకం





**గండిపేట, అక్టోబర్ 26 (లోకల్ గైడ్):** మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని రాజేంద్రనగర్ పరిధిలోని ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో సోమవారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిష్ట్, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి డిప్యూటీ డైరెక్టర్ కె.ఆర్.కె. ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్లు యార్లగడ్డ రాంబాబు, నరహరి, డీఎస్పీలు పీజీ రెడ్డి, ఆదూరి శ్రీనివాసరావు, ఎన్. రామారావు, తిరుపతి శ్రీరాములు తదితరుల ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా మహర్షి వాల్మీకి జీవిత చరిత్ర, ఆదికావ్యమైన రామాయణ రచన, ఆయన బోధించిన నైతిక విలువలు, సమాజానికి అందించిన సందేశాల గురించి అధికారులు ప్రసంగించారు. వ్యక్తిత్వ పరివర్తన, ఆత్మపరిశీలన, ధర్మబద్ధమైన జీవనం, మానవీయ విలువలకు మహర్షి వాల్మీకి జీవితం నిదర్శనమని పేర్కొన్నారు. రామాయణం ధర్మం, కర్తవ్యనిష్ఠ, త్యాగం, సేవాభావం వంటి విలువలను బోధిస్తూ తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తోందని తెలిపారు.

పోలీసు విధుల్లో నిజాయితీ, నిష్పక్షపాతం, మానవీయత అవసరం

మహర్షి వాల్మీకి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని పోలీసు అధికారులు, సిబ్బంది నిజాయితీ, నిష్పక్షపాతం, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించారు. బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరిస్తూ, ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పొందాలని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత వ్యక్తిత్వ వికాసానికి, సమాజంలో నైతిక విలువల పరిరక్షణకు మహర్షి వాల్మీకి బోధనలు ఎంతగానో ప్రేరణనిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, డీఎస్పీలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు అబ్దుల్ నహీర్, శంకర్, వినోద్, జి. శ్రీనివాస్, శ్రీరాజు, ఫణి, మహేష్, రిజర్వ్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు, అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.

# జడ్జిగా ఎంపికైన సత్య నారాయణరెడ్డి కి ఘన సన్మానం



నారాయణపేట అక్టోబర్ 26:నారాయణపేట పట్టణానికి చెందిన యువ న్యాయవాది సత్యనారాయణరెడ్డి జడ్జిగా ఎంపికైన సందర్భంగా సోమవారం నారాయణపేట జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయ మూర్తు లు శ్రీనివాస్, వింధ్య నాయక్,అవినాష్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్య క్షుడు నందు నామాజీ, న్యాయవాదులు పాల్గొని సన్మానించారు.

# ఓటర్ల జాబితాలో తప్పులను సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్ శ్రీను.




నారాయణపేట అక్టోబర్ 26: ఓటరు జాబితాలో తప్పులు సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీను కోరారు.నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ (వీసీ) హాల్‌లో సోమవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను రాజకీయ పార్టీల ప్రతిని ధులతో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటర్ల జాబితాకు సంబంధించిన వివిధ అంశాలు, నోటీసుల విచారణ, పరిష్కార ప్రక్రియ, ఓటర్ల వివరాల్లో ఉన్న తప్పుల సవరణ, ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలో నమోదైన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, తప్పులు లేకుండా చూడాల్సిన అవ సరం ఉందని తెలిపారు. ఓటర్ల జాబితాలో ఫోటోలు తప్పుగా నమోదైన అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు. సంబంధిత సమస్యలను గుర్తించి, నిబంధనల ప్రకారం వాటిని పరిష్కరిం చేందుకు అవసర మైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఓటర్ల జాబితాకు సంబంధించి జారీ చేసిన నోటీసుల విచారణ, వాటి పరిష్కారానికి అనుసరిం చాల్సిన విధానాలను సమావేశంలో వివరించారు. నోటీసులకు సంబంధించిన అంశాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, నిర్ణీత ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతిని ధులకు ఏవైనా సందేహాలు లేదా అభ్యంతరాలు ఉంటే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసు కురావాలని సూచించారు. ఓటర్ల జాబితాలో కొంత మంది ఓటర్ల ఫోటోలు తప్పుగా నమోదైన అంశంపై సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. ఓటర్ల వివరాలు సక్రమంగా ఉండటం, అర్హులైన ప్రతి ఓటరుకు సంబంధించిన సమాచారం తప్పులు లేకుండా నమోదవడం ఎన్నికల ప్రక్రియలో ముఖ్యమైన అంశమని పేర్కొన్నారు. ఈ నేప థ్యంలో ఫోటోలు, ఇతర వివరాలకు సంబంధించిన తప్పులను గుర్తించి, నిబంధనల ప్రకారం సరి చేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ వంతు సహకారం అందిం చాలని కోరారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన ఎమ్మెల్సీ ఓటరు నమోదు కు దరఖాస్తు చేసుకునే విధానం, దరఖాస్తు ప్రక్రియలోఅనుసరించాల్సిన పద్ధతులపై కూడా సమా వేశంలో చర్చించారు. అర్హులైన వారు నిబంధన లకు అనుగుణంగా దర ఖాస్తు చేసుకునేలా రాజ కీయ పార్టీల ప్రతినిధులు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచిం చారు. ఓటరు నమోదు ప్రక్రియకు సంబంధించిన వివరాలను ప్రజలకు తెలియజేయడం ద్వారా అర్హులైన వారు తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగానికి రాజకీయ పార్టీలు సహకరించాలని అదనపు కలెక్టర్ శ్రీను కోరారు. ఓటర్ల జాబితాకు సంబంధించిన సమస్యలు, సందేహాలు,అభ్యంతరాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికిసహకరించాలని సూచించారు.ఈ సమావేశం ద్వారా ఓటర్ల జాబితా నిర్వహణ, నోటీసుల పరిష్కారం, ఫోటోల సవరణ, ఎమ్మెల్సీ ఓటరు నమోదు వంటి అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించారు.ఈ సమా వేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారిని జయసుధ, బీ ఆర్ ఎస్ నాయకులు కే.సుదర్శన్ రెడ్డి, బీజేపీ నాయకులు కెంచి శ్రీనివాస్, టిడిపి నాయకులు రాఘవ చౌదరి, సీ పీ ఎం నాయకులు వెంకట్రామ్ రెడ్డి, ఎం. ఐ. ఎం. నాయకులు పాల్గొన్నారు.

# కొందుర్గ్ తహసిల్దార్ కు వినతి పత్రం శ్రీసర్పించిన కిసాన్ సంగ్ నేతలు..

వరంగల్ రైతు డిక్లరేషన్ లో

చెప్పిన హామీలను నెరవేర్చాలి..

తెలంగాణ రాష్ట్ర భారతీయ కిసాన్ సంఘ్ నేతలు

చంద్రమౌళి,నర్సింలు....



**లోకల్ గైడ్ న్యూస్ 26 కొందుర్గ్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఒక మాట వచ్చిన అనంతరం మరో మాట చెబుతున్నారని భారతీయ కిసాన్ సంగ్ నేతలు సోమవారం నాడు కొందుర్గ్? మండలం నాయబ్ తహసీల్దారు కు విజ్ఞాపన పత్రం సర్పించారు ఈసందర్భంగా సంఘం నేతలు మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ చెప్పిన విధంగా, అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ చేస్తామనీ మాట ఇచ్చారు,కానీ ఇప్పటికీ రైతాంగానికి సంబంధించిన సగం రుణమాఫీ కూడా చేయలేకపోయారు వెంటనే అందరికీ రెండు లక్షల రుణమాఫీని అమలు పరచాలి. రుణమాఫీ అర్హత కలిగిన రైతులు 65 లక్షల మంది ఉండగా కేవలం, 25 లక్షల 36వేల మందికి మాత్రమే రుణమాఫీ జరిగింది. ఇంకా 39 లక్షల 64000 మంది రైతులకు రుణమాఫీ చేయవలసి ఉన్నది ఇటువంటి రైతులకు వెంటనే వడ్డీతో సహా రుణమాఫీ చేయాలి. రుణమాఫీ అయి ఉండి బ్యాంకుల పేరు మార్పిడితో వారి ఖాతాలో డబ్బులు జమకాని రైతులకు అట్టి డబ్బులను వెంటనే వారి ఖాతాలలో జమ చేయాలి. ముఖ్యమంత్రి ప్రతినిత్యం 24 గంటలు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తున్నాము అంటున్నారు. దాని కొరకు కోట్లాది రూపాయలు అప్పులు చేసి ఖర్చు పెడుతున్నాం అని నొక్కి వక్కాణిస్తున్నారు. కానీ వాస్తవంలో వ్యవసాయానికి రోజుకు 8 గంటలు అది కూడా అంతరాయంతో కూడిన విద్యుత్ సరఫరా మాత్రమే జరుగుతుంది. ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలి. వరంగల్ డిక్లరేషన్ లో అన్ని పంటలకు కి రూపాయలు 500- అదనంగా జోడించి కొనుగోలు చేస్తామని హామీని ఇచ్చారు. ఇప్పుడు ఆ మాట మార్చి ధాన్యంలో కొన్ని రకాలకు మాత్రమే బోనస్ ఇస్తామంటున్నారు. మాట ఇచ్చిన ప్రకారంగా అన్ని పంటలకు వరంగల్ డిక్లరేషన్ లో చెప్పిన ధరను చెల్లిస్తూ అన్ని పంటలు కొనుగోలు చేయాలి. రైతులకు కౌలు రైతులకు ఇస్తానన్న రైతుభరోసా ఎకరాకు రూ,15000/- ప్రభుత్వంలోకి రాగానే ఇస్తామని మాట ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు అయ్యి సుమారు మూడు సంవత్సరాలు అయ్యింది. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఎకరాకు రూ 45,000/- ఇవ్వాలి. ఇప్పటివరకు చెల్లించినవి పోను మిగతావి వెంటనే చెల్లించాలి.?గ్రామీణ భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి =o 12000/- చెల్లించుతామన్నారు చెల్లించలేదు మూడు సంవత్సరాలకు గాను =o 36,000/- వెంటనే చెల్లించాలి. రైతు బీమా, పంటల బీమా, పశువుల బీమాను ఇచ్చిన మాట ప్రకారం గా అమలు చేయాలి. పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన ప్రతి రైతుకు, ఐదు లక్షల బీమాను ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలకు బీమా మొత్తం పది లక్షలకు పెంచాలి. సంఘం నేతలు తెలిపారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు చంద్రమౌళి , నర్సింలు,జిల్లా కార్యవర్గ సభ్యులు,, మిగతా సభ్యులు పాల్గొన్నారు..

# ఆదివాసీల హక్కుల కోసం కొమురం భీం చేసిన పోరాటం చిరస్మరణీయం

జల్, జంగల్, జమీన్ కోసం పోరాడిన మహనీయుని ఆశయాల సాధనకు కృషి చేయాలి: మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, దనసరి సీతక్క





**అక్టోబర్ 26, 2026 -- జోడేఘాట్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా :** ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం పోరాడిన అమరుడు కొమురం భీం త్యాగం, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మహిళా--శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. కొమురం భీం 86వ వర్ధంతి సందర్భంగా సోమవారం కెరమెరి మండలం జోడేఘాట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రులు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పటు చేసిన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ, గిరిజనుల ఆరాధ్య దైవమైన అమరజీవి కొమురం భీం ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీలు, గిరిజనుల సంక్షేమం, ఏజెన్సీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారులు, వంతెనలు, తాగునీరు తదితర మౌలిక వసతులను మెరుగుపరుస్తామని తెలిపారు. రాబోయే బడ్జెట్‌లో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గిరిజనులకు సంబంధించిన జీఓల అమలుపై వచ్చిన అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు. సంబంధిత జీఓల అమలుకు పూర్తి స్థాయి అధికారిక ఉత్తర్వులు త్వరలో జారీ చేసే బాధ్యతను గిరిజన సంక్షేమ శాఖ తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఐటీడీఏలకు పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు పోడు భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు చేపడతామని అన్నారు. గిరిజనుల అటవీ సమస్యలను పరిష్కరిస్తూ ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం, విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన గిరిజనులకు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. విద్యార్థులకు అందుతున్న కాస్మెటిక్, డైట్ ఛార్జీలను పెంచడంతో పాటు నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా అవసరమైన అన్ని చర్యలు చేపడతామని తెలిపారు. సరిహద్దు మహారాష్ట్ర ప్రాంతాల్లో ఆదివాసీలు, గిరిజనులకు అందుతున్న సంక్షేమ ప్రయోజనాలు, అటవీశాఖ అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేసేందుకు అధికారుల కమిటీని పంపిస్తామని తెలిపారు. అక్కడ అమలవుతున్న మంచి విధానాలను పరిశీలించి, అవసరమైన వాటిని రాష్ట్రంలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఆదివాసీ ఆత్మగౌరవానికి ప్రతీక కొమురం భీం: మంత్రి సీతక్క

మంత్రి దనసరి సీతక్క మాట్లాడుతూ, జల్, జంగల్, జమీన్ కోసం పోరాడిన వీరుడు కొమురం భీం ఆదివాసీ ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. కొమురం భీం ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సమ్మక్క--సారలమ్మ, బిర్సా ముండా వంటి మహనీయుల పోరాట స్ఫూర్తితో ఆదివాసీల హక్కుల పరిరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేసే అధికారులు మానవత్వంతో, అంకితభావంతో వ్యవహరించాలని సూచించారు. ఆదివాసీల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. యువత విద్యపై దృష్టి సారించి ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆసిఫాబాద్ జిల్లాలో సుమారు 8 వేల ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు లభించిందని, గిరిజన ప్రాంతాల్లో రహదారులు, ఇళ్లు, తాగునీరు, విద్యుత్, అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. పర్యాటక అభివృద్ధికి రూ.5 కోట్లు, రహదారుల అభివృద్ధికి రూ.180 కోట్లతో చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఆదిలాబాద్ ఎంపీ జి. నగేష్ మాట్లాడుతూ.. కొమురం భీం ఆదివాసీల ముద్దుబిడ్డ, జాతిరత్నమన్నారు. జల్, జంగల్, జమీన్ కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని గిరిజన ప్రాంతాల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు గిరిజనులకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్టీఎఫ్‌డీ, జన్‌మన్, ఆర్టికల్ 275(1) తదితర కేంద్ర నిధులను గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సమర్థవంతంగా వినియోగించాలని కోరారు. ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో ఉద్యోగ నియామకాల్లో గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించాలని సూచించారు.ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ.. ఆదివాసీల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కొమురం భీం తన ప్రాణాలను సైతం అర్పించారని అన్నారు. గిరిజనుల అటవీ సమస్యలను పరిష్కరించడంతో పాటు మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాలని కోరారు. కొమురం భీం ఆశయాల సాధనకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆసిఫాబాద్, సిర్పూర్, కాగజ్‌నగర్, ఖానాపూర్ శాసనసభ్యులు కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్, వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. జల్, జంగల్, జమీన్ కోసం పోరాడిన యోధుడు కొమురం భీం ఆశయాల సాధనకు కృషి చేయాలని అన్నారు. గిరిజన గ్రామాల్లో రహదారులు, రవాణా, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరీత మాట్లాడుతూ.. కొమురం భీం పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గిరిజనుల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులను పరిరక్షిస్తూ వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతి గిరిజన గ్రామానికి నిరంతరం తాగునీరు అందించేందుకు కెరమెరి సమీపంలో రూ.60 కోట్లతో ఇంటెక్‌వెల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మారుమూల గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఎస్పీ నిఖిత పంత్ మాట్లాడుతూ.. కొమురం భీం ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, పిల్లలను చదివించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. గిరిజన ప్రజల అభివృద్ధికి పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపా రు. గిరిజన గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే కొమురం భీంకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. ఉట్నూర్ ఐటీడీఏ పీఓ మంద మకరందు మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటీడీఏ ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గోండి భాషలో ప్రసంగిస్తూ గిరిజన ప్రజలను ఆకట్టుకున్నారు.కార్యక్రమంలో గుస్సాడీ, చిన్నారుల సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కార్యక్రమంలో భాగంగా మంత్రులు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను, ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలను అందజేశారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. అంతకుముందు వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్ లను మంత్రులు, అధికారులు సందర్శించారు. కార్యక్రమంలో కొమురం భీం మనుమడు కొమురం సోనే రావు, అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ జోయల్, ప్రజాప్రతినిధులు, గిరిజన ప్రజలు, వివిధ శాఖల అధికారులు, గిరిజన సంఘాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి

-- స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిశోర్

- ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడే వాతావరణ మార్పులు, వర్షపాతం లోటు కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో తలెత్తె నీటి కొరత,

- పశుగ్రాసం కొరత, వ్యవసాయ సంబంధిత సమస్యలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు చేపట్టాలి

- స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్




**లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి :** వికారాబాద్ సోమవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశం హాలు నందు జిల్లా అధికారులు, ఎం పి డి ఓ ల తో ఏర్పాటు చేసిన వి.బి.-జి. రామ్ జీ పథకం కింద చేపట్టే పనులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించడం, గ్రామాల్లోని ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం, అవసరమైన పనులను గుర్తించి ప్రణాళికాబద్ధంగా అమలు చేయడంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ గారు అధికారులకు పలు సూచనలు చేశారు: - ఉపాధి కల్పన: గ్రామాల్లోని ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పథకం నిబంధనల ప్రకారం పని కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. పని కోరిన అర్హులైన కుటుంబాలకు వర్తించే నిబంధనల మేరకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. - లిజల సంరక్షణ:లి నీటి కొరతను అధిగమించేందుకు చెరువులు, కుంటలు, నీటి నిల్వ వనరుల అభివృద్ధి, వర్షపు నీటి సంరక్షణకు సంబంధించిన పనులను ప్రాధాన్యతతో గుర్తించాలి. పశుగ్రాసం కొరత నివారణ: ఎల్‌నినో ప్రభావంతో పశుగ్రాసం కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, పశువులకు అవసరమైన గ్రాసం అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలి. గ్రామీణ ఆస్తుల అభివృద్ధి: గ్రామాల్లో నీటి వనరుల పునరుద్ధరణ, భూసంరక్షణ, వర్షపు నీటి నిల్వ వంటి పనులను గుర్తించి, నిబంధనల ప్రకారం అమలు చేయాలి.



పనుల పర్యవేక్షణ:లి ఉపాధి హామీ పనుల అమలు, కూలీల హాజరు, పనుల పురోగతి, నాణ్యతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలి. ఎల్‌నినో ప్రభావం వల్ల గ్రామీణ ప్రజలు, రైతులు, పశుపోషకులు ఎదుర్కొనే ఇబ్బందులను తగ్గించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఉపాధి కల్పనతో పాటు నీటి సంరక్షణ, పశుగ్రాసం లభ్యతకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ సూచించారు. ఈ సందర్భంగా మండలం వారీగా ఎన్ని హ్యాబి టేషన్స్ ఉన్నవి, ఎన్ని చెరువులు ఉన్నాయి, ఎంత మంది పని చేస్తున్నారు,వి బి జి రామ్ జి క్రింద జరుగుతున్న పనుల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పశు గ్రాసం, నీటి ఏర్పడి, చెరువులు, నీటి కుంటలు, ఏర్పాటు అధికారులు అందరు సమన్వయ ము తో పని చేసి రాష్ట్రానికి ఆదర్శ ప్రాయంగా ఉండే విధంగా ప్రణాళిక లు తయారు చేయాలనీ సూచించారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ... ఎల్ నినో ప్రభావం వల్ల జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. భూగర్భ జలాలు రోజురోజుకు తగ్గిపోతున్నందున నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. విబిజి రామ్ జి కింద చేపట్టే పనులలో ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, బోర్వెల్ రీఛార్జ్ ల నిమిత్తం ప్రాధాన్యత కల్పిస్తూ భూగర్భ జలాలను పెంపొందించే దిశగా కార్యక్రమాలను చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. వ్యవసాయం, ఇరిగేషన్,పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, అన్ని శాఖ లకు సంబందించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్పెషల్ సెక్రటరీ గారికి వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,అడిషనల్ కమిషనర్ రవీందర్,శ్రీనివాస్,జడ్ పి సి ఇ ఓ సుధీర్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499